సమావేశము - I
వాల్యూము - I
నెం. 4

వెల : రూ. 17-00
20 జనవరి, 2019
ఆదివారం,
(శక సం. 1940,
పుష్య శు. 14)

తెలంగాణ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

విషయ సూచిక

1	ఎన్నికైన సభ్యుని ప్రమాణ లేక ప్రతిజ్ఞా స్వీకారము	...	1
2.	సభా సమక్షంలో ఉంచే పత్రాలు	...	1
3.	ప్రకటన:	...	1
	1. గౌరవ ప్రధాన ప్రతిపక్ష నాయకుని గుర్తింపు		
	2. మజ్లిస్ పార్టీ శాసన సభ నాయకుని గుర్తింపు		
4.	గవర్నరు గారి ప్రసంగం పై ప్రతిపాదన మరియు గౌరవ సభ్యుల చర్చ	...	2

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
కార్యదర్శి	:	డా. వి. నరసింహాచార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్
		శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి
సహాయ కార్యదర్శులు		శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి
		శ్రీ బి. కమలాకర్
		శ్రీ బి. సంజీవరావు
		శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి యస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(మొదటి సమావేశము – నాల్గవ రోజు)

ఆదివారం, జనవరి 20, 2019

(సభ ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైనది)

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులకు నమస్కారం. తమతము స్థానాల్లో ఆసీనులు కావలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

Those Members who have not taken the Oath will make and subscribe the Oath or Affirmation. The Secretary will read the names of Members.

SECRETARY:- Sri Sandra Venkata Veeraiah!

T - Telugu: E - English: U - Urdu

Sl. No	Name of the Member Constituency	Language in which oath was taken	
1.	Sri. Sandra Venkata Veeraiah	Sathupalli	T

MR. SPEAKER:- All the Papers included in the Agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID:

1. A copy of the Telangana Panchayat Raj (Amendment) Ordinance, 2018 (Telangana Ordinance No.2 of 2018), as required under clause 2(a) of Article 213 of the Constitution of India along with ERRATA to the said Ordinance vide Memorandum No. 1861/TLSP/2018, dated 21.12.2018 published in Extraordinary Gazette No.3, dated 21.12.2018.
2. A copy of the Notification issued in G.O.Ms.No.123, Panchayat Raj and Rural Development (PTS.III) Department, dated 31st December, 2018, as required under Section 3(3) of The Telangana Panchayat Raj Act, 2018."

ANNOUNCEMENTS

MR. SPEAKER:- I am to announce to the House that Sri Bhatti Vikramarka Mallu, MLA has been appointed as Leader of Congress Legislature Party as per the communication received by me from the President, T.P.C.C. I recognize the Congress Legislature Party as the Main Opposition Party as it is the second largest Party in the 2nd Telangana Legislative Assembly and its Leader Sri Bhatti Vikramarka Mallu, MLA has been recognized as the Leader of Opposition in the Second Telangana Legislative Assembly.

I am also to announce to the House that Sri Akbaruddin Owaisi, MLA has been recognized as Floor Leader of All India Majlis Ittehaad-ul-Muslimeen Party in the 2nd Telangana Legislative Assembly as per the communication received by me from the General Secretary, All India Majlis Ittehaad-ul-Muslimeen Party.

2019 జనవరి 19వ తేదీనాడు తెలంగాణ గవర్నర్‌గారు శాసన సభ్యులను ఉద్దేశించి ప్రసంగించడానికి దయతో అంగీకరించారని ఈ సభకు తెలియజేయడమైనది. ప్రసంగ ప్రతిని సభా సమక్షంలో ఉంచడమైనది.

గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనకు సవరణలను శాసన మండలి కార్యదర్శిగారు

ఈ రోజు అనగా 20-1-2019 ఉదయం 11.30 వరకు స్వీకరిస్తారని సభకు తెలియజేస్తున్నాను.

MOTION OF THANKS TO GOVERNOR'S ADDRESS:

SRI KOPPULA ESHWAR (Dharmapuri):- Speaker sir, I beg to move:

"That an Address be presented to the Governor as follows:-

"That the Members of Telangana Legislative Assembly assembled in this First Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of Second Telangana Legislative Assembly on 19.01.2019"

SRI VEMULA PRASHANTH REDDY:- Speaker sir, I second the Motion of Thanks on Governor's Address as proposed by Sri Koppula Eshwar.

MR. SPEAKER:- Motion moved. Now, discussion on Motion of Thanks to Governor's Address.

శ్రీ కొప్పుల ఈశ్వర్:- అధ్యక్షా, నిన్న అనగా 19-1-2019వ తేదీ నాడు మన రాష్ట్రగవర్నర్‌గారు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించినటువంటి అంశం పై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడే అవకాశం కల్పించిన తమరికి మరియు గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ఈ రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగున్నర సంవత్సరాలుగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావుగారి నాయకత్వంలో ఈ రాష్ట్రం యొక్క రూపురేఖలు మార్చాలని, అనేక సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు ఒక శాశ్వత పరిష్కారం కనుగొనే ప్రయత్నంలో ఎన్నెన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది.

10.40 ఉ. వాటిని అమలు చేస్తూ, ప్రజలకు అందే విధంగా ఈ నాలుగున్నర సంవత్సరాల్లో అనేక పురోగభివృద్ధిని సాధించిన విషయాన్ని గవర్నరుగారు ప్రసంగించారు. ఈ రాష్ట్ర అభివృద్ధిని గురించి పూస గుచ్చినట్టుగా, తెలంగాణ ప్రజానీకానికి అద్దం పట్టినట్టుగా ప్రసంగించడం చాలా సంతోషంగా ఉంది. గవర్నరు గారి ప్రసంగం అంటే కొన్ని విషయాలను చెప్పాలి కాబట్టి, చెప్పే విధంగా తూతూ మంత్రంగా గత ప్రభుత్వాల్లో ఉండేది. ఈరోజు తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అనేక నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు గౌరవ ముఖ్యమంత్రిగారు చేపట్టారు. గౌరవ ముఖ్యమంత్రిగారు చేపట్టిన కార్యక్రమాలను ఒక్కసారి మననం చేసుకుంటే, ఈ రాష్ట్రంలో అమలు జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గతంలో ఏ ప్రభుత్వాలు అమలు చేయనటువంటి, కనీసం వారికి ఈ ఆలోచన కూడా రానటువంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు పరచిన ఘనత ఈ ప్రభుత్వానిది, గౌరవ ముఖ్యమంత్రిగారిది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నాలుగున్నర సంవత్సరాలే అయినప్పటికీ మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను, దేశంలోని అనేక రాష్ట్రాలు అమలు పరచుకోవడం కోసం, ఆయా పథకాల వివరాలను తెలుసుకుని వారి రాష్ట్రాల్లో అమలు చేసే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం కొత్త రాష్ట్రం మరియు చిన్న రాష్ట్రమైనప్పటికీ దేశంలోని ఇతర రాష్ట్రాలకు పాఠాలు నేర్పే విధంగా తెలంగాణ రాష్ట్రం ఉండడం చాలా గొప్ప విషయంగా నేను భావిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడమే ఒక గొప్ప విషయం. అనేక సంవత్సరాల నుండి అలమటించిన ప్రజలకు ఇంత గొప్పగా ప్రభుత్వ సేవలను అందించడమనేది తెలంగాణ ప్రజల యొక్క అదృష్టంగా నేను భావిస్తున్నాను. మన రాష్ట్రం అమలు చేస్తున్న పథకాలు తెలంగాణ రాష్ట్రానికే కీర్తి కిరీటాలుగాను, దేశానికి స్ఫూర్తిదాయకంగాను ఉన్నాయని చెప్పడంలో సందేహం లేదు.

నాలుగున్నర సంవత్సరాల కె.సి.ఆర్. గారి పాలనలో ప్రజల హృదయాలను దోచుకునే ప్రభుత్వం ఇది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు గొప్పగా అమలు జరిగాయి. కాబట్టే, ప్రజలు ప్రతి ఒక్క పథకాన్ని ఆస్వాదించి వాటి ఫలాలను అందుకున్నందునే, మొన్న జరిగిన ఎన్నికల్లో మాకు అపూర్వమైన విజయాన్ని ప్రసాదించారు.

దేశంలో ఏ రాష్ట్రప్రజలు కూడా ఇంత గొప్పగా, సంపూర్ణ విశ్వాసాన్ని అందించడం మనం చూడము. ఐదు

సంవత్సరాలు ఒక ప్రభుత్వం పరిపాలించిన తరువాత, ఆ ప్రభుత్వం పైన అనేక విషయాల్లో వ్యతిరేకతలు చూస్తూ ఉంటాము. కానీ, తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడిన ప్రభుత్వమైనప్పటికీ, నాలుగున్నర సంవత్సరాల్లో అవలంభించిన సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలను బట్టి, ప్రజలు ఎంత గొప్పగా ఈ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిగారిని ఆశీర్వదించారనేది తెలుస్తుంది.

గ్రామాలు అభివృద్ధి చెందిన నాడే దేశం అభివృద్ధి చెందినట్టుగా భావించవచ్చని ఆనాడు మహాత్మాగాంధీ గారు చెప్పిన విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. గాంధీ గారి మాటలను తు.చ. తప్పకుండా అమలు చేస్తున్న ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వం. దేశం అభివృద్ధి చెందాలంటే అద్దాల మేడలు, రంగుల గోడలు నిర్మించడం కాదు. పౌరుల యొక్క నైతిక అభివృద్ధే నిజమైన దేశ అభివృద్ధి అని మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్ గారు చెప్పారు. కోటీశ్వరులు నివాసం ఉండే బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ వంటి ప్రాంతాల్లో ఫ్లైఓవర్లు కట్టడమో, కొన్ని రోడ్లు వేయడమో అభివృద్ధికి సూచిక కాదు. గతంలో ఈ విషయాల పట్ల గందరగోళ పరిస్థితులను చూశాము. ఈ రాష్ట్రం బాగుపడాలని, అన్ని రంగాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని గత పాలకులు చిత్తశుద్ధితో, నిజాయితీతో పని చేసిన సందర్భాలు లేవు. అందుకే తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మన ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ గారు తు.చ. తప్పకుండా అంబేద్కర్ గారు చెప్పిన మాటలను అమలు చేస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్ననాడు, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందిన నాడు, మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించిన నాడు రాష్ట్రాభివృద్ధిగా భావించవచ్చు. ప్రతి పౌరుడు ఆర్థికంగా, సామాజికంగా నిలదొక్కుకోవడం, ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు ఏర్పడడం, రాష్ట్రంలోని పరిశ్రమలు ఏర్పడడం, విద్యా వ్యవస్థ గొప్పగా అభివృద్ధి చెందడం, వైద్య సేవలు ప్రజలందరికీ అందుబాటులోకి రావడం, కుల వృత్తులు అభివృద్ధి కావడం వంటి విషయాలన్నీ అభివృద్ధికి సూచికలు.

ప్రజల అవసరాలను తెలుసుకుని, అందుకు అనుగుణంగా పరిపాలనను సాగించడం వలన అన్ని రంగాల్లో నిజమైన అభివృద్ధిని సాధించే అవకాశం ఉంటుందని తెలంగాణ ప్రభుత్వం నిరూపించింది. 2013-14 సంవత్సరంలో వృద్ధి రేటు 4.7 శాతం మాత్రమే ఉంది. ఈరోజు అతి తక్కువ సమయంలో గణనీయమైనటువంటి వృద్ధి రేటును సాధించడం చాలా గొప్ప విషయంగా నేను భావిస్తున్నాను. మన రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా చెప్పుకుంటున్నాము. 2014-18 సంవత్సరాల్లో 17.17 శాతం వృద్ధి రేటును నమోదు చేశాము. ప్రస్తుత సంవత్సరంలో నవంబరు నెల నాటికే 29.93 శాతం వృద్ధి రేటును నమోదు చేయడం అనేది తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న పరిపాలనా దక్షతకు నిదర్శనమని మనం భావించవచ్చు.

నాలుగున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన పథకాలను, వచ్చే ఐదు సంవత్సరాల్లో చేపట్టబోయే పథకాలన్నింటి గురించి గవర్నరు గారి ప్రసంగంలో స్పష్టంగా, ప్రజలకు అందించే విధంగా ఈ శాసనసభ ద్వారా తెలియజేయడం జరిగింది. నేడు రాష్ట్రంలో అమలు చేసిన ఏ పథకం చూసినా ప్రజలను ఉద్దేశించి, వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో చేపట్టినవే. తెలంగాణ అంటేనే విద్యుత్తు కష్టాలుండేవి. గత 50-60 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు లేకపోవడం వలన విద్యుత్తు మీదనే ఆధారపడడం వలన విద్యుత్తు కష్టాలు ఎన్నో సంవత్సరాలు దూరం కాలేదు.

10.50 ఉ. రాష్ట్రంలో టి.ఆర్.ఎస్. పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడు నెలల సమయంలోనే రైతులకు తొమ్మిది గంటల ఉచిత విద్యుత్తును, రెండు సంవత్సరాలు దాటకముందే 24 గంటల ఉచిత విద్యుత్తును అందిస్తూ, వ్యవసాయానికి విద్యుత్తును అందించే రాష్ట్రాల్లో దేశంలోనే మొదటిస్థానంలో రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఉన్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చివరి ముఖ్యమంత్రి ఇదే శాసనసభలో శాపనార్థాలు పెట్టారు. తెలంగాణ రాష్ట్రం కనుక ఏర్పడితే ఈ రాష్ట్రం చీకటి అయిపోతుంది, మీకు కరెంటు రాదు కాబట్టి, మీరు ఈ విషయం గురించి ఆలోచించుకోవాలని

హెచ్చరించారు. తెలంగాణ వచ్చి అయిదు సంవత్సరాలు గడవకముందే, రాష్ట్రంలో మిగులు విద్యుత్తు ఉన్న రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నమోదు కాబోతున్నది. గతంలో స్థాపిత విద్యుత్తు లభ్యత కేవలం 7778మెగావాట్లు ఉంటే, ప్రస్తుతం 28000 మెగావాట్ల స్థాపిత విద్యుత్తును సాధించి దేశంలోనే మిగులు విద్యుత్తు ఉన్న రాష్ట్రంగా నమోదు చేసుకొని ముందుకు పోతున్నాము. దీన్ని బట్టి చూస్తే, రాష్ట్రంలో ఎంత గొప్పగా పరిపాలన జరుగుతున్నది, ఎన్ని చర్యలు తీసుకోవడం వలన దీన్ని సాధించగలిగామనే విషయం మనకు అర్థమవుతున్నది.

గతంలో రాష్ట్రంలో 23 లక్షల పంపుసెట్లు ఉన్నా కూడా కరెంటు లేక వ్యవసాయం సాగవనటువంటి పరిస్థితి మనందరికి తెలుసు. సమైక్యాంధ్రప్రదేశ్‌లో మూడున్నర గంటలు కంటే ఎక్కువ విద్యుత్తును ఇచ్చిన దాఖలాలు లేవు. బావుల్లో, చెరువుల్లో నీళ్లు ఉన్నా కూడా విద్యుత్తు లేక వేలాది ఎకరాలు పంటలు ఎండి పోయిన సందర్భాలను మనం చూశాము. తెలంగాణ రాష్ట్రం అతి తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధిని సాధించడం అనేది చాలా గొప్పవిషయంగా నేను భావిస్తున్నాను. ఆనాటి పాలకులను నేను ఒక్క ప్రశ్న అడగదలచుకున్నాను. 60 సంవత్సరాలు ఏకధాటిగా పాలించిన పాలకులకు విద్యుత్తు విషయంలో కోట్లాదిమంది రైతులు ఇబ్బంది పడుతుంటే, పంటలు ఎండిపోయి ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఎందుకు విద్యుత్తు కష్టాలను తీర్చాలని ఆలోచించలేదని అడుగుతున్నాను. అప్పుడు సాధ్యం కాని అభివృద్ధి ఇప్పుడు ఎట్లా సాధ్యమైంది? చిత్తశుద్ధితో పని చేసి, నిజాయితీగా ప్రజల కోసం, ప్రజల కష్టాలు తీర్చాలి, అనేక సంవత్సరాలుగా ఉన్నటువంటి జటిలమైన సమస్యను తప్పకుండా పరిష్కారం చేయాలని ఎవరైతే ఆలోచిస్తారో వాళ్లకు తప్పకుండా సాధ్యం అవుతుంది. ఆ విధంగానే మన గౌరవముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ఆలోచించారు. 60 సంవత్సరాల్లో సాధ్యంకానీ సమస్య ఏడునెలల్లోనే ఏ విధంగా పరిష్కారమైనది? తెలంగాణ వచ్చిన రెండు సంవత్సరాల్లో పరిశ్రమలకు, గృహావసరాలకు, ఇతర అవసరాలకు, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తును ఇచ్చినటువంటి గొప్ప వ్యవస్థ నిర్మాణం జరిగింది.

దేశంలో కానీ, రాష్ట్రంలో కానీ వ్యవసాయమే ప్రధానమైన జీవనాధారమని మనందరికి తెలుసు. రైతుల కష్టాలు తీర్చి, వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేయడం కోసం గత ప్రభుత్వాలు ఏ రకమైన చర్యలు తీసుకున్నాయి, వాటి కోసం శాశ్వతమైన పరిష్కారం ఏమైనా జరిగిందా అంటే జరగలేదు. కేవలం పేపర్ల మీద రాతలు తప్ప శాశ్వత పరిష్కారం కనబడలేదు. గత నాలుగున్నర సంవత్సరాల క్రితం రైతులకు ఎనలేని కష్టాలు ఉండేవి. సకాలంలో విత్తనాలు, క్రిమిసంహారక మందులు, ఎరువులు దొరికేవి కావు. సొసైటీల వద్ద కాపలా కాసేవారు. విద్యుత్తు కోసం 24 గంటలు పడిగాపులు కాసేవారు. వీటన్నింటి వల్ల అనేకమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలను మనం చూశాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కల్తీ విత్తనాలను నిరోధించడమే కాకుండా, కల్తీ విత్తనాలను అమ్మే ప్రయత్నం చేస్తున్న సంస్థలపైన ఉక్కుపాదం మోపి, పి.డి యాక్టును అమలు చేసి, అటువంటి చర్యలు జరగకుండా రైతులకు పూర్తి భద్రత కల్పించారు. రైతులు ఆర్థికంగా బాగున్ననాడే దేశం బాగున్నట్లుగా భావించి, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం అయినప్పటికి ఆర్థిక లావాదేవీలు ఏవిధంగా ఉంటాయో తెలియకపోయినప్పటికీ 17 వేల కోట్ల రూపాయల పంట రుణమాఫీ చేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి దక్కుతుంది. ఇటీవల ఎన్నికల మేనిఫెస్టోలో లక్షరూపాయల రుణమాఫీని రైతులకు చేసి వారిని మరింత ఆదుకోవాలని చెప్పడం జరిగింది. దాని అమలుకు ముఖ్యమంత్రిగారు ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

తెలంగాణ సంక్షేమ కార్యక్రమాలు ఆశ్చర్యాన్ని కలిగించే విధంగా ఉన్నాయి. సకాలంలో విద్యుత్తు, నీళ్లు, విత్తనాలు కావాలని రైతులు కోరుకుంటారు. ఇవన్నీ ఏర్పాటు చేస్తే వాళ్లు స్వతహాగా పంటలు పండించుకొని వాళ్ల జీవితాన్ని వాళ్లే గడుపుతారు. తెలంగాణ రాష్ట్రంలో గౌరవముఖ్యమంత్రిగారి ద్వారా రైతులకు పంట వేసే సమయంలో పెట్టుబడిని అందించాలనే అద్భుతమైన ఆలోచన చేసి దేశంలో ఎక్కడా అమలు కానటువంటి పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం దేశంలోనే కాదు ప్రపంచంలోనే ప్రశంసలు పొందినది. పంటలు వేసే సమయంలో పెట్టుబడి లేక రైతులు అనేక

ఇబ్బందులు పడి అప్పులపాలై, బ్యాంకుల నుంచి లోన్లు తీసుకుంటూ, ఇంట్లో సొమ్ములు ఉంటే కుదవ పెట్టడం కానీ, వడ్డీకి డబ్బులు తెచ్చుకోవడం వంటివి చేసేవారు. వాటన్నింటి నుంచి రైతును దూరం చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వమే పంట పెట్టుబడి సహాయం చేయడమనేది చాలా గొప్ప విషయం. గతంలో రెండు పర్యాయాలు ఎకరానికి నాలుగు వేల రూపాయల చొప్పున ప్రతి సంవత్సరం ఎనిమిది వేల రూపాయలను రైతులకు పెట్టుబడిగా అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితే రైతుకు ఇచ్చే పెట్టుబడిని సంవత్సరానికి పదివేల రూపాయలకు పెంచుతామని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. గతంలో ఈ పథకం అమలు చేయడం కోసం పన్నెండు వేల కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. ప్రస్తుతం రైతులకు ఇచ్చే పెట్టుబడిని పదివేలు చేయడం ద్వారా ప్రభుత్వానికి దానికి సంబంధించిన వ్యయం ఇంకా ఎక్కువగా పెరుగుతుంది.

గతంలో రైతులకు భరోసా ఇచ్చే పథకం లేదు. రైతు ఏ కారణం చేతనైనా మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడి ఏమి చేయాలో అని దిక్కుతోచని పరిస్థితులల్లో ఉండేవి. ఆ కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో రైతు బీమా పథకాన్ని తెలంగాణ రాష్ట్రప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టడం జరిగింది. రైతు బీమా పథకం కోసం రాష్ట్రప్రభుత్వం 700కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి రైతులకు బీమా సౌకర్యాన్ని కల్పించి, బీమా పత్రాలను స్వయంగా ప్రభుత్వ అధికారులే రైతు ఇంటికి వెళ్లి అందచేయడం జరిగింది. ఆనాడు ఈ విషయాన్ని రైతులు నమ్మలేదు, ఈ పథకం ఏమిటో, నిజంగా అమలవుతుందా అనే అనుమానం వారిలో ఉండేది. రైతు బీమా పథకం వచ్చి దాదాపు ఆరునెలలు కూడా కాలేదు, 5675 మందికి 283కోట్ల రూపాయల బీమా డబ్బులను రైతు చనిపోయి పది రోజులు కాకముందే రూ.5లక్షల చొప్పున చెక్కులను వారి కుటుంబాలకు అందచేయడం జరుగుతున్నది. ఈ పథకం రైతులకు ధైర్యాన్ని ఇచ్చింది. వాళ్ల కష్టాలను దూరం చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నది. ఈ స్కీమ్‌ను డిజైన్ చేసేటప్పుడు ముఖ్యమంత్రిగారి వద్ద నేను ఉండి ఆరోజు ఇదే సభ ద్వారా ఒక మాట అడిగాము. సర్, ఇన్స్యూరెన్స్ అంటే యాక్సిడెంటల్ బెనిఫిట్ కాబట్టి, యాక్సిడెంటల్ బెనిఫిట్ అయితే చాలా మంది పేదరైతులు ఎస్సిలు, ఎస్టిలు, బిసీలు, ఇతర వర్గాల వారు ఈ పథకం క్రిందకు రారు, ఎక్కువ గ్రామీణ ప్రాంతాల్లో అనారోగ్యంతో చనిపోతుంటారు. వాళ్లకు కూడా ఈ పథకాన్ని వర్తింపచేస్తే బాగుంటుందని మేము అడిగితే తప్పకుండా వర్తింపచేస్తాము. వాళ్లకోసమే నేను ఆలోచిస్తున్నానని ముఖ్యమంత్రిగారు గొప్ప మాట చెప్పారు.

11.00 ఉ. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ కంపెనీలను ఒప్పించి, రైతు బీమా పథకాన్ని అమలుచేయడం ద్వారా తెలంగాణ రైతాంగానికి ఒక ధైర్యాన్ని కల్పించింది. అలాగే నీటిపారుదల రంగంలో సమూలమైన మార్పులు తీసుకురావాలంటే ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కావాలని ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు కోటి ఎకరాలకు నీరు ఇవ్వాలని కంకణబద్ధులై ముందుకు పోతున్నారు. దానిలో భాగంగానే అనేక ప్రాజెక్టులను డిజైన్ చేయడం జరిగింది. గతంలో ప్రవేశపెట్టిన ప్రాజెక్టులు ఏవి కూడా నీరు ఇచ్చే ఉద్దేశ్యంతో కాకుండా ప్రాజెక్టుల నిర్మాణం చేసి వ్యవసాయ రంగాన్ని, సాగునీటి రంగాన్ని బాగుచేయాలనే ఏదో కంటితుడుపు చర్యలాగా జరిగాయి తప్ప, ఏనాడు కూడా రైతాంగానికి సాగునీటిని అందించాలనే శాశ్వతమైన పరిష్కారం చేయలేదు.

ఈరోజు గోదావరి, కృష్ణా నదీ జలాలను తెలంగాణ రైతాంగానికి అందించే కార్యక్రమంలో భాగంగా అనేక ప్రాజెక్టులను డిజైన్ చేయడం జరిగింది. పెండింగ్‌లో ఉన్న పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి, కోయిల్‌సాగర్, నెట్టెంపాడు వంటి అనేక ప్రాజెక్టులను పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం ముందుకు వెళుతోంది. అలాగే ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. గత ప్రభుత్వాలు ఈ ప్రాజెక్టుల నిర్మాణాలను చేయకపోగా, ప్రస్తుతం నిర్మిస్తున్న వాటిని ఏవిధంగా అడ్డుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంతకంటే దారుణం ఏముంటుంది అధ్యక్షా? వారు చేయరు, చేసే వారిని చేయనివ్వరు.

వారి ఉద్దేశ్యం ఏమిటంటే, తెలంగాణ రైతాంగం ఎప్పటికీ సాగునీరు లేకుండా ఉండాలని, వారి రాజకీయ భవిష్యత్తు

కోసం తెలంగాణ ప్రజలను నాశనం చేసే ప్రయత్నం చేస్తున్నారు. అసలు వారి ఆలోచనా విధానం ఏమిటో ప్రజలకు తెలియజేయవలసిన ఆసరిగా ఉన్నది. ఒకవైపు గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి, కోటి ఎకరాలకు నీరు ఇవ్వాలనే తాపత్రయంతో ముందుకు పోతూ ఉంటే, ప్రతిపక్షాలు కోర్టులలో కేసులు వేసి, ఆ ప్రాజెక్టులను ఆపాలనే దుర్మార్గమైన ఆలోచన చేస్తున్నారు. ఒకసారి వారు గుండెమీద చేయి వేసుకొని ఆలోచన చేయవలసిన అవసరమున్నది. నిన్న జరిగిన ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పుకు, ఇప్పటికైనా వారి అభిప్రాయాన్ని మార్చుకుంటారని నేను భావిస్తున్నాను. ప్రజల సంక్షేమం కోరే వారే నిజమైన రాజకీయ నాయకులు. ఆ దిశగా వారు సహకరించాలని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను.

అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం తెలంగాణ ప్రాంతానికి ఒక వరప్రదాయిని. గౌరవ ముఖ్యమంత్రి గారి దగ్గరకి మేము అప్పుడప్పుడు వెళ్లినప్పుడు, ప్రతి సంవత్సరం సముద్రంలో వృధాగా కలిసిపోయే 900 నుండి 2000 టిఎంసిల పైచిలుకు గోదావరి నీళ్ల గురించి లెక్కలు చెబుతూ ఉంటే, మాకు ఆశ్చర్యమనిపించేది. ఏ సంవత్సరంలోనైనా కరవు కాటకాలు ఏర్పడినా, తక్కువ వర్షం కురిసినా ఆ ప్రాజెక్టులు పూర్తయితే ఎటువంటి ఇబ్బంది ఉండదు. గత ప్రభుత్వాలు సాగునీరు, త్రాగునీరు కోసం ప్రాజెక్టులను కట్టాలనే ఆలోచన ఎందుకు చేయలేదని మాకు అనిపించేది. ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే 16 జిల్లాల్లో ఉన్నటువంటి 42 లక్షల ఎకరాలను సాగుచేసే రైతాంగానికి ఉపయోగపడుతుంది. ప్రపంచంలోనే అనేక మంది సాగునీటి రంగానికి చెందిన నిపుణులు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రశంసించడం చాలా సంతోషకరం. అన్ని ప్రాజెక్టులు పూర్తయితే బ్రహ్మాండమైన పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉంటుంది. నాకు తెలిసినంత వరకు ఈ ప్రాజెక్టులన్నీ త్వరలో పూర్తి కాబోతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కూడా అతి తక్కువ సమయంలోనే పూర్తి కాబోతుంది. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయి, కోటి ఎకరాలకు నీరు అందినట్లయితే తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని ఈ సందర్భంగా మీద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాను.

అలాగే తెలంగాణ రాష్ట్రంలో మన పూర్వీకులు అయిన కాకతీయులు, నిజాం నవాబులు, రెడ్డి రాజులు ఇలా అనేక మంది చెరువులను నిర్మించడం వల్ల పంటలు బాగా పండి, ఆనాడు ప్రజలు సంతోషంగా ఉన్నారు. ఆరోజు అనేక కుల వృత్తుల వారు, రైతులు చెరువుల మీద ఆధారపడి బ్రతికినటువంటి సందర్భాలున్నాయి. గత 65 సంవత్సరాల కాలంలో చెరువులను పూర్తిగా నాశనం చేసి, వాటిని పట్టించుకోకుండా, మరమ్మతులు చేయకుండా, వాటిమీద ఆధారపడే రైతులకు ఎటువంటి ధైర్యం కలిగించే ప్రయత్నాలు గత పాలకులు చేయలేదు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రైతులు, మత్స్యకారులకు ఆదెరువు ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులను మరమ్మత్తులు చేయడం జరిగింది. మన రాష్ట్రంలో 46,000 చెరువులు ఉంటే, 20,171 చెరువులను నాలుగు విడతలుగా పూర్తి చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదేవిధంగా 70 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలో వేలాది గ్రామాలలో మంచినీరు లేక అలమటిస్తున్న పరిస్థితి ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఒక శాశ్వత పరిష్కారం కనుగొనాలని ఇంటింటికి సురక్షితమైన మంచినీరు అందించాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన కార్యక్రమం 'మిషన్ భగీరథ' కార్యక్రమం. ఈ కార్యక్రమ అమలు దాదాపు 99 శాతం పూర్తయింది. దీనిని బట్టి మన ప్రభుత్వం ఒక స్పృహ ఉన్నటువంటి ప్రభుత్వమని చెప్పవచ్చు. మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో ఎంతో ప్రాధాన్యం ఇచ్చిందని మనకు అర్థమవుతుంది. మిషన్ భగీరథ కార్యక్రమాన్ని అతి తొందరలో పూర్తి చేసి ప్రజలకు సురక్షితమైన మంచి నీరు అందించే కార్యక్రమం అమలు జరగడం చాలా సంతోషకరం.

11.10 ఉ. ఆసరా పెన్షన్ పథకం తెలంగాణ రాష్ట్రంలో చాలా గొప్పగా అమలు జరుగుతున్న విషయాన్ని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఆసరా పెన్షన్ క్రింద గత ప్రభుత్వాలు రెండువందల రూపాయాలు గ్రామాల్లో అరకొరగా కొంతమందికి మాత్రమే ఇచ్చేవి. తెలంగాణలో

టీ ఆర్ ఎస్. ప్రభుత్వం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచనా విధానం ప్రకారం పెన్షన్ అంటూ ఇస్తే నిజంగా తీసుకున్న వ్యక్తికి ఆసరాగా ఉండాలని అలోచించి, రెండువందల రూపాయలుగా ఉన్న పెన్షన్‌ను వెయ్యి రూపాయలకు పెంచిన ఘనత వారికే చెందుతుంది. అదే విధంగా నేత కార్మికులకు, గీత కార్మికులకు, వికలాంగులకు మరియు వితంతువులకు, వృద్ధులకు అన్ని వర్గాల ప్రజలకు పెన్షన్‌ను ఇవ్వడం ద్వారా గత ఎన్నికల్లో ఈ పెన్షన్ యొక్క ప్రభావం కొట్టవచ్చినట్టుగా కనపడింది. గత ఎన్నికల్లో అమ్మా! మీరు ఓటు ఎవరికి వేస్తారంటే, కేసీఆర్ సార్ కే మా ఓటు వేస్తామని చెప్పారు. మీ ఓటు కే.సీ.ఆర్. సార్ కి ఎందుకు వేస్తారని ఎవరైనా అడిగితే, మా కొడుకులు, కూతుళ్లు పట్టించుకోలేదు. మేము కే.సీ.ఆర్. సార్ దయ వల్ల అన్నం తింటున్నాం. కే.సీ.ఆర్. సార్ మా పెద్దకొడుకు అని వాళ్లు చెప్పిన విషయాన్ని తవురి ద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఈ విధంగా నలభై లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ మాత్రమే. దేశంలో మరే రాష్ట్రంలోను ఈ విధమైన పెన్షన్లు ఇవ్వడం లేదు.

అదే విధంగా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు పెన్షన్లను వెయ్యి రూపాయల నుంచి రెండువేల పదహారు రూపాయలకు, వికలాంగులకు ఇచ్చే పదిహేనువందల రూపాయలను మూడు వేల పదహారు రూపాయలకు పెంచడంతోపాటు, పెన్షన్ పొందే నిమిత్తం వృద్ధులకు వయోపరిమితిని యాభై ఏడు సంవత్సరాలకు తగ్గించడం ద్వారా మరొక పదకొండు లక్షలమందికి పెన్షన్లు వచ్చే ఏర్పాటు కొత్త ప్రభుత్వంలో చేయడం జరిగింది. ఎంత ఉదారస్వభావం ప్రభుత్వానికి కలిగితే ఇటువంటి కార్యక్రమాన్ని చేపడుతుందో మిమ్ములను ఆలోచించమని కోరుతున్నాను.

అదేవిధంగా పెండ్లిసమయంలో ఆడపిల్ల తల్లిదండ్రులకు ఎంత కష్టమో పెండ్లి చేసే పేదవారికే తెలుసు. గతంలో ఏ ప్రభుత్వంగానీ, ఏ నాయకుడుగానీ వారి బాధను పట్టించుకోలేదు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ పథకం అమలు జరిగిన పరిస్థితి లేదు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేవలం ఎస్సీ, ఎస్టీల కోసం ప్రవేశ పెట్టిన ఈ కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం కాబట్టి, బి.సి వర్గాల నుంచి వచ్చిన అభ్యర్థన మేరకు బి.సి, ఉన్నత వర్గాల పేదవారందరికి అమలు చేయలనే ఉద్దేశ్యంతో కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ ముస్లిం సోదరులకు, మైనార్టీవర్గాలకు ఈ పథకాలు ఒక వరంగా మారాయి. ఒక లక్ష ఒకవంద పదహారు రూపాయల ఆర్థిక సహాయాన్ని పెండ్లి సమయంలో ఆడపిల్ల తల్లిదండ్రులకు ఇవ్వడమనేది చాలా గొప్ప సంక్షేమ పథకంగా నేను భావిస్తున్నాను.

అదేవిధంగా పెద్దఎత్తున గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం, విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నం పెట్టడం, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయడం, పరిపాలన సంస్కరణలు తీసుకురావడం, కొత్త డివిజన్లు, కొత్త మండలాలు, కొత్త గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయడం జరిగిందని తవురి ద్వారా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా కేసీఆర్ కిట్లు, కంటి వెలుగు మరియు బస్తీ దవాఖానాలాంటి ప్రజారోగ్యానికి సంబంధించిన కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం చాలా గొప్పగా ఉంది.

రెండుతరాలకు సరిపోయే విధంగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంతో శ్రద్ధతో అమలుచేయించడం జరుగుతుంది.

అదేవిధంగా కుల వృత్తులవారిని ప్రోత్సహించడానికి తెలంగాణ రాష్ట్రంలో ఒకవైపు మాంసం కొరతను అధిగమించడంతోపాటు, అదే వృత్తిపైన అధారపడి గ్రామంలో జీవిస్తున్న గొల్ల, కురుమలకు గొర్రెలను అందించినట్లైతే తెలంగాణ రాష్ట్రంలో ఒక వర్గం అభివృద్ధి చెందుతుందని, తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం వస్తుందని గొల్ల, కురుమలు ఆర్థికంగా, స్వతహాగా ఎదిగే అవకాశం ఉంటుందని తెలంగాణ రాష్ట్రంలో గొర్రెలను పంపిణీ చేయడం జరిగింది. గొర్రెల పంపిణీ కార్యక్రమం చాలా అద్భుతమైన కార్యక్రమమని గొల్ల, కురుమ సోదరులు చాలా సంతోషంగా ఉన్నారు. కేవలం గొర్రెలను ఇచ్చి ఊరుకోకుండా వాటికి సంబంధించిన ఇన్స్యూరెన్స్,వాటికి సంబంధించిన దాణా మరియు వాటిని కొనుగోలు చేసుకోవడానికి, పెడ్డు నిర్మాణం చేసుకోవడానికి నిధులు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మొబైల్ సర్వీస్ ద్వారా వైద్యం చేయించడం జరుగుతుంది. ఇప్పటికే 75 లక్షల

గొర్రెలను పంపిణీ చేయడం జరిగింది. వీటికి మళ్లీ ఉత్పత్తి పెరిగి గణనీయంగా వారు పన్నెండువందల కోట్ల రూపాయలు లాభాన్ని పొందడమనేది చాలా గొప్ప విషయంగా భావిస్తున్నాము.

అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగం, పట్టణాల అభివృద్ధి అన్నిరకాలుగా అభివృద్ధి సాధించిననాడే ఈ రాష్ట్రం ముందుకు పోతున్నట్లుగా భావించవచ్చని తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచనా విధానం మేరకు ఈ రాష్ట్రం కొత్త పారిశ్రామిక విధానాన్ని అమలుపరచాలనే ఉద్దేశ్యంతో అభివృద్ధి చెందే నిర్ణయాలు తీసుకున్నారు. అందులో భాగంగానే టిఎస్ ఐపాస్ విధానాన్ని అమలు చేసి, పదిహేను రోజులలోనే పారిశ్రామికవేత్తలెవరైనా వారి యొక్క పరిశ్రమను నెలకొల్పడం కోసం దరఖాస్తు చేసినట్లైతే అన్ని రకాల అనుమతులిచ్చి, ఆ పరిశ్రమలను ప్రభుత్వమే ప్రోత్సహించి పెట్టించేలాగా చేయడం ద్వారా ఈనాడు మన రాష్ట్రంలో అనేకపరిశ్రమలు వచ్చాయి. ఇప్పటికే 8,858 పరిశ్రమలకు అనుమతులు ఇవ్వడం జరిగింది. లక్షా ముప్పైరెండు వేల కోట్ల రూపాయల పెట్టుబడులను కూడా సాధించుకోవడం జరిగింది. అదేవిధంగా 5,570 పరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభించాయి. వీటి ద్వారా 8.37 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభించడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రం విడిపోతే మీకు పరిశ్రమలు ఎక్కడి నుంచి వస్తాయి, మీకు విద్యుత్తు సౌకర్యం ఏవిధంగా వస్తుంది, మీ పరిశ్రమలన్నీ ఆంధ్ర ప్రాంతానికి తరలిపోతాయని ఆనాడు ఆంధ్ర పాలకులు మాట్లాడిన మాటలు ఇప్పుడు గుర్తుకువస్తున్నాయి. నాలుగున్నర సంవత్సరాలు గడవకముందే వేలాది పరిశ్రమలు హైదరాబాదు నగరంలో నెలకొల్పడానికి కారణం వారు చెప్పిన మాటలకు అర్థం ఏమిటని, వారు చెప్పినవన్నీ అబద్ధాలేనని ఈ సందర్భంగా అర్థమౌతుంది.

ఐ.టి. రంగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందుండడం చాలా గొప్ప విషయం. దీనికి ఐ.టి. పరిశ్రమల మంత్రివర్యులు కెటీఆర్ గారు చేసిన ఎనలేని కృషి మంచి ఫలితాలనిచ్చిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

తెలంగాణ ఏర్పడిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగింది. ప్రజల దగ్గరకు ప్రభుత్వాన్ని తీసుకువెళ్లాలని, ప్రజలకు ప్రభుత్వ సేవలు అత్యంత గొప్పగా అందించాలనే ఉద్దేశ్యంతో పరిపాలన సంస్కరణలు తీసుకురావడం జరిగింది. గతంలో ఉన్న పది జిల్లాలను 31 జిల్లాలు చేసుకోవడం, రెవెన్యూ డివిజన్ల సంఖ్యను పెంచుకోవడం, మండలాల సంఖ్యను పెంచుకోవడం, మున్సిపాలిటీల సంఖ్యను పెంచుకోవడం, ఇప్పటికే ఉన్న 6 కార్పోరేషన్లను బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకోవడం జరిగింది. ఆనాడు ఎస్టీలు చాలామంది "మా తండాలో మా రాజ్యం ఉండాలి, మా తండాకు వేరే వాళ్ల పెత్తనం వద్దు, మా గ్రామపంచాయతీ వేరే చేయమని" అడిగిన సందర్భంలో తండాలు, గిరిజన గూడాలను దాదాపుగా 8,690 గ్రామాలు గతంలో ఉంటే, ఈరోజు 4,383 గ్రామపంచాయతీలను కొత్తగా ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామాన్ని కూడా క్రమపద్ధతిలో అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ఇంత గొప్ప సంస్కరణలు తీసుకురావడం జరిగింది. కొత్త జిల్లాలను ఏర్పాటు చేసినప్పుడు ఇంత చిన్న చిన్న జిల్లాలను ఎందుకు విభజిస్తున్నారని చాలా మంది విమర్శించారు. గతంలో ఉన్న కరీంనగర్ జిల్లా ఈనాడు నాలుగు జిల్లాలుగా ఏర్పడింది. నలుగురు జిల్లా కలెక్టర్లు వచ్చారు. అధికార యంత్రాంగం పెరిగింది. జవాబుదారీతనం పెరిగింది. బాధ్యత పెరిగింది. ఇవన్నీ కూడా సంస్కరణలో భాగంగానే జరిగాయని చెప్పుకోవచ్చు.

అతి ప్రధానమైన ప్రభుత్వ వైద్యం అంటే అందని ద్రాక్ష పండు వంటిది. అనేక సంవత్సరాల నుంచి తెలంగాణ ప్రాంతంలో పేదవారికి, బీదవారికి అనారోగ్యం వచ్చిందంటే ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితులలో ప్రభుత్వ దవాఖానాకు వెళితే ఒక వసతి ఉంటే మరోక వసతి ఉండని పరిస్థితులను మనం చూసినాము. గత పాలకులు కార్పొరేట్ హాస్పిటల్స్‌ను ప్రోత్సహించారు తప్ప, ప్రభుత్వ దవాఖానాలో కనీస వసతులు కల్పించి పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యాన్ని అందించాలనే ప్రయత్నం జరగలేదు.

11.20 ఉ. కానీ ఆరోజు కార్పోరేటు హాస్పిటల్స్‌ని ప్రోత్సహించారే తప్ప ప్రభుత్వానుపత్రుల్లో కనీస వసతులు కల్పించి,

పేద ప్రజలకు వైద్యాన్ని అందించాలనే ప్రయత్నం జరగలేదు. కానీ ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరికీకూడా ఖరీదైన వైద్యం ప్రభుత్వాసుపత్రుల్లోనే దొరకాలనే ఉద్దేశ్యంతో అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. కిడ్నీ ఫెయిలైన పేషంట్ వారానికొకసారి, పదిహేను రోజులకొకసారి డయాలిసిస్ చేసుకోవాలంటే రూ. 3 వేల నుంచి రూ.6 వేల వరకు వెచ్చించాలి, ఆ పరిస్థితి పేదవాళ్లకు లేదు. దాన్ని దృష్టిలో పెట్టుకొని ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో డయాలిసిస్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఎంఆర్ఐ, సీటి స్కాన్, డిజిటల్ రేడియాలజీ, 2డి ఎకో, ఐసియు వంటి సదుపాయాలను జిల్లా కేంద్రంలో ఉన్న ఏరియా హాస్పిటల్‌లో ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ వైద్యం పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే గొప్ప ప్రయత్నం తెలంగాణ రాష్ట్రంలో జరిగింది. ఇప్పటికే 90 శాతం ప్రసవాలు ప్రభుత్వాసుపత్రుల్లోనే జరుగుతున్నాయి. ప్రభుత్వాసుపత్రిలో ప్రసవించిన మహిళకు మగపిల్లవాడు పుడితే ప్రోత్సాహకంగా రూ.12 వేలు, ఆడపిల్ల పుడితే రూ.13 వేలు ఇవ్వడం జరుగుతోంది. సహజ ప్రసవాలను ప్రోత్సహిస్తూ, తల్లీ బిడ్డలను సంతోషంగా ఇంటికి పంపించే కార్యక్రమం రాష్ట్రంలో చాలా గొప్పగా జరుగుతోంది. అంతేగాకుండా ఇంకొక నాలుగు మెడికల్ కాలేజీల మంజూరును గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రకటించడం జరిగింది. త్వరలో అవి కూడా ప్రారంభించడం ద్వారా రాష్ట్రంలో అనేక మందికి వైద్య విద్యను అభ్యసించే అవకాశం ఏర్పడుతుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

ప్రభుత్వ విద్యారంగానికి వస్తే – దురదృష్టకరమైన విషయమేమంటే, తెలంగాణ రాష్ట్రం రాకముందు ప్రభుత్వ విద్యా రంగంలో లక్షలాది మంది సుశిక్షితులైన టీచర్స్ ఉన్నప్పటికీ, నాణ్యమైన విద్యను అందించకపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులే లేకుండా పోయారు. కానీ ఈరోజు ప్రభుత్వ విద్యా వ్యవస్థలో పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేపట్టడం వల్ల అడ్మిషన్స్ విపరీతంగా పెరిగాయి. ఈరోజు హైస్కూల్స్, ప్రైమరీ స్కూల్స్‌లో విపరీతంగా అడ్మిషన్స్ పెరగడంతోబాటు, మన తెలంగాణ ప్రభుత్వం మరియు గౌరవ ముఖ్యమంత్రి గారు విద్యా వ్యవస్థను గొప్పగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో, కెజి టు పిజి విద్యను తప్పకుండా పేద ప్రజానీకానికి ఉచితంగా అందజేస్తాం, పేద ప్రజలు విద్యను కొనాల్సిన అవసరం లేదని ఆనాడు చెప్పిన దానికి అనుగుణంగా నేడు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే – ఒక గ్రామంలో ఉండే పేద రైతుకి కానీ, పేద కూలీకి కానీ తమ బిడ్డను కార్పోరేటు స్కూల్/కాలేజీలో చదివించుకునే అవకాశం ఉంటుందా? మరి పేద పిల్లలు ఎలా చదువుకోవాలి? ఈదేశం, ఈ రాష్ట్రం ఎలా ఉండాలని అనుకున్నారో చెప్పాలని గత పాలకులను ప్రశ్నిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఈ ప్రాంతంలో కేవలం 296 గురుకులాలు మాత్రమే ఉంటే, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఏకంగా 542 కొత్త గురుకుల విద్యాసంస్థలను ఏర్పాటు చేయడంతోబాటు వచ్చే విద్యా సంవత్సరం నుంచి 119 బిసి గురుకులాలను ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది. ఉన్నత విద్యకోసం డిగ్రీ గురుకులాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లాలనుకునే పేద, మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రోత్సాహకంగా రూ.20 లక్షల ఆర్థిక సహాయాన్ని ఈ ప్రభుత్వం అందించడం జరుగుతోంది. ప్రభుత్వపరంగా పేద ప్రజల పిల్లలకు ఉచితంగా ఉన్నత విద్యను అందించినట్లయితే మనం ఎంతో ఆర్థిక సహాయం చేసిన వాళ్లం అవుతామని, పేద వర్గానికి చెందిన రోగులు ఖర్చులపాలు కాకుండా, లక్షల రూపాయలు వెచ్చించే అవసరం లేకుండా తీసుకున్న చర్యగా నేను భావిస్తున్నాను.

అధ్యక్షా, గతంలో చేనేత రంగంలో చాలా మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే చూస్తూనే ఉన్నారు తప్ప, ఈ సమస్యకు ఒక శాశ్వత పరిష్కారం కనుక్కోవాలని, వాళ్లను ఒక దారిలో ఉంచాలని ఆలోచించిన పరిస్థితి లేదు. ఇది చాలా దురదృష్టకరం. ఉద్యమ సమయంలో జరిగిన సంఘటనలు నాకు ఇప్పుడు గుర్తుకొస్తున్నాయి. సిరిసిల్లలో అనేకమంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, వారికి ఒక ధైర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఆనాటి ఉద్యమ నాయకుడు, నేటి ముఖ్యమంత్రి కెసిఆర్ గారు – ఆ చేనేత కార్మికులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి, రూ. 50 లక్షల కార్పస్ ఫండును ఏర్పాటు చేసిన సందర్భం మనకు తెలుసు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిశ్రమల శాఖా

మంత్రిగా పని చేసిన కెటిఆర్ గారి నాయకత్వంలో చేనేత కార్మికుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. వారికి మరమగ్గాలు అందజేయడం, సబ్సిడీపై రంగులు, రసాయనాలు అందించడం జరిగింది. ఇంతకు ముందు మార్కెటింగ్ సౌకర్యం లేక చేనేత పనివారు చాలా ఇబ్బందులు పడ్డారు. వారు మార్కెటింగ్ కోసం ఎక్కడో తిరగవలసిన అవసరం లేకుండా, పోలీసు శాఖ, విద్యార్థులకు ఇచ్చే యూనిఫార్ములు, బతుకమ్మ, క్రిస్టమస్, రంజాన్ పండుగుల సందర్భంగా ఈ ప్రభుత్వం పేదలకు అందజేస్తున్న చీరలను చేనేత పని వారి నుండి సేకరించడం ద్వారా వారికి మార్కెటింగ్ సమస్య లేకుండా చేసే ప్రయత్నం జరిగింది.

మొత్తంగా ఈ సందర్భంగా తెలియజేసేది ఒక్కటే. ఎన్ని విషయాలు చెప్పినా, గౌరవ ముఖ్యమంత్రి గారు కలలు కంటున్న బంగారు తెలంగాణ నిర్మాణం కోసం ఈ నాలుగున్నర సంవత్సరాలలో అమలు జరిగినటువంటి, రూపొందించిన ప్రతి కార్యక్రమం కూడా అదే దిశగా ప్రయాణం చేస్తున్నట్లుగా మనం భావించాలి. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సందర్భంగా ఒకటే మాట చెబుతున్నాను. బంగారు తెలంగాణ అంటే బంగారు కరిగించి పూతలు పూస్తే బంగారు తెలంగాణ కాదు. నిజంగా ఈ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తయి కోటి ఎకరాలకు నీళ్లు వచ్చిన నాడు, గ్రామాలలో అన్ని మౌలిక సదుపాయాల ఏర్పాటు జరిగి ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉన్న నాడు, ప్రభుత్వ వైద్యం కానీ, ప్రభుత్వ విద్య కానీ వారికి అందుబాటులోకి వచ్చిన నాడు, ఈ రాష్ట్రంలో ఏ సమస్యలు లేకుండా ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్న నాడు దాన్ని బంగారు తెలంగాణ అనకుండా ఏమంటారని అడుగుతున్నాను. నిజంగా బంగారు తెలంగాణ నిర్మాణ దిశగా కె.సి.ఆర్. గారి నేతృత్వంలో ఈప్రభుత్వం ప్రయాణం చేస్తోంది. సింగపూర్ వాణిజ్య వ్యవహారాల శాఖామంత్రిగారు ఈ ప్రభుత్వాన్ని అభినందించినట్లుగా వచ్చిన వార్తను నేను పేపర్లో చూశాను. రెండోసారి విజయం సాధించినందుకు కె.సి.ఆర్. గారికి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. మీతో కలిసి పని చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం, మీరు నాలుగున్నర సంవత్సరాలలో చేపట్టిన అద్భుతమైన పరిపాలన మాకు చాలా గొప్పగా నచ్చిందంటూ సియం కార్యాలయానికి లెటర్ రాసినట్లుగా నేను పత్రికలలో చూశాను. అంటే దేశంలో ఉన్న రాష్ట్రాలే కాదు, ఇతర దేశాలలో ఉన్న ప్రభుత్వాలు కూడా కొనియాడే విధంగా ఈ తెలంగాణ ప్రభుత్వం అతి తక్కువ సమయంలో, నాలుగున్నర సంవత్సరాలలో మొత్తం ప్రపంచాన్నే మెప్పించే విధంగా ఇంత గొప్ప పరిపాలన అందించడం మామూలు విషయం కాదు. ఎంతో అనుభవంతో కూడినటువంటి, ఎంతో ఆరాటముతో కూడినటువంటి, ఎంతో ఆలోచనతో కూడిన విషయమైతే తప్ప ఇంత మంచి ఫలితం రాదు. ప్రపంచం గర్వించే విధంగా ఉండదు. అందుకే తెలంగాణ ప్రజానీకం ఈ ప్రభుత్వాన్ని, గౌరవ ముఖ్యమంత్రి గారిని గొప్పగా కొనియాడుతూ, మొన్న జరిగిన ఎన్నికలలో బ్రహ్మాండమైన, అఖండమైన మెజారిటీనిచ్చి, మనం ఊహించని పద్ధతిలో 90 స్థానాలలో గెలిపించడం చాలా గొప్ప విషయమని నేను భావిస్తున్నాను. ఇవన్నీ మన కళ్లముందు జరుగుతున్న నిజాలు. వీటన్నింటినీ చూసిన తర్వాతైనా ఈ ప్రభుత్వాన్ని విమర్శించే పార్టీలు కావచ్చు, నాయకులు కావచ్చు, వారిని ఒక్కటే కోరుతున్నాం. మీరు అర్థవంతమైన విమర్శలు చేయండి, ప్రభుత్వం ఏదైనా పొరపాటు చేస్తే సరిదిద్దుకునే విధంగా విమర్శలు చేయండి. వాటిని సరిజేసుకోవడానికి ప్రయత్నం చేస్తాం. కానీ ఈ ప్రభుత్వం చేస్తున్నటువంటి ఇంత గొప్ప కార్యక్రమాలను అక్కసుతో విమర్శించకండి. దీన్ని చెడగొట్టే ప్రయత్నం చేయకండి. మీరు గతంలో చేయలేదు, కానీ నేడు ఈ ప్రభుత్వం గొప్పగా చేసే ప్రయత్నంలో ఉంది. మీరు ఏ రకంగా కూడా ఆవిధంగా విమర్శించే ప్రయత్నం చేయకూడదని ప్రతిపక్ష సభ్యులను కోరుకుంటూ, గవర్నర్ గారి ప్రసంగంపై మాట్లాడే అవకాశం కల్పించిన మీకు, గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను. జై తెలంగాణ !

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి(బాల్కొండ):- అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అవకాశం కల్పించినందుకు మీకు, అలాగే గౌరవ ముఖ్యమంత్రి కె.సి.ఆర్. గారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గవర్నర్‌గారి ప్రసంగం విన్న తర్వాత, ఒక టిఆర్ఎస్ శాసన సభ్యునిగా,

అలాగే కెసిఆర్ గారి కొత్త ప్రభుత్వంలో భాగస్వామిని అయినందుకు నేను చాలా గర్వపడుతున్నాను. ఎందుకంటే దశాబ్దాల కాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనడానికి గత ప్రభుత్వంలో కె.సి.ఆర్. గారు ప్రయత్నం చేశారని, చేస్తున్నారని గవర్నర్‌గారు చెప్పారు. అది ముమ్మాటికీ నిజం. ఎందుకంటే 70 సంవత్సరాలుగా భారతదేశంలో చాలా ప్రభుత్వాలను చూశాం. అలాగే కె.సి.ఆర్. గారి కంటే ముందు 58 సంవత్సరాల నుంచి ఈ రాష్ట్రంలో కూడా చాలా మంది ముఖ్యమంత్రులను చూశాం.

11.30 ఉ. కానీ మనిషికేంద్రంగా ఏనాడూ పాలన జరగలేదు. గత పాలకులు వారి ప్రాధాన్యాలే తప్ప ప్రజల అవసరాలు పట్టించుకోలేదనే విషయాన్ని నేను విమర్శ కోసం చెప్పడం లేదు. నేను ఒక బిజినెస్‌మేన్‌గా ఉండి రాజకీయాల్లోకి వచ్చి గత టర్మ్‌లో నేను మొదటిసారి టీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత గ్రామాలలోని పరిస్థితి చూసి నేను గ్రహించిందేమిటంటే గత పాలకులకు ప్రజల సమస్యలను పరిష్కరించాలనే చిత్తశుద్ధి ఉండి ఉంటే ఇప్పుడు గ్రామాలలో పరిస్థితి ఇంత ఘోరంగా ఉండేది కాదని అభిప్రాయపడుతున్నాను. 70 సంవత్సరాల స్వతంత్ర్య భారత దేశంలో ఇప్పటికి కూడా త్రాగునీటి సమస్య పరిష్కారం కాలేదు. గుక్కెడు త్రాగునీటి కోసం ఆడబిడ్డ బిందె పట్టుకొని మైళ్లకొద్ది నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉండటమే కాకుండా కలుషితమైన బోరు నీళ్లు తాగి రోగాల బారిన పడేవారు. నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ నీళ్లు తాగడం వలన అక్కడి ప్రజల కీళ్లు వంకర పోయిన పరిస్థితులను చూశాము. అట్లాగే గిరిజన తండాలున్న ఖమ్మం, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలలో నివసించే బిడ్డలు కలుషితమైన నీళ్లు తాగి విషజ్వరాలు సోకి చనిపోయిన పరిస్థితులను కూడా చూశాము. ఇలాంటి పరిస్థితులను గత పాలకులకు తెలిసి కూడా ఎందుకు త్రాగునీటి సమస్య పరిష్కరించాలనే ఆలోచన రాలేదని అడుగుతున్నాను.

అట్లాగే గ్రామాలలోని ప్రజలకు తినడానికి తిండి లేక, వారిని పట్టించుక్కు నాథుడు లేక వృద్ధులు అర్థాకలితో అలమటిస్తున్న పరిస్థితిని గత పాలకులు చూసి కూడా వారికి కేవలం రూ. 200 వృద్ధాప్య పెన్షన్‌ను ఇవ్వడం జరిగింది. అదే విధంగా పేద కుటుంబాలలో ఆడబిడ్డ పుడితే ఆ పిల్ల పెళ్లి చేయాలనే ఆలోచన వచ్చి పుట్టిన పసిగుడ్డును చంపుకున్నారు లేదంటే అమ్మేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఒకవేళ పుట్టిన ఆడబిడ్డను పెంచినా కూడా ఆ అమ్మాయి పెరిగి యుక్త వయసు వచ్చిన తరువాత ఆ అమ్మాయి పెళ్లి చేయడానికి అప్పులు చేసి ఆ అప్పులను తీర్చలేక రోడ్డున పడిన పరిస్థితులను చూసి కూడా గత పాలకులకు పేదింటి ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సహాయం చేయాలనే ఆలోచన రాలేదా అని అడుగుతున్నాను.

గత పాలకుల హయాంలో వ్యవసాయం అంటే దండగ అనే పరిస్థితి ఏర్పడింది. పదెకరాల భూమి, ఇరవై ఎకరాల భూమి ఉన్న రైతు కూడా కూలీగా మారే దుస్థితి ఏర్పడటమే కాకుండా హైదరాబాదు నగరంలో వాచ్‌మెన్‌లుగా, సెక్యూరిటీ గార్డులుగా స్థిరపడాల్సిన పరిస్థితి ఉండేది. ఎందుకంటే వ్యవసాయ రంగానికి అరకొర విద్యుత్తు సరఫరా చేయడం వలన ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు కాలిపోతే వాటిని రిపేర్ చేయించుకోవడానికి రైతులకు భారంగా ఉండేది. అంతే కాకుండా పండిన పంట చేతికందే వరకు కూడా నమ్మకం ఉండేది కాదు. గ్రామాలలో చెరువులన్నీ పూడికతో నిండిపోయి వాటిల్లో నీళ్లు నిలవక వ్యవసాయ బోర్లు ఎండిపోయే పరిస్థితి ఉండేది. ప్రాజెక్టుల నిర్మాణం చేయక సాగునీరు అందలేదు. అట్లాగే రాష్ట్రంలో మిగతా రంగాలకు కూడా నిరంతర విద్యుత్తు సరఫరా ఇవ్వనందున విద్యార్థులకు పరీక్షల సమయంలో కూడా ఇబ్బందిగా ఉండేది. గత పాలకుల హయాంలో ఆరేడు గంటల విద్యుత్తు సరఫరా ఇవ్వడమే ఎక్కువ అన్నట్లుగా ఉండేది. వ్యాపారులకు వాణిజ్య సముదాయాలలో విద్యుత్తు సరఫరా లేకపోతే వారు జనరేటర్లు, ఇన్‌వర్టర్ల మీద ఆధారపడి వ్యాపారం చేసుకునేవారు. ఇండస్ట్రీలకు పవర్ హాలీడేలు ప్రకటిస్తే కార్మికులు రోడ్డున పడ్డారు, ప్రొడక్షన్ తగ్గిపోయి ఆదాయం కుంటుపడింది. ఇలాంటి పరిస్థితులను చూసి కూడా గత పాలకులకు నిరంతర విద్యుత్తు సరఫరా చేయాలనే ఆలోచన ఎందుకు రాలేదని అడుగుతున్నాను.

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలంటే అక్కడ చదువు సరిగా చెప్పరని, కేవలం ప్రైవేట్ పాఠశాలలకు

పంపించే స్థోమత లేనివారినే ప్రభుత్వ పాఠశాలలకు పంపుతారనే భావన విద్యార్థుల తల్లిదండ్రులలో ఉండేది. లక్షా ఇరవై అయిదు వేల మంది ఉపాధ్యాయులకు కోట్ల రూపాయల జీతాలు చెల్లిస్తూ ప్రభుత్వ పాఠశాలలు మూసుకునే దుస్థితి ఏర్పడింది. అట్లాగే ప్రభుత్వ ఆసుపత్రులకు రోగులు వెళ్లాలంటే అక్కడ చికిత్స సరిగా చేయరని, మందులు అందుబాటులో ఉండవని, సరైన పరీక్షలు చేయరని భయపడి రోగులు ప్రభుత్వాసుపత్రులకు వెళ్లడం మానేసి ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి వారి ఇండ్లు గుల్ల చేసుకున్నారు. ఇటువంటి పరిస్థితులను గత పాలకులు చూసి కూడా వాటిని మెరుగు పర్చుకోవాలనే ఆలోచన ఎందుకు చేయలేదని అడుగుతున్నాను.

అట్లాగే కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టక ముందు హైదరాబాదు నగరం అంటేనే మతకల్లోలాలు, గూండాలు, కబ్జాదారులు, మాఫియాలు అనే అభిప్రాయం ప్రజలలో ఉండేది. గత పాలకుల హయాంలో ఎక్కడ చూసినా పేకాట క్లబ్బులు, గుడుంబా ఏరులై పారడం వలన వేలాది కుటుంబాలు ధ్వంసమయ్యాయి. వీటిని ఎందుకు గత పాలకులు నివారించలేకపోయారని అడుగుతున్నాను. అంతే కాకుండా గతంలో ఎక్కడ చూసినా నకిలీ సర్టిఫికేట్లు, నకిలీ విత్తనాలు, నకిలీ ఆహార పదార్థాలు, నకిలీ స్టాంపు పేపర్లు చెలామణిలో ఉంటే వాటిని ఎందుకు నిరోధించలేకపోయారని అడుగుతున్నాను. గతంలో ఏ రంగంలో చూసిన అభివృద్ధి జరగలేదు. ప్రజలను కేంద్ర బిందువుగా పెట్టుకొని పరిపాలన సాగలేదు కాబట్టే నిర్లక్ష్యం జరిగింది. ఇలా దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడానికి కేసీఆర్ గారు గత నాలుగున్నర సంవత్సరాలు ప్రయత్నం చేశారని నేను భావిస్తున్నాను. కేసీఆర్ గారు ప్రజలకు కేంద్రంగా పరిపాలన చేశారు. ముఖ్యమంత్రి గారికి పేద ప్రజలు, రైతులు రెండు కండ్ల వంటివి. వారికి దగ్గరగా ఉండి పనిచేసే అదృష్టాన్ని ఆ భగవంతుడు నాకు ప్రసాదించాడు. వారి ఆలోచన ఎప్పుడు కూడా పేద ప్రజలకు ఏ విధంగా లాభం చేయాలి, రైతులకు ఏ రకంగా లాభం కల్పించాలనే రెండు విషయాలను ఎప్పుడూ ఆలోచిస్తారు.

11.40 ఉ. కె.సి.ఆర్. గారు పేద ప్రజలను మరియు రైతులను రెండు కళ్లలాగా చూసుకుంటున్నారు. వారి సమస్యలకు పరిష్కారం కనుగొనాలనే తాపత్రయం ఉన్నది కాబట్టే, గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో తెలంగాణలో అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడం జరిగింది.

పేదల కోసం ప్రవేశపెట్టిన ఆసరా పింఛన్లను రూ. 200/- ఉంటే వాటిని గత ప్రభుత్వంలోనే రూ. 1,000/-లకు పెంచుకోవడం జరిగింది. దానిద్వారా దాదాపు 40 లక్షల మంది ఈరోజు లబ్ధిపొందుతున్నారు. అందులో భాగంగా వృద్ధులు, వికలాంగులు, బీడి కార్మికులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లు గీత కార్మికులను ఆదుకోవడం జరుగుతున్నది. వారందరు కెసిఆర్ గారే మా పెద్ద కొడుకని, అన్నా అని పిలుచుకొంటూ మొన్న జరిగిన ఎన్నికల్లో వారంతా దీవెనలు అందించడం జరిగింది.

పేదింట్లో పెండ్లి అయితే కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ పథకం రూపంలో రూ.1,00,116/- అందించడం జరుగుతోంది. దానివల్ల ధైర్యంతో, ఒక భరోసాతో పేద కుటుంబాలు ఆడపిల్లలను చంపుకోవడం లేదు. పెళ్లి అయిన తరువాత కన్సీవ్ అయిన మహిళలకు మూడు నెలల నుండి పౌష్టికాహారం అందజేయడం జరుగుతోంది. వారు డెలివరీ కొరకు తల్లిగారి ఇంటికి వస్తే ప్రైవేటు ఆసుపత్రుల్లో రూ. 30,000/-, రూ. 40,000/- ఖర్చు అవుతుందనే భయం గతంలో ఉండేది. కానీ, ఈరోజు వారిని ఆదుకోవాలనే ఆలోచనతో '102' సర్వీసు వాహనాల్లో నొప్పులతో ఉన్న ఆడపిల్లలను ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకెళ్లి ఉచితంగా డెలివరీ చేయించి, మగపిల్లవాడు పుడితే రూ. 12,000/-లు ఇవ్వడం, ఆడపిల్ల పుడితే రూ. 12,000/-లకు అదనంగా రూ. 1,000/- కలిపి రూ. 13,000/-లు ఇవ్వడం జరుగుతోంది. అలాగే కలిగిన కుటుంబంలో పిల్లలు పుడితే ఏవిధంగానైతే పిల్లలకు వస్తువులు కొనుక్కుంటారో, వారిలాగానే పేదవారు కూడా ఆనందంగా ఉండాలనే ఆలోచనతో రూ.2,000/-లతో కెసిఆర్ కిట్ రూపంలో దాదాపు 16 రకాల వస్తువులు వారికి అందించడం జరుగుతోంది. ఇలా ఇప్పటికే దాదాపు 5 లక్షల కుటుంబాలు ఈ కళ్యాణలక్ష్మి, కెసిఆర్ కిట్ రూపంలో లబ్ధి పొందాయి.

కలిగిన కుటుంబంలో ఏ అన్నవైతే తింటారో, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా పేదపిల్లలకు సన్నబియ్యంతో కూడిన మంచి అన్నం అందించబడుతోంది. ప్రైవేటు పాఠశాలల్లో చదివిపించే స్థోమత లేని పేదవారు వారి పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తారనే ఒక అపవాదు గతంలో ఉంటుండేది. అలాంటి అపవాదు తొలిగిపోవాలనే ఆలోచనతో కెసిఆర్ గారు 542 రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించడం జరిగిందని తెలియజేస్తున్నాను. అందులో దాదాపు 3లక్షల మంది పిల్లలు చదువుతున్నారు. ఒక్కొక్క విద్యార్థి మీద దాదాపు లక్ష నుండి లక్షా ఇరవై వేలు ఖర్చు చేయడం జరుగుతోంది. వారికి మంచి బట్టలు, పుస్తకాలు, ఇతరత్రా వస్తువులన్నీ అందించి గ్రామీణ ప్రాంతాల నుండి మంచి విద్యార్థులను భవిషత్తుకు అందించాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాలన్నీ చేయడం జరుగుతోంది. దానిద్వారా సాలీనా దాదాపు మూడు లక్షల మంది మంచి విద్యార్థులుగా బయటకు వస్తున్నారు. అలా ఒకపది సంవత్సరాల తరువాత ఎంతమంది మంచి నేర్పుతో కూడిన విద్యార్థులు బయటకు వస్తారో ఆలోచించాలి. ఆ పిల్లలంతా మంచి విద్యను నేర్చుకొని గ్లోబల్ కాంపిటీషన్‌లో ఎక్కడైనా రాణించాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాలన్ని చేయడం జరుగుతోంది.

రాష్ట్రమంతా ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపరచుకోవడం జరిగింది. జిల్లా, జోనల్ లెవెల్‌లో దాదాపు 40 డయాలసిస్ సెంటర్స్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. పేదవారు ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరి ఖర్చుల బారిన పడితే ముఖ్యమంత్రి సహాయనిధి నుండి గత ప్రభుత్వాలు నెలకో, సంవత్సరానికి అప్పుడప్పుడు ఎంతో, కొంత ఇస్తే, ఈరోజు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆసుపత్రుల ఖర్చుల బిల్లులు ఇప్పించడం వల్ల రాష్ట్రంలోని ఎమ్మెల్యేలందరికీ మంచి పేరు వచ్చిందని తెలియజేస్తున్నాను. గత నాలుగు సంవత్సరాల కాలంలో నా నియోజకవర్గంలోని పేదలకు దాదాపు ఏడెనిమిది కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఇప్పించడం జరిగింది.

కంటిచూపు సరిగ్గా లేక బాధపడుతున్న ఎందరో గ్రామీణ ప్రాంత పేద ప్రజలు టెస్ట్‌లు కూడా చేయించుకోలేరని వారి కొరకు కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగింది. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లోకి రాలేరని కంటి వెలుగు బృందాలను గ్రామాల్లోకే పంపించి ఉచితంగా వైద్యం అందించి అవసరమైతే కళ్లద్దాలు ఇప్పించడం జరుగుతోంది. శస్త్ర చికిత్సలు అవసరమనుకుంటే శస్త్ర చికిత్సలు కూడా చేయడం జరుగుతోంది. అందులో భాగంగా 1.30 లక్షల మందికి కంటి పరీక్షలు చేయడం, దాదాపు 25 లక్షల మందికి కంటి అద్దాలు కూడా అందించడం జరిగింది.

గతంలో మంచినీటి సమస్య గురించి ఏ ప్రభుత్వం ఆలోచించలేదు. కానీ, మా ప్రభుత్వం వచ్చిన తరువాత కృష్ణ, గోదావరి నదీ జలాలను శుద్ధి చేసి రాష్ట్ర ప్రజలందరికీ మంచినీళ్లు అందించాలనే ఉద్దేశ్యంతో మిషన్ భగీరథ కార్యక్రమాన్ని తీసుకువచ్చి 20 సంవత్సరాల కాలంలో చేయవలసిన పనిని నాలుగున్నర సంవత్సరాల కాలంలో పూర్తి చేయబోతున్నాము. దీని ద్వారా 23,968 గ్రామాల్లో, 66 మున్సిపాలిటీల్లో మంచినీరు అందించాలని అనుకుంటే, 18,612 గ్రామాలకు, 56 మున్సిపాలిటీలకు ఇప్పటికే నీరందించడం జరిగింది. వచ్చే ఏప్రిల్ నాటికి ప్రతి ఇంటికీ నల్లా ద్వారా మంచినీళ్లు అందించడం జరుగుతుంది. ఇకనుండి ఏ ఆడబిడ్డ బిందెలతో బయటకు వెళ్లకూడదనే ఆలోచనతో కెసిఆర్ గారు మంచి కార్యక్రమాన్ని చేపట్టారు.

మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు గుజరాత్‌లో త్రాగునీటి సరఫరా పథకం ఉందని అక్కడికి వెళ్లండని కొంతమందితో ఒక టీమ్‌ను ఏర్పాటు చేసి స్టడీ టూర్ క్రింద అక్కడికి పంపించడం జరిగింది. కె.టి.ఆర్. గారు ఆ బృందానికి నాయకత్వం వహిస్తే, నేను కూడా అందులో ఒక సభ్యుడిగా ఉండి అక్కడికి వెళ్లడం జరిగింది. అక్కడ వారు అమలు పరుస్తున్న కార్యక్రమం మనదాంట్లో 40 శాతం కెపాసిటీతోనే ఉంటుంది. వారు నర్మదా నదీ నుండి నీటిని తీసుకువచ్చి ఇంటింటికి నీరందించకుండా కేవలం స్ట్రీట్‌ల వరకే నీరందించడం జరిగింది. అక్కడ గుప్తాగారని ఆ ప్రాజెక్టుకు హెడ్‌గా ఉన్నారు. వారు అక్కడి ప్రాజెక్టు గురించి ప్రజెంటేషన్ ఇచ్చిన తరువాత కెటిఆర్ గారు వారితో మాట్లాడుతూ, "Our Chief Minister wants to complete this programme within four years" అని అన్నారు.

"You mean to say within four years?" అని గట్టిగా నవ్వారు. మన ప్రభుత్వం ఏర్పడి అప్పటికే ఆరు మాసాలు గడిచిపోయింది. అప్పుడతను గట్టిగా నవ్వేసి "see, under the leadership of Modi ji, we took 12 years to complete it and you are over-ambitious and wanted to complete it within four years" అని మరొకసారి గట్టిగా నవ్వారు. మేము అక్కడినుండి తిరిగి వచ్చిన తరువాత ఆ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియజేయడం జరిగింది. మొదట్లో మాకు కూడా దాని గురించి అంత తెలియదు, మాకు ఒక దశలో భయం కూడా అయింది. అప్పుడు ముఖ్యమంత్రి గారు స్పందిస్తూ ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి నాలుగున్నర సంవత్సరాల తరువాత ఈ ప్రాజెక్ట్ ఇనాగ్యురేషన్‌కి ఆయననే పిలుద్దామని అన్నారు. అనుకున్నట్లే ఇంకో రెండు, మూడు మాసాల్లో ఈ ప్రాజెక్ట్ పూర్తవబోతున్నది.

విద్యుత్తు విషయాన్ని తీసుకుంటే ఇదొక అద్భుతం. ఆరోజు అక్కడ కూర్చున్న నాయకులు కూడా హేళన చేశారు. మీరు 24గంటలు విద్యుత్తును అందిస్తారా? ఎట్ల ఇస్తారని నవ్వారు. కానీ, ఈరోజు అది జరుగుతోంది, ఇది సత్యం.

11.50 ఉ. కానీ, ఈ రోజు మన ముఖ్యమంత్రిగారు దాన్ని సాధ్యం చేసి చూపించారు. ఇది సత్యం. ఇది ఆషామాషీగా జరగలేదు. దీని వెనుక ముఖ్యమంత్రిగారి కఠోర శ్రమ ఉంది. దీని కొరకు వారు ఒక ప్రణాళికను రూపొందించుకుని, దాని ప్రకారం ముందుకు వెళ్లారు. దీనికి సిఎండి శ్రీ ప్రభాకరరావు గారి తోడ్పాటు కూడా ఉంది. వారిద్దరి కఠోర శ్రమ ఫలితం ఈనాడు తెలంగాణ వెలుగులు విరజిల్లుతున్నది. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతి రోజూ వారు భోజనానికి కూర్చునేముందు ప్రభాకర రావుగారికి ఫోన్ చేసి ఈ రోజు కరెంటు డిమాండ్ ఎంత ఉంది, సప్లై ఎంత, షార్ట్‌ఫాల్ ఎంత, థర్మల్ ప్లాంట్ నుండి ఎంత విద్యుత్తు ఉత్పత్తి జరిగింది, అంటూ డే-టు-డే సమీక్షించిన తరువాతనే వారు భోజనానికి కూర్చునే వారు. 24 గంటల నిరంతర విద్యుత్తు పంపిణీ అనేది ఊరికే రాలేదు. భారతదేశం మొత్తంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ రకంగా విద్యుత్తును నిరంతరాయంగా, 24 గంటల పాటు సప్లై చేయడం లేదు. ఇది మన తెలంగాణ రాష్ట్రం యొక్క ఘనత అని మనవి చేసుకుంటున్నాను.

ఇకపోతే పరిపాలనలో సంస్కరణలు. ప్రజలే కేంద్రంగా అధికారాన్ని వికేంద్రీకరిస్తూ చర్యలు తీసుకోవడం జరిగింది. గ్రామీణ ఆర్థిక పరిస్థితిని పరిపుష్టం గావించడానికి కూడా మన ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. కుల వృత్తుల వారికి మనం సహాయం చేయగలిగితే గ్రామీణ రంగం ఆర్థికంగా పరిపుష్టం అవుతుందని ముఖ్యమంత్రిగారు భావించారు. గాంధీగారు కూడా ఆ విధంగానే ఆలోచన చేశారు. గ్రామాలలో కుల వృత్తుల వారి సంపాదనను పెంచడానికి గొల్ల, కురుమలకు వారి కుల వృత్తులను వారే స్వయంగా చేసుకోడానికి వీలుగా మూడున్నర లక్షల గొల్ల, కురుమల కుటుంబాలకు ఇప్పటికే 75 లక్షల గొర్రెలను సబ్సిడీపై పంచడం జరిగింది. ఆ 75 లక్షల గొర్రెలు నేడు కోటి పది లక్షలకు చేరుకున్నాయి. తద్వారా వారి సంపద రోజురోజుకు పెరుగుతున్నది. తద్వారా గ్రామీణ ఆర్థిక పరిపుష్టి జరుగుతున్నది.

అదే విధంగా మత్స్య కార్మికులకు తెలంగాణలో ఉన్న జలాశయాలలో చేపలను వదిలి, వారికి పంట చేతికి వచ్చిన తరువాత వారి ఆర్థిక పరిస్థితి బ్రహ్మాండంగా మారిపోయింది. అలాగే కల్లు గీత కార్మికుల కొరకు తాటి చెట్లు, ఈత చెట్లను విరివిగా పెంచడం జరుగుతున్నది. దానితోపాటు కల్లు మీద సుంకాన్ని కూడా మాఫీ చేసింది మన ప్రభుత్వం. దాని వల్ల కూడా కల్లు గీత కార్మికులకు ఎంతో ప్రయోజనం చేకూరింది. అదే పద్ధతిలో రజకులు, నాయి బ్రాహ్మణులకు, చేనేత కార్మికులకు అనేక రకాల కార్యక్రమాలను మన ప్రభుత్వం చేపట్టడం జరిగింది. ఈ విధంగా వెనుకబడిన వర్గాల వారు ఆర్థికంగా మెరుగుపడే విధంగా చేసి, తద్వారా గ్రామీణ ఆర్థిక పరిపుష్టిని కలిగించే ప్రయత్నం మన కెసిఆర్‌గారు చేస్తున్నారు. దాని వలన జిడిపి గ్రోత్ రేటు కూడా పెరుగుతుందని గట్టిగా నమ్మే వ్యక్తి మన ముఖ్యమంత్రిగారు.

ఈ విధంగా అన్ని వర్గాల వారు మద్దతు పలికినందున మొన్న జరిగిన ఎన్నికలలలో కెసిఆర్‌గారు ఘనవిజయం సాధించారు. అన్ని వర్గాల ప్రజలు పథకాల ఫలితాలను అనుభవించారు కాబట్టి, వారంతా కెసిఆర్‌గారి వెంట ఉన్నారు. అదే విధంగా రైతుల కొరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అవి తమకు తెలియనివి కావు. తమరి ఆధ్వర్యంలోనే

అవి జరిగాయి. ఇంతకుముందే చెప్పినట్లు రైతాంగానికి 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నాము. దాని వలన ఈ రోజు రైతులంతా చాలా సంతోషంగా ఉన్నారు. మొన్నటి ఎన్నికల సమయంలో ఆంధ్ర ప్రాంతం నుండి నా మిత్రుడు ఒకాయన నాకు ఆర్థికంగా సహాయం చేయడానికి వచ్చాడు. ఆయన అడిగాడు ఇక్కడ పరిస్థితి ఎలా ఉందని. నేను బాగానే ఉందని చెబుతూ, ప్రజలు, రైతులు అంతా కెసిఆర్‌గారి వైపే ఉన్నారని నేను చెప్పాను. అప్పుడు ఆయన అన్నాడు– కెసిఆర్‌గారికి ఓటు వేయడానికి 24 గంటల ఉచిత కరెంటు ఒక్కటి రైతులకి చాలు అని చెప్పాడు. సరిగ్గా అదే జరిగింది.

రైతులకు ప్రాథమికంగా కావలసింది కరెంటు, నీళ్లు, విత్తనాలు. ముఖ్యమంత్రి కెసిఆర్‌గారు వాటిని ఒకటొకటే పరిష్కరించుకుంటూ వెళ్లారు. సాగు నీటి కొరకు చెరువులను బాగు చేసుకున్నాము. ఇంకా కొన్ని చేసుకునేటివి ఉన్నాయి. అలాగే గతంలో నాలుగు లక్షల కెపాసిటీ ఉన్న గోడౌన్లను 17 లక్షల కెపాసిటీకి పెంచుకున్నాము. ఎరువులను, విత్తనాలను అన్‌సీజన్‌లో సేకరించి, సీజన్ వచ్చేసరికి రైతులకు అందజేస్తున్నాము. గతంలో ఎరువుల కొరకు రైతులు క్యూలో చెప్పులు పెట్టి, ఎన్నో కష్టాలుపడిన సంఘటనలు మనం చూశాము. కాని నేడు అటువంటి ఇబ్బందులు లేకుండా, సకాలంలో వారికి ఫ్రీగా ఎరువులు దొరుకుతున్నాయి.

అదే విధంగా సాగు నీరు కొరకు కెసిఆర్‌గారు కంకణం కట్టుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో కృష్ణా, గోదావరి నదీ జలాల్లో మనవాటాను ఉపయోగించుకోవాలని చెప్పి, నేడు పెద్ద ఎత్తున కాళేశ్వరం ప్రాజెక్టుగాని, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం గాని, ఎస్సారెస్పీ పునర్జీవ పథకం ద్వారా గాని లేదా సీతారామ ప్రాజెక్టు పనులు చాలా వేగంగా జరగడంతో పాటు, ఆన్–గోయింగ్ ప్రాజెక్టులను కూడా త్వరగా పూర్తి చేసుకుని, కొత్తగా 12 లక్షల ఎకరాలకు ఇప్పటికే సాగు నీరు అందించారు. దాని ఫలితమే – మహబూబ్‌నగర్ జిల్లాలో చెరువులను నీటితో నింపినందుకు జిల్లాలోని 14 సీట్లకు గాను 13 సీట్లను ప్రజలు కెసిఆర్‌గారికి కట్టబెట్టారు.

ఈ రోజున మనం చూస్తున్నాము – కాళేశ్వరం ప్రాజెక్టు పెద్ద టూరిస్టు కేంద్రంగా మారి, పెద్ద ఎత్తున పర్యాటకులు వచ్చి, ఆ అద్భుత ప్రాజెక్టుని చూసి, మురిసిపోతున్నారు. తండోపతండాలుగా దేశంలోని అన్ని రంగాల ప్రముఖులు వచ్చి, ప్రశంసించి పోతున్నారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో ఇరిగేషన్ రంగానికి రూ.75 వేల కోట్లు ఖర్చు పెట్టింది మన ప్రభుత్వం. కోటి ఎకరాలకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తున్నది. ప్రజలు, రైతులు కూడా ఇవన్నీ గమనిస్తున్నారు.

ఇంతకుముందు శ్రీ కొప్పుల ఈశ్వర్‌గారు చెప్పారు – ఈ ప్రాజెక్టులను ఆపాలని ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. కోర్టుల్లో కేసులు వేశారు. కాని కెసిఆర్‌గారి నిబద్ధత ముందు ఈ కేసులు ఏవీ పనిచెయ్యలేదు. కేసులన్నీ పోయి, పర్యావరణ మరియు ఇతర కేంద్ర ప్రభుత్వ అనుమతులు మంజూరయ్యాయి. పనులు బ్రహ్మాండంగా జరుగుతున్నాయి. ఆ భగవంతుడు కెసిఆర్‌గారి వైపున ఉన్నాడు. కరెంటు, నీళ్లు, ఎరువులు ఇవి కాకుండా, పెట్టుబడి కొరకు రైతులు కష్టపడుతున్నారని ముఖ్యమంత్రిగారు గుర్తించి, రైతుబంధు పథకం ప్రవేశపెట్టారు. ఎకరానికి నాలుగువేల రూపాయలు, రెండు పంటలకు కలిపి ఎనిమిది వేల రూపాయల పథకాన్ని తమరి ఆధ్వర్యంలో బ్రహ్మాండంగా అమలుజరిగింది. ఆ విధంగా పది వేల కోట్ల రూపాయలను రైతులకు సహాయం చేసుకోవడం జరిగింది అధ్యక్షా. ఈ పథకం మొత్తం దేశానికే ఆదర్శంగా నిలిచింది. దీనిని పశ్చిమ బెంగాల్‌లో అమలు చేస్తున్నారు. ఒరిస్సాలో అమలు చేస్తామంటున్నారు. ఏకంగా మోదీగారు కూడా దీనిని దేశ వ్యాప్తంగా అమలు చేయాలని ఆలోచన చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాబట్టి ఇది రైతులను ఆదుకునే ఒక గొప్ప కార్యక్రమం. అన్నాహజారే గారు కూడా నిన్న పొగిడి వెళ్లారు. తప్పదు. అందరూ పొగడాల్సిందే. అందరూ అనుసరించాల్సిందే.

మరొకటి రైతు బీమా పథకం. ఎటువంటి పరిస్థితుల్లో అయినా రైతు మరణించినట్లయితే, అతని కుటుంబం వీధిన పడకుండా, కష్టాలపాలు కాకుండా, ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు మన కెసిఆర్‌గారు. ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి, మరణించిన రైతు కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు వచ్చే విధంగా చేసింది. ఇది కూడా తమరి చేతుల మీదగానే జరిగింది. ఈ బీమా పథకం ఇప్పటికి 5670 మంది రైతులకు ఆర్థిక ప్రయోజనం కల్పించింది.

అలాగే రైతుబంధు పథకం దాదాపు 50 లక్షల మంది రైతులకు లబ్ది చేకూర్చింది. రైతు బీమా పథకం ప్రారంభించిన రోజున LIC ఛైర్మన్‌గారు హాజరయ్యారు. తమరితోపాటు నేను కూడా HICCలో జరిగిన ఆ కార్యక్రమంలో ఉన్నాను. ఆ సందర్భంగా ప్రసంగిస్తూ LIC ఛైర్మన్‌గారు చెప్పారు– నేను కూడా రైతు బిడ్డనే. రైతు గురించి ఇంతగా తపన పడి, మానవీయ కోణంలో ఆలోచించే రాజకీయ నాయుడిని నేను ఈ దేశంలో ఎక్కడా చూడలేదు, ఈ రోజున కెసిఆర్‌గారిని చూస్తున్నాను అని చెప్పారు.

అలాగే భూ రికార్డుల ప్రక్షాళన. ఇది చేద్దామా అని ముఖ్యమంత్రిగారు చెప్పినప్పుడు మనందరం కూడా భయపడ్డాము. తేనె తుట్టెను కదిపినట్లవుతుందేమో, ముందు ముందు ఎన్నికలు కూడా ఉన్నాయి, వద్దు సార్ అని కెసిఆర్‌గారికి చెప్పాము. కాని వారు వినలేదు. రైతు ఇంకా ఇలా బాధలు పడుతూ ఉండాలా? తండ్రి చనిపోతే భూమి కొడుకు పేరు మీదకు రాదు. తెల్ల కాగితం మీద రాసుకుని, భూమి కొనుక్కుంటాడు. రికార్డుల్లోకి ఎక్కాలంటే రైతు విఆర్వోల చుట్టూ తిరగాలి. రైతుకి ఇదే పనా? తప్పకుండా దీన్ని మార్చాలి అని పట్టుబట్టి ఈ కార్యక్రమాన్ని చేపట్టి, 90 శాతం విజయం సాధించాము. రైతులంతా చాలా ఊరట పొందారు. మిగిలిన 10 శాతం పని కూడా త్వరలోనే పూర్తవుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ విధంగా రైతులకు పాస్‌బుక్కులను ఇవ్వడం వలన, రైతులు ఎక్కడికి వెళ్లవలసిన అవసరం లేకుండాపోయింది. రైతు దర్జాగా ఇంట్లోనే కూర్చున్నాడు. గత 50 సంవత్సరాలలో ఏ నాయకుడు కూడా ఇటువంటి కార్యక్రమం చేపట్టలేదు. ఒక్క కెసిఆర్‌గారే ఇందుకు పూనుకుని, పూర్తి చేశారు.

12.00 మ. ఇవన్నీ రైతులు గమనిస్తున్నారు. ప్రాజెక్టులు రావాలంటే మళ్లీ కె.సి.ఆర్. రావాలని ప్రజలు అనుకున్నారు. రైతులంతా కె.సి.ఆర్.వైపే ఉన్నారు. కె.సి.ఆర్. గారిలాగా ఎవరూ ఆలోచించరు. మన రాష్ట్రంలోని పేదలకు, రైతులకు సహాయం చేయాలంటే, డబ్బులు కావాలి. డబ్బులు కావాలంటే, రాష్ట్ర ఆదాయం పెరగాలి. పన్నులు వేయకుండా, ప్రజలకు భారం కాకుండా రాష్ట్ర ఆదాయం పెరగాలంటే, ఏమి చేయాలని ఆలోచించి ఇన్ అండ్ అరౌండ్ హైదరాబాదులో బిజినెస్ పెరగడం వలన, పరిశ్రమలు రావడం వలన, ఐ.టి. కంపెనీలు రావడం వలన మన రాష్ట్ర ఆదాయం పెరుగుతుంది. అందుకు ఏమి చేయాలని ఆలోచించారు. ఈ విధంగా ఆదాయం పెంచుకోవాలంటే లా అండ్ ఆర్డర్ పటిష్టంగా ఉండాలి. దేశంలో ఎక్కడా లేని విధంగా లా అండ్ ఆర్డర్‌ను మన రాష్ట్రంలో కె.సి.ఆర్. గారు కట్టుదిట్టంగా అమలు చేశారు.

అదే విధంగా, విద్యుత్తు ఉండడం వలన పరిశ్రమల ఏర్పాటు జరుగుతుంది. ఉత్పత్తి పెరుగుతుంది. కె.టి.ఆర్. గారు పరిశ్రమలు మరియు ఐ.టి. శాఖలను నిర్వహించారు. బ్రహ్మాండంగా ఏడు పెద్ద పరిశ్రమలను మన రాష్ట్రానికి తీసుకువచ్చారు. ఈ విధంగా అన్ని పరిశ్రమలు రావడం వలన మన రాష్ట్ర ఆదాయం పెరిగి 17.17 శాతం వృద్ధి రేటు కలిగి ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. సంపదను సృష్టించడమే కె.సి.ఆర్. గారి లక్ష్యం. సృష్టించిన సంపదను పేద ప్రజలకు, రైతులకు పంచడమే ఆయన ధ్యేయం. గత నాలుగున్నర సంవత్సరాలుగా అన్ని వర్గాల ప్రజలకు జనరంజక పాలన కె.సి.ఆర్. గారు అందించారు. అనేక సంక్షేమ కార్యక్రమాల యొక్క ఫలాలను ప్రజలు అనుభవించారు. యాభై సంవత్సరాలుగా ఈ రాష్ట్ర ప్రజలను పట్టి పీడిస్తున్న అనేక సమస్యలు ఒక్కొక్కటిగా దూరం అవుతున్నాయి. కాబట్టే, ఎవరెన్ని కుట్రలు పన్నినా, ఎవరెన్ని మాటలు తిట్టినా, అన్ని రాజకీయ పార్టీలు కలిసి కూటమిగా ఒక్కటై కె.సి.ఆర్.ను దించేయాలని ప్రయత్నాలు చేసినా, కొన్ని వార్తా పత్రికలు ఎన్ని రాతలు రాసుకున్నా, చివరికి చంద్రబాబునాయుడు తెలంగాణ రాష్ట్రానికి వచ్చి నీచ రాజకీయాలు చేసినా, వందల కోట్ల రూపాయలు ఇచ్చి తప్పుడు ప్రచారాలు చేసినా, ప్రజలను తికమక పెట్టాలని చూసినా, ప్రజలు తికమక పడకుండా వారిని నమ్మకుండా కె.సి.ఆర్. కారు గుర్తుకు ఓట్లు వేశారు. 119 సీట్లలో 88 సీట్లతో కె.సి.ఆర్.ను గెలిపించుకున్నారు. అయినప్పటికీ ఓట్లు వేసిన ప్రజలను అవమాన పరచే విధంగా ఇ.వి.యమ్‌లు టాంపరింగ్ జరిగాయని ప్రతిపక్షాలు మాట్లాడుతున్నారు. ఇప్పటినుంచైనా ప్రతిపక్ష పార్టీలు నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని వారిని నేను కోరుకుంటున్నాను.

ఈ దేశాన్ని 70 సంవత్సరాలుగా కాంగ్రెస్ మరియు బి.జె.పి. పార్టీలు పరిపాలించాయి. కానీ, ఆశించినంత మార్పు రాలేదు. దేశ రాజకీయ వ్యవస్థలో గుణాత్మకమైన మార్పు ద్వారా ప్రజలకు మేలు జరగాలని కె.సి.ఆర్ గారు భావించి నాన్ కాంగ్రెస్, నాన్ బి.జె.పి. రాజకీయ వ్యవస్థ ఒకటి కావాలని అభిప్రాయ పడుతున్నారు. అందులో భాగంగానే వారు అనేక రాష్ట్రాలు పర్యటించారు. నేను కూడా అందులో భాగస్వామ్యం వహించాను. దేశంలోని రాజకీయ వ్యవస్థ ఏవిధంగా ఉండాలనే అంశాలు వారికి వివరించినప్పుడు సదరు రాష్ట్రాల అధినేతలు విస్మయం చెందారు. కొత్త రాష్ట్రమైనప్పటికీ మిషన్ భగీరథ, రైతుబంధు, రైతు బీమా కార్యక్రమాలను చేపట్టారు. నవీన్ పట్నాయక్ గారు, మమతా బెనర్జీ గారు, నరేంద్ర మోదీ గారు కూడా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలని అనుకుంటున్నారు. జాతీయ పత్రికలన్నీ కె.సి.ఆర్. గారిని రోల్ మాడల్ అని అంటున్నాయి. అన్ని రాజకీయ పక్షాలు కె.సి.ఆర్. గారు ప్రవేశ పెట్టిన అభివృద్ధి పథకాలను అనుసరిస్తున్నాయి. రాబోయే రోజుల్లో కె.సి.ఆర్. గారి నాయకత్వ గుణాలను అనుసరించాల్సి వస్తుందని మనవి చేస్తున్నాను. ఈ దేశానికి కె.సి.ఆర్. గారు ప్రధానమంత్రి అయ్యే అవసరం ఉన్నదని తెలియజేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు కె.సి.ఆర్. గారు చేసిన పనులు మరియు భవిష్యత్తులో చేయబోయే పనులన్నింటినీ గవర్నరుగారు తమ ప్రసంగంలో ప్రసంగించారు. తెలంగాణ ప్రభుత్వ దృక్పథాన్ని అద్దం పట్టే విధంగా గవర్నరు గారు ప్రసంగించారు. అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, శ్రీ కొప్పుల ఈశ్వర్ గారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి (భూపాలపల్లి):- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రెండవ సారి ఏర్పాటు చేసుకున్న శాసనసభలో గవర్నరుగారి ప్రసంగంపై మాట్లాడడానికి అనుమతి ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మొదటి శాసనసభకు సమయం మే నెల వరకు ఉన్నప్పటికీ, ఎటువంటి కారణం లేకుండా శాసనసభను రద్దు చేయడం వలన, మూడు నెలలు ఆపద్ధర్మ ప్రభుత్వం ఎటువంటి నిర్ణయాలు తీసుకోలేకపోయింది. ఎన్నికల కోడ్ అమలులో ఉండడం వలన ప్రభుత్వ పరంగా నిర్ణయాలు తీసుకోడానికి అవకాశం లేకపోయింది. ఆ రోజు సభ నిర్వహణలో లేదు. కాబట్టి, ప్రభుత్వం శాసనసభను రద్దు చేయడానికి గల కారణం చెప్పలేకపోయింది. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంలో పూర్తి మ్యాన్‌డేట్‌తో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొన్ని పార్టీలు అక్కడి ప్రభుత్వాన్ని అస్థిర చేసే ప్రయత్నాలు చేసినందుకు ఇక్కడి తెలంగాణ ప్రభుత్వాన్ని రద్దు చేశారా? ప్రభుత్వం రద్దు కావడం వలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన కొంత కుంటుపడింది. ఎన్నికల ఫలితాలు వచ్చి దాదాపు 40 రోజులు గడిచిపోయినప్పటికీ, ఈనాటి వరకు పూర్తి స్థాయి క్యాబినెట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసుకోలేకపోయింది. 88మంది శాసన సభ్యులు గెలిచిన తరువాత, ఇద్దరు ఇండిపెండెంట్ సభ్యులు ప్రభుత్వంలో కలిసిన తరువాత కూడా కేవలం ముఖ్యమంత్రి, శాంతి భద్రతల మంత్రి తప్ప పూర్తి స్థాయిలో మంత్రి వర్గాన్ని ఎందుకు ఏర్పాటు చేసుకోలేకపోయారు? అది మా ఇష్టం అని పాలక పక్షం చెప్పవచ్చు. కానీ, రాజ్యాంగం ప్రకారం, ప్రభుత్వం అనేది సమిష్టినిర్ణయంగా ఉండాలని, ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలని చట్టం చెబుతున్నది.

12.10 మ. ఇప్పటికైనా ప్రభుత్వం పూర్తి స్థాయిలో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేస్తే మంచిదని మేము, ప్రజలు భావిస్తున్నాము. రాష్ట్రంలో శాసనసభ సమావేశాల తర్వాత గ్రామపంచాయితీ ఎన్నికలైన నెల రోజుల తర్వాత పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ రాబోతున్నందున రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుంది. అనంతరం మరి కొద్ది మాసాలకే జిల్లాపరిషత్, మున్సిపాలిటీలకు ఎన్నికలు వచ్చే అవకాశం ఉన్నందున అప్పుడు కూడా ఎన్నికల కోడ్ అమలయ్యే అవకాశం ఉన్నది. దీని వల్ల ప్రభుత్వం పని చేయడానికి అవకాశం ఉండదు కాబట్టి మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసి, కనీసం నెల రోజుల్లోనైనా వ్యవస్థను చక్కబెట్టే ప్రయత్నం చేస్తే బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

జనవరి19వ తారీఖునాడు జరిగిన గవర్నర్ ప్రసంగం మొత్తం కూడా గతంలో ఉన్న ప్రసంగం మాదిరిగా, ఎన్నికల్లో కేసీఆర్‌గారు ఏ అంశాలనైతే చెప్పారో దాదాపు అవే అంశాలు ఉన్నాయి తప్ప ఏ అంశం కూడా నిర్దిష్టంగా గవర్నర్ గారు తమ ప్రసంగంలో చెప్పలేకపోయారని నేను భావిస్తున్నాను. ప్రభుత్వం సంక్షేమ పథకాల గురించి చాలా అద్భుతంగా చెప్పింది. మా ప్రభుత్వం 5 సంవత్సరాలు ఎన్నో ప్రయత్నాలు చేసి పురోగతి సాధించుకున్నామనే మాటలు గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి రెండవసారి కేసీఆర్‌గారి నేతృత్వంలో టి.ఆర్.ఎస్. పార్టీ అధికారంలోకి వచ్చింది. గవర్నర్‌గారి ప్రసంగంలో ఈ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రధానంగా రైతులు, రైతు సంక్షేమమేని చెప్పడం జరిగింది. ఎన్నికల్లో గెలవటానికి, మొదటిసారి ఎన్నికల సమయంలో రైతులకు రుణమాఫీ చేస్తాము మాకు ఒక అవకాశం ఇవ్వమని రైతులను కోరినప్పుడు రైతులు ఆనాడు ముందుకు వచ్చి ఈ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొని వస్తే, కేవలం వాయిదా పద్ధతుల్లో రైతుల రుణమాఫీ చేయడం వల్ల రైతు రుణమాఫీ ఏకకాలంలో జరగలేదు. దాన్ని వల్ల రైతులకు అందాల్సిన రుణాలు సకాలంలో బ్యాంకర్ల నుంచి అందలేదు. సాక్ష్యాత్తు వ్యవసాయశాఖ మంత్రిగా మీరు (గౌరవ సభాపతి నుద్దేశించి), ఆర్థిక మంత్రి గారు బ్యాంకు అధికారులతో సమావేశమైనప్పుడు చాలా సందర్భాల్లో సమస్యలు వచ్చినట్లు మేము పత్రికల్లో చూడడం జరిగింది. మా ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే మేము రైతులందరికి లక్షరూపాయలు రుణమాఫీ చేస్తామని ఇటీవల జరిగిన ఎన్నికల ప్రచారంలో టీఆర్ఎస్ పార్టీ హామీ ఇచ్చింది. నిన్న గవర్నర్‌గారి ప్రసంగంలో కూడా ఆ విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. ఎప్పుడు రైతుల రుణాలను మాఫీ చేస్తారు? గతంలో మాఫీ చేసినట్లుగా వాయిదా పద్ధతుల్లో చేస్తారా లేక రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఒకేసారి ఏకమొత్తంలో మాఫీ చేస్తారా చెప్పాల్సిన అవసరం ఉందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రధానమైన పథకం రైతుబంధు పథకం. వ్యవసాయం చేసుకుంటూ ఉన్న రైతులందరికి కూడా నేరుగా ప్రోత్సహాకాన్ని ఇచ్చే పథకం రైతుబంధు పథకం. ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాళన చేసి రైతులకు పాసుపుస్తకాలను జారీచేస్తున్నది. కొంత మంది రైతులకు పాసుపుస్తకాలు వచ్చినప్పటికీ, ఇంకా కొంత మందికి పాసుపుస్తకాలు రావల్సి ఉన్నది. *** 94 శాతం మంది రైతులకు పాసుపుస్తకాలు వచ్చినట్టుగా చెప్పారు. కానీ, వాస్తవానికి అది సత్యదూరంగా ఉన్నదని నేను భావిస్తున్నాను. నేను ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి భూపాలపల్లి నియోజకవర్గంలో ఇటీవల జరిగిన ఎన్నికల ప్రచారంలో గ్రామాలలో తిరిగినప్పుడు ఇంకా 30, 40 శాతం మంది రైతులకు పాసుపుస్తకాలు అందాల్సి ఉన్నట్లుగా మా దృష్టికి వచ్చింది. రైతులకు సంబంధించినటువంటి.....

శ్రీ కె.చంద్రశేఖర రావు:– మిత్రులు చాలా సీనియర్ శాసనసభ్యులు. వారు మాట్లాడుతూ, *** అని అన్నారు. అది రికార్డుల్లో ఉంచవద్దు మంచిది కాదు. మీ గవర్నర్‌గారు కాదు, మన గవర్నర్‌గారు అనాలి. కాంగ్రెస్ పార్టీకి ఒక గవర్నరు, టిఆర్ఎస్ పార్టీకి ఒక గవర్నరు ఉండరు.

శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి:– అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయంతో నేను ఏకీభవిస్తున్నాను. గవర్నర్‌గారి ప్రసంగంలో వారు మాట్లాడుతూ తెలంగాణ గవర్నమెంట్ అని అనాలి. గవర్నర్ గారు మాట్లాడుతూ చెప్పిన విషయాన్ని నేను ఉటంకిస్తున్నాను. అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగింది. కేంద్రం నుంచి ఆమోదం రావడం కోసం టి.ఆర్.ఎస్. పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. ఇందులో తెలంగాణ ప్రభుత్వం అనాల్సింది టి.ఆర్.ఎస్. ప్రభుత్వం అన్నారు. గవర్నర్‌గారి ప్రసంగంలో మీరు చూడండి. చివరగా ఉన్న ముస్లిం రిజర్వేషన్ల విషయంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. నేను మాట్లాడిన పదం తప్పు అయినా, గవర్నర్ గారి ప్రసంగంలో టి.ఆర్.ఎస్. ప్రభుత్వమని ఉన్నది. దానిని కూడా మీరు రికార్డు సరి చేస్తే బాగుంటుంది.

శ్రీ కె.చంద్రశేఖర రావు:– తెలంగాణలో ప్రస్తుతం ఏ ప్రభుత్వం ఉన్నదండీ, టిఆర్ఎస్ ప్రభుత్వమే ఉన్నది. అందులో అబ్జక్షన్ ఎందుకండీ? నాకు అర్థం కాదు. అంత ఆత్మవంచన మనకు ఎందుకు? ఏ పార్టీ అధికారంలో ఉంటే

*** రికార్డుల నుండి తొలగించబడినది.

ఆ పార్టీ గవర్నమెంట్ అనే ఉంటుంది. పబ్లిక్ ఓటు వేసింది కూడా టిఆర్ఎస్ మేనిఫెస్టోకే కదా. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఎక్కడ నుంచి వస్తాయి? పార్టీల నుంచే ప్రభుత్వాలు వస్తాయి.

అంత అసహనం ఎందుకండీ? టిఆర్ఎస్ అనగానే మీరు భరించలేకపోతున్నారా? ఇక్కడ ఉన్నది టిఆర్ఎస్ ప్రభుత్వమే. రేపు పోరాటం చేసేది కూడా టిఆర్ఎస్ ప్రభుత్వమే. అందులో ఎటువంటి తప్పులేదు. అదే విధంగా రాస్తాము. ముందు కూడా రాస్తాము. ప్రజాస్వామ్యంలో రాయకపోతే తప్పు. రాస్తేనే కరెక్టు.

శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పిన అంశాన్ని నేను వ్యతిరేకించడంలేదు కానీ, మై గవర్నమెంట్ అంటారు. టిఆర్ఎస్ గవర్నమెంట్ అని వారు చెప్పారు. కాబట్టి నేను ఆ విషయంలోకి వెళ్లను. భూ రికార్డుల ప్రక్షాళన విషయంలో రైతులు మనస్థాపానికి గురవుతున్నారు. వారు అనేక సందర్భాల్లో వి.ఆర్.ఓ., ఎం.ఆర్.ఓ.ల చుట్టూ తిరుగుతున్నప్పటికి కూడా ఇప్పటికీ చాలా మందికి పాసు పుస్తకాలు అందలేదు. ఆ విషయంలో ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉన్నది. ప్రతి గ్రామంలో సమయం తీసుకుని ఎవరికైతే ఇంకా పాసుపుస్తకాలు అందలేదో వాటి విషయంలో ప్రభుత్వం తరఫున రైతులతో సమావేశం ఏర్పాటు చేయాలి. రెవెన్యూ అధికారులు రైతులను ఇబ్బందులకు గురిచేశారు. ప్రభుత్వం పెద్దమనసుతో ఈ కార్యక్రమాలను అమలు చేయాలనుకున్నా రెవెన్యూ అధికారులకు ఇది ఒక ఆదాయవనరుగా అయిందనే మాట చెప్పక తప్పదు. ఇప్పటికైనా దీన్ని సవరించి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి.

రైతులకు గిట్టుబాటు ధరను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. కేంద్రప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించిన తర్వాత గిట్టుబాటు ధరను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కలిసి చేయాల్సి ఉంటుంది. గతంలో మక్కలకు రూ. 1425 ధరను కేంద్రప్రభుత్వం నిర్ణయిస్తే ఆ ధరకు అమ్ముకోలేక చాలా మంది రైతులు నెలలు కొద్ది మార్కెట్ యార్డుల్లో పడికాపులు కాసినటువంటి పరిస్థితిని కూడా చూశాము. గత ఎన్నికల్లో మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. గవర్నర్‌గారి ప్రసంగంలో ఆ అంశంపై మాట్లాడలేదు కాబట్టి ఇప్పటికైనా గిట్టుబాటు ధరను కల్పించే విషయంలో మక్కలు మరియు మిగతా కమర్షియల్ క్రాప్స్ విషయంలో ఆలోచన చేయాలి. వరంగల్ జిల్లాలో బాగా మిర్చీ పండించిన రైతులు గిట్టుబాటు ధర లేక అతి తక్కువ ధరకు అమ్ముకోవడమే కాకుండా అనేకమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆ విషయంలో కూడా ముఖ్యమంత్రిగారి ప్రసంగం ద్వారా సమాధానం రావాలని కోరుకుంటున్నాను.

ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు చెల్లించాల్సిన నష్ట పరిహారాలు చెల్లించకుండా రెవెన్యూ అధికారుల వద్ద ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ విషయంలో కూడా ప్రభుత్వం పెద్ద మనసుతో ముందుకు రావాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

12.20 మ. ఈరోజు ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్ద ఎత్తున పనిచేస్తోంది. కే. సి.ఆర్. గారు రెండవసారి ముఖ్యమంత్రి అయిన తరువాత ఫుడ్ ప్రాసెసింగ్ విషయంలో ముందుకు వచ్చి, రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పారు. మరి ఆ ఫుడ్ ప్రాసెసింగ్ విషయంలో రైతులను భాగస్వాములను చేసి, మహిళా సంఘాలకు కూడా రాబోయే బడ్జెట్‌లో నిధులు ఏర్పాటు చేస్తారా అని తెలియజేయ వలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలించిన గత ప్రభుత్వాలుగాని, గత పాలకులుగాని ఏమి చేయలేదని అంటున్నారు. ఆనాడు యుపిఏ హయాంలో కాంగ్రెస్ పార్టీలో మన్మోహన్‌సింగ్ గారి ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులందరికీ ఏకకాలంలో రుణాలను మాఫీ చేయడం జరిగింది. అలాగే సకాలంలో రుణాలను చెల్లించిన రైతులకు రూ.5000/-ల ప్రోత్సాహం కూడా కల్పించడం జరిగింది. రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విషయంలో కూడా ఆనాటి ప్రభుత్వం ప్రయత్నాలు చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. 2014 సంవత్సరంలో వ్యవసాయ కార్యకలాపాలను ప్రోత్సహించేందుకుగాను బ్యాంకు ఖాతాలు

కలిగిన ప్రతి రైతుకు ప్రోత్సాహకంగా రూ.10,000/-లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టడం జరిగింది. కానీ ఆరోజు గౌరవ ముఖ్యమంత్రి చెప్పిన మాటలను నమ్మి ప్రజలు వారికి అవకాశమిచ్చారు. కాబట్టి ఇప్పటికైనా రైతులకు ఏకకాలంలోనే రుణాలను మాఫీ చేస్తే వారికి మేలు జరుగుతుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

టి.ఆర్.ఎస్. ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రధానమైన కారణం రైతులకు మేలు చేయడం. అలాగే పేదవాడికి ఒక సొంత ఇల్లు ఉండటమనేది ఒక కల. అనాడు సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నప్పుడు, ఆ చిన్న ఇళ్లల్లో పేదవారు ఎలా ఉంటారని ఆలోచించి, మా టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే డబుల్ బెడ్రూమ్ ఇళ్లు నిర్మించి ఇస్తామని వాగ్దానం చేశారు. ఆ డబుల్ బెడ్రూమ్ ఇళ్లకు ప్రజలు ఆశపడి, ఆనాడు కే.సి.ఆర్. గారి నాయకత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారు. ఈరోజు దాదాపు 2,79,000 ఇళ్లు ప్రభుత్వం ఇస్తున్నట్లుగా గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. నేను భూపాలపల్లి నియోజకవర్గానికి శాసన సభ్యుడిగా గెలిచిన తరువాత హౌజింగ్ విషయంలో అధికారులతో మాట్లాడినప్పుడు, దాదాపుగా 500 ఇళ్లు పూర్తయినట్లు చెప్పారు. అక్కడ ఒక్కొక్క ఇంటికి రూ. 40,000/-లు ఖర్చు పెడితే ఇళ్లు పూర్తయితాయని నేను చెబితే పేమెంట్స్ లేవని చెబుతున్నారు. శాంక్షన్ అయిన ఇళ్లు బేస్‌మెంట్ స్థాయిలో కొన్ని, రెంటల్ స్థాయిలో కొన్ని నిర్మాణ పనులు జరిగి ఆగిపోయాయి. కాబట్టి సొంత ఇల్లు ఉండాలనే పేదవాడి కల సాకారం చేయాలంటే ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇళ్ల విషయంలో ఉదారంగా ముందుకు వచ్చి చర్యలు చేపట్టాలి.

గతంలో ప్రమాదవశాత్తు ఇల్లు మంటల్లో కాలిపోయినా, బాగా వర్షాలు పడి కూలిపోయినా ఆరోజు కలెక్టర్ గారి దగ్గరకు వెళ్లి, ఐఏవై పథకం క్రింద ఇల్లు శాంక్షన్ చేయించే అవకాశం ఉండేది. ఈరోజు ఇల్లు కాలిపోయినా, కూలిపోయినా ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందక బాధితులు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఆ ఇళ్లవిషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

అంతముందు టిఆర్ఎస్ ప్రభుత్వం వయో వృద్ధుల ఆసరా పింఛన్ విషయంలో రూ.1,000/- ఇస్తున్న దానికి, మా ఎన్నికల మ్యానిఫెస్టోలో వారి వయో పరిమితిని సడలించి, 57 సంవత్సరాలు నిండిన వారికి రూ.2,000/- ఇస్తామని చెబితే, గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా వారి మ్యానిఫెస్టోలో 57 సంవత్సరాలు నిండిన వారికి రూ.2,016/- ఇస్తామని చెప్పారు. కానీ ఈరోజు గవర్నర్ గారి ప్రసంగంలో పింఛన్‌లను పెంచుతున్నట్లుగా చెప్పారు. కానీ ఎప్పటి నుండి అమలు చేస్తారనే విషయం చెప్పవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే ఈ రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే, మాకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని, మాకు ఉపాధి దొరుకుతుందని నమ్మి, గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన మాటలను గౌరవించి, టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం జరిగింది. మేము రూ.3,000/- నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పినప్పుడు, ఎట్లా ఇస్తారు? దీనికి శాంక్షనో ఏముందని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రశ్నించారు. తరువాత వారు పెద్ద మనసుతో ముందుకు వచ్చి రూ.3,016/- ఇస్తామని చెప్పడం జరిగింది. ఆ విషయం గురించి గవర్నర్ గారి ప్రసంగంలో ప్రస్తావించడం జరిగింది. అయితే ఈ నిరుద్యోగ భృతికి సంబంధించి విధివిధానాలు ఎప్పటిలోగా ప్రకటిస్తారు? సమాధానం చెప్పవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో పదవీ విరమణ 58 సంవత్సరాలు ఉంటే, 61 సంవత్సరాలకు పెంచుతామని వారు మొన్న ఎన్నికలలో చెప్పడం జరిగింది. అయితే ఆ విషయం గురించి గవర్నర్ గారి ప్రసంగంలో ప్రస్తావించలేదు. ఈరోజు చాలా మంది ప్రభుత్వ ఉద్యోగులు వారి వయో పరిమితి మూడు సంవత్సరాలు పెంచుతారనే ఆశాభావంతో వారు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించారు. ఆ విషయం గురించి కూడా తెలుపవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగేమైనారిటీలకు సంబంధించి 12 శాతం రిజర్వేషన్ విషయంలో అన్ని వర్గాలు వస్తాయి కాబట్టి ఆ విషయం గురించి తెలియజేయాలని కోరుతున్నాను. ఆరోగ్య రంగం విషయంలో గత ఎన్నికలలో ప్రతి నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రులు నిర్మిస్తామన్నారు. నా నియోజకవర్గమైన భూపాలపల్లిలో 100 పడకల ఆసుపత్రి కట్టడం జరిగింది. నా నియోజకవర్గంలోనే కాదు, అన్ని నియోజకవర్గాలలో కూడా కట్టించి ఉంటారు. అయితే ఆ ఆసుపత్రికి కావలసిన డాక్టర్లు, మౌలిక వసతులు గురించి గౌరవ ముఖ్యమంత్రిగారు వివరించవలసిందిగా మీద్వారా కోరుతున్నాను. ఎందుకంటే భవనాలు నిర్మించడమే కాకుండా అవి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉంటే బాగుంటుంది.

అదే విధంగా ఆనాడు స్వర్గీయ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఎంతోమంది పేదలకు ఒక సంజీవనిలాగా పనిచేస్తుంది. కానీ అందులో కొన్ని వ్యాధులను తొలగించడం వల్ల కొన్ని ఆసుపత్రి యాజమాన్యాలు రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద వైద్యం చేయలేమని చెబుతున్నాయి. కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ పథకం అమలు గురించి తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

గతంలో ప్రతి గ్రామంలో '104' సర్వీసు ద్వారా బిపి, షుగర్‌లాంటి వ్యాధిగ్రస్తులకు ప్రతి నెల మందులు ఇచ్చేది. ఈ మధ్యకాలంలో గ్రామాలకు ఆ వాహనాలు సరిగా రావడం లేదని, వాటికి డీజిల్ కూడా పోయలేనటువంటి పరిస్థితి ఉందని, అక్కడి వారితో నేను మాట్లాడినప్పుడు తెలిసింది. దాని విషయం గురించి కూడా వివరించాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా దృష్టి లోపంతో బాధపడే ప్రతి పేదవాడికి కంటి పరీక్షలు నమకూర్చడం కోసం ప్రభుత్వం కంటి వెలుగు పథకం ప్రారంభించింది. దురదృష్టవశాత్తు వరంగల్ జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమంలో కొంతమంది కన్ను పోగొట్టుకోవడం జరిగింది. కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారు పెద్ద మనసుతో వారిని ఆదుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

నిన్ననే మా పార్టీకి సంబంధించిన గిరిజన శాసన సభ్యులందరూ కలిసి పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులను, పట్టా పాసుబుక్‌లు కలిగి ఉన్న గిరిజనులను అక్కడ విధులు నిర్వర్తిస్తున్న అటవీ అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని, వారి మీద కేసులు పెడుతున్నారని గౌరవ ముఖ్యమంత్రి గారికి చెప్పడం జరిగింది. కాబట్టి ఆ విషయం గురించి ప్రభుత్వం ముందుకు వచ్చి, తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఆరోజు మన్మోహన్‌సింగ్ గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు అటవీ హక్కుల చట్టాన్ని తీసుకువచ్చి, మనదేశంలో ఉన్న గిరిజనులను ఆదుకునే విధంగా కార్యక్రమాలు చేపట్టారు. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం గిరిజనులకు బాసటగా ఉండవలసిన అవసరం ఉందని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆనాడు మొదటిసారి గౌరవ ముఖ్యమంత్రి గారు మా నియోజకవర్గానికి వచ్చినప్పుడు ఎన్నికల ప్రసంగంలో అనేక హామీలు ఇచ్చారు. ఇంకా చాలా హామీలు అమలు కావలసి ఉన్నవి. కాబట్టి సింగరేణి కార్మికుల విషయం గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు వారి ప్రసంగంలో వివరించాలని కోరుతున్నాను.

ఈరోజు గవర్నర్ గారి ప్రసంగం గతంలో చెప్పిన పద్ధతులలోనే ఉంది. రెండవసారి వారి ప్రసంగంలో చాలా విషయాల గురించి స్పష్టంగా చెప్పలేదు. కాబట్టి తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారు పూర్తి సమాచారాన్ని ఇవ్వవలసిందగా కోరుతున్నాను. ఎందుకంటే మేము ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎన్నో అంశాలు చెప్పినా, టిఆర్ఎస్ పార్టీ తరపున గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన అంశాలనే ప్రజలు విశ్వసించి, అధికారంలోకి తీసుకొచ్చారు. కాబట్టి వారు ఈ రాష్ట్రంలో ఉన్న మొత్తం తెలంగాణ సమాజానికి ఒక నిర్దిష్టంగా సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను. మళ్లీ ఎన్నికల మీద ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి ప్రజలు ఆశించిన ఆశయాలకు అనుగుణంగా పరిపాలనను చక్కబెట్టే ప్రయత్నం చేయాలని మీద్వారా ప్రభుత్వానికి సూచన చేస్తూ, నాకు ఈ అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

12.30 మ.

(JANAB AHMED BIN ABDULLAH BALALA) جناب احمد بن عبداللہ بلالہ: اسپیکر صاحب! گورنر صاحب کے خطبہ پر ان کا شکریہ ادا کرنے سے پہلے میں اس ایوان کے ذریعہ تلنگانہ کی عوام کا شکریہ ادا کرنا چاہوں گا جنہوں نے ٹی آر ایس اور ایم آئی ایم کا ساتھ دیتے ہوئے انہیں بھاری اکثریت سے کامیابی دلائی۔ میں ساتھ ہی ساتھ اس لئے بھی شکریہ ادا کرتا ہوں کیونکہ ایم آئی ایم نے جو فیصلہ کیا کہ ٹی آر ایس اور ایم آئی ایم ایک دوسرے کی تائید کرتے ہوئے انتخابات میں حصہ لیں گے تو تلنگانہ کی عوام نے اس فیصلہ کا خیر مقدم کرتے ہوئے یہاں پر تلنگانہ میں ٹی آر ایس کو بھاری اکثریت سے کامیابی دلاتے ہوئے اپنے اعتماد کو ظاہر کیا۔ آپ ہندوستان میں کہیں کے بھی انتخابات کو دیکھ لیجئے، یہاں پر ہمارے پاس اس ریاست میں جو انتخابات ہوئے، پورے انتخابات کے دوران ایک بھی ناخوشگوار واقعہ پیش نہیں آیا۔ تو یہ ایک مثال ہے کہ یہاں پر اتنے اچھے انداز میں انتخابات منعقد کرائے گئے۔

ساتھی ساتھ افسوس کی بھی ایک بات ہے کہ ان انتخابات سے پہلے انتہائی گندی قسم کی زبان کا استعمال کیا گیا۔ جس طریقہ سے مزاحیہ چھاپ لوگ زبان استعمال کرتے ہیں، اس سے بدترین زبان کا ان انتخابات سے پہلے استعمال کیا گیا۔ اس زبان کا غلط استعمال چاہے کے سی آر صاحب کے تعلق سے ہو یا ہماری پارٹی کے صدر اسد الدین اویسی صاحب کے تعلق سے ہو یا مجلس پارٹی کے تعلق سے ہو ہر ایک کے تعلق سے گندی زبان کا استعمال کیا گیا۔ میں یہاں اس ایوان میں اس طرح کی گندی زبان کا استعمال نہیں کر سکتا کیونکہ وہ عوام کی بے عزتی ہے اور اس ایوان کے وقار کے خلاف ہے۔ اس کے باوجود آج کیا ہوا؟ عوام نے سب کو نکال کر پھینک دیا، مسترد کر دیا اور کہا کہ باہر نکل جاؤ، تم لوگ قابل نہیں ہیں، تمہاری زبان اور تمہارا کردار ایسا ہے کہ تم تلنگانہ پر حکومت کرنے کے قابل نہیں ہیں۔ آج میں یہ کہنے کے لئے مجبور ہوں کہ ہم سوچ نہیں سکتے تھے کہ اس طرح کی زبانوں کا استعمال بھی کیا جا سکتا ہے۔ ہم کو سودا گر کہا گیا۔ ہم سے سوال کیا گیا کہ اے مجلس والو! تم نے ٹی آر ایس سے کیا سودا کیا ہے؟ اے کانگریس اور بی جے پی والو! سن لو کہ ہم نے یقیناً ٹی آر ایس سے سودا کیا ہے۔ ہم نے ٹی آر ایس سے سودا کیا ہے یہاں کے لوگوں کی خوشحالی کے لئے، یہاں کے بچوں کی خوشحالی کے لئے، یہاں کے مسلمانوں کی خوشحالی کے لئے اور اس ریاست کی ترقی کے لئے۔ ہم نے اس الیکشن میں نہ صرف سودا کیا ہے بلکہ میں یہ کہوں گا کہ آنے والے پارلیمانی انتخابات میں بھی ہم سودا کریں گے کہ ہندوستان میں بی جے پی اور کانگریس کی جگہ فیڈرل فرنٹ کی نئی حکومت بنے، اور وہ بن کر رہے گی ان شاء اللہ تعالیٰ۔ کانگریس کے صدر کیا کہہ رہے تھے؟ وہ کہہ رہے تھے کہ اے مجلس والو! تم نے کتنا پیسہ لیا؟ ارے تم کیا پیسوں کی بات کرو گے؟ ہمارے سامنے کروڑوں روپے لا کر ڈال دو، ہم اس پیسہ پر تھوکیں گے۔ ہم عوام کے لئے کام کر رہے ہیں۔ اتم کمار ریڈی صاحب! ان شاء اللہ تلنگانہ کی عوام دیکھے گی کہ آنے والے دس سال میں بھی آپ کی واپسی نہیں ہونے والی بلکہ ویسے ہی رہے گی۔ ان شاء اللہ آپ کی واپسی اسمبلی سے نہ لاون سے بڑی واپسی ہو جائے گی، لیکن آپ کا خواب کبھی پورا نہیں ہوگا۔ آج ضرورت اس بات کی ہے کہ ہم ترقی کی راہ پر آگے بڑھتے ہوئے چلیں۔ یہاں پر انتخابات سے پہلے امیت شاہ اور نریندر مودی آئے تھے۔ ان لوگوں نے کس طرح کی زبان استعمال کی؟ وہ کہتے ہیں کہ ہم تلنگانہ کو مجلس مکت اور اویسی مکت کر دیں گے۔ عوام نے تلنگانہ کو بی جے پی مکت کر دیا اور بتا دیا کہ تم یہاں پر رہنے کے قابل نہیں ہیں۔ یوپی سے ایک جوکر یہاں پر آیا تھا اور کہہ رہا تھا کہ ہم اویسی کو یہاں سے بھگا دیں گے۔ تلنگانہ کی عوام نے اس سے کہا کہ تم باہر چلے جاؤ۔ اس طرح سے اس کو بھی یہاں سے بھگا دیا گیا۔ اسپیکر صاحب! آپ امید نہیں کر سکتے کہ انتخابات سے پہلے کس طرح کی زبانوں کا استعمال کیا گیا۔ کیا یہی ہمارا کردار ہے؟ اس سے حاصل کیا ہوا؟ کچھ نہیں۔ آج ہم کو ضرورت ہے عوام کی ترقی کے لئے کام کرنے کی۔ اس کے ساتھ ہی ساتھ ہماری پڑوسی ریاست کے بارے میں بھی کہوں گا کہ یہ حقیقت ہے کہ ہمارا دارالحکومت دس سال تک کے لئے ایک مشترکہ دارالحکومت ہے۔ کیا یہ اس لئے ہے کہ تمہارا فلاں فلاں کا عہدیدار یہاں پر آئے اور عوام میں دو سو کروڑ روپے تقسیم کرے؟ ان انتخابات میں ایسا کیا گیا۔ تم دو سو کروڑ روپے کیا، اگر دو ہزار کروڑ روپے بھی یہاں لا کر خرچ کریں گے تو بھی تلنگانہ کی عوام تم کو مسترد کر دے گی۔ یہاں پر چیف منسٹر وغیرہ بھی آئے تھے اور بہت زیادہ دوڑے گئے تھے۔ لیکن اس کے باوجود کیا ہوا؟ تلنگانہ کو ہوا کر چلے گئے۔ اسپیکر صاحب! میں نے بچپن میں ایک فلم دیکھی تھی جس کا نام شعلے تھا۔ اس میں رام گڑھ میں ڈاکو لوٹنے کے لئے گبر سنگھ آیا تھا اور آج یہ آئے۔ اب دیکھنا یہ ہے کہ تیرا کیا ہوگا کالیا! تلنگانہ میں آندھرا کی جو عوام ہے، میں اس عوام کو سلام کرتا ہوں کہ انہوں نے اس چیف منسٹر کو مسترد کر دیا اور کہا کہ تم واپس چلے جاؤ، ہم تلنگانہ کی ترقی کے لئے ٹی آر ایس اور مجلس کو ووٹ دیں گے، اور انہوں نے ایسا ہی کیا۔ ایسے ہی کام ہیں، جو کرنے کے ہیں۔ یہ لوگ صرف اور صرف بڑی بڑی باتیں کرتے ہیں اور گندی زبان کا استعمال کرتے ہیں۔ میں ساتھ ہی ساتھ یہ بھی کہنا چاہوں گا کہ آنے والے دنوں میں ہندوستان میں پارلیمانی انتخابات ہونے والے ہیں۔ میں سی ایم صاحب سے کہوں گا کہ بہت ہو چکا ہے، اب آپ چین سے مت بیٹھئے۔ آپ اپنی کیبنٹ جب اور جیسی بناتے ہیں بنائیے، اور جس کو کیبنٹ میں رکھتے ہیں رکھئے۔ آپ تلنگانہ سے باہر نکلئے، آج ہندوستان کو بی جے پی اور کانگریس مکت فیڈرل فرنٹ حکومت کی ضرورت ہے۔ ہم نے نہ صرف اسمبلی انتخابات میں ٹی آر ایس سے سودا کیا بلکہ پارلیمانی انتخابات میں بھی کریں گے۔ ان شاء اللہ تعالیٰ ہمارے صدر صاحب نہ صرف تلنگانہ بلکہ پورے ہندوستان میں جا کر فیڈرل فرنٹ کی حکومت کے لئے مہم چلائیں گے اور جلسے کریں گے۔ یہاں پر راہول گاندھی جی بھی آئے تھے۔ ایک ہفتہ سے مسلسل تشہیر کی جا رہی تھی کہ راہول گاندھی آ رہا ہے۔ لیکن جب چارمینار کے پاس جلسہ ہوا تو وہ لوگ 1500 افراد بھی جمع نہیں کر سکے، جبکہ کہیں پر بھی ہمارے صدر اسد الدین اویسی صاحب اتر جائیں اور سلام کریں تو ہزاروں کی تعداد میں لوگ جمع ہو جاتے ہیں۔ وہ کہہ رہے تھے کہ ٹی آر ایس بی جے پی کی بی ٹیم ہے اور مجلس سی ٹیم ہے، حالانکہ ٹی آر ایس اور ایم آئی ایم تلنگانہ میں جیتنے والی ٹیمیں ہیں۔ اسی طرح ان شاء اللہ فیڈرل فرنٹ بھی ہندوستان میں ایک جیتنے والی ٹیم ہوگی۔ ارے تمہارے صدر راہول گاندھی نے مدھیہ پردیش میں کہا تھا کہ کانگریس ہندوؤں کی پارٹی ہے۔ تم کو ایوان میں معافی مانگنی چاہئے۔ آج ہم پر الزامات لگائے جاتے ہیں۔ جب ہم نے کرن کمار ریڈی کی تائید کی تھی تو کیا اس وقت ہم بی ٹیم تھے؟ آنے والے پارلیمانی انتخابات میں ان شاء اللہ چندرا بابو بھی دیکھیں گے کہ آندھرا پردیش کی عوام ان کو بھی وہاں سے نکال باہر کر دے گی۔

میں ساتھی ساتھ ایم صاحب سے یہ بھی کہنا چاہوں گا کہ آپ اسلامی سینٹر کا سنگ بنیاد رکھئے جس کی آپ نے منظوری دی ہے۔ خوشی یہ دواخانہ کی قدیم عمارت بہت ہی بہترین ہے، اور اس کی نئی عمارت بھی ہم کو تعمیر کرنا ہے۔ اسی طرح ساتھ ہی ساتھ زون اور ویسٹ زون کے زونل کمشنر کو خصوصی ترقیاتی فنڈس کی ضرورت ہے۔ اگر وہ فنڈس جاری کئے جائیں گے تو وہاں پر بہت سے ترقیاتی کام ہو سکیں گے۔

12.40
మ.

అర్బన్ ఏరియాస్ کی جائیدادوں کو de-reserve کرنے سے متعلق فائل سی ایم صاحب کے آفیس میں زیر التوا ہے۔ اگر اس فائل پر سی ایم صاحب کی دستخط ہو جائے گی تو تقریباً پانچ سو امیدواروں کا اربن ایریاز کی جائیدادوں پر تقرر ہوگا۔ تو میں گزارش کروں گا کہ آپ وہ کام کر دیں کیونکہ آج اس کی ضرورت ہے۔ آج قبرستانوں کی بھی سخت ضرورت ہے۔ میں حکومت سے گزارش کروں گا کہ وہ قبرستانوں کے لئے زیجات دے۔ ہمارے پاس فرقہ محمدیہ فرقہ شیعہ فرقہ سنی اور عیسائیوں کے لئے قبرستانوں کی ضرورت ہے۔ یہ ایک بہت ہی دیرینہ مطالبہ ہے۔ میں حکومت سے گزارش کروں گا کہ وہ اس مسئلہ پر توجہ دیتے ہوئے قبرستانوں کے لئے زیجات الاٹ کرے۔ عوام نے ٹی آر ایس پر اعتماد کرتے ہوئے اسے بھاری اکثریت سے کامیاب کیا ہے اور دوبارہ حکومت کرنے کا موقع دیا ہے، اور ان شاء اللہ تعالیٰ 2019ء کے پارلیمانی انتخابات میں بھی جملہ 17 سیٹس میں سے 16 ٹی آر ایس اور ایک ایم آئی ایم حاصل کریں گے جبکہ دیگر پارٹیوں میں سے کسی کو ایک بھی سیٹ حاصل نہیں ہوگی۔ میں اس ایوان کے ذریعہ عوام سے گزارش کروں گا کہ تلنگانہ اور ہمارے ملک کی ترقی کے لئے 2019ء کے پارلیمانی انتخابات میں آپ ٹی آر ایس کو 16 سیٹس پر کامیابی دلائیں۔ میں ہمارے سی ایم صاحب سے کہنا چاہوں گا کہ یہ صرف تلنگانہ میں بلکہ پورے ملک میں آپ کی ضرورت ہے۔ آپ نکلئے اور ملک کے لئے کام کیجئے۔

With regard to the Governor's Address, I would like to state that the State has become power-surplus within no time and the work on the irrigation projects including Kaleshwaram is going on at hectic pace and very soon one lakh of acres of farm land will get assured water for two crops. The survey and purification of land records, Mission Kakatiya, Farm loan waiver up to Rs.1.00 lakh, Rytu Bandhu and Rytu Beema Schemes have proved to be a boon for the farmers and farm sector. Mission Bhagiratha Scheme has been launched for the first time in the country to provide drinking water through pipeline to each and every household in the State. Within a few months, the scheme will be completed and supply of drinking water through pipeline to most of the households would be ensured.

Similarly, the Hyderabad Metropolitan Water Supply and Sewerages Board has taken up he supply of drinking water to all habitations under the jurisdiction of HMDA and up to Outer Ring Road boundaries. Truly, Telangana has become a role model in implementation of welfare schemes for almost every section of the society viz., Dalits, Aadiwasees, Backward Classes, Minorities etc. Aasara pensions, Kalyana Lakshmi/Shaadi Mubarak Scheme, Distribution of sheep, fish seedlings, Assistance for handloom weavers and various schemes for all those who are engaged in traditional vocations

آئی ٹی سیکٹر میں بھی ہم نے کافی حد تک کام کیا ہے اور اس کو ترقی دی ہے جس کی وجہ سے کئی بے روزگار نوجوانوں کو روزگار کے مواقع فراہم ہوئے۔ میں سی ایم صاحب سے گزارش کروں گا کہ آپ آئی ٹی سیکٹر کے لئے پرانے شہر کے اطراف واکناف کے علاقوں پر توجہ دیں۔ خاص طور پر حلقہ ملک پیٹ جس سے آپ بخوبی واقف ہیں، جہاں پر 65 ایکڑ اراضی پر محیط پٹا بلا کس کے نام سے سرکاری کوارٹرس ہیں جو انتہائی خستہ حالت میں ہیں۔ آج میٹرو ریل بھی حیدرآباد و سکندرآباد کے مختلف علاقوں کو جوڑتے ہوئے بہت ہی اچھے طریقہ سے چلائی جارہی ہے۔ میں آپ سے کہنا چاہوں گا کہ اگر آپ اس 65 ایکڑ اراضی پر آئی ٹی پارک یا آئی ٹی ہب بنادیں تو پرانے شہر کی ترقی ہوگی اور وہاں کے نوجوانوں کو روزگار کے کافی مواقع فراہم ہوں گے۔ قدیم شہر کے اس حصہ میں آئی ٹی سیکٹر کا کوئی بھی کام آج تک نہیں کیا گیا۔ تو میں آپ سے کہوں گا کہ جس طریقہ سے موجودہ حکومت نے عوام کی بہبود کے لئے کام کیا، اس کی ہندوستان میں مثال نہیں مل سکتی۔ آج دیگر ریاستیں تحقیق کررہی ہیں کہ کس طریقہ سے ان اسکیمات پر ان کی ریاستوں میں عمل آوری کی جائے۔ میں ساتھ ہی ساتھ یہ بھی کہوں گا کہ پانچ سال مکمل ہونے سے آٹھ مہینہ پہلے ہی حکومت تحلیل ہوگئی۔ نئی ریاست بننے کے بعد سال ڈیڑھ سال صرف نئی ریاست کو سمجھنے کے لئے لگ گئے۔ تو اس طرح سے حکومت نے صرف تین سال کے دور اقتدار میں جی ڈی پی کی نشوونما کی بلندی کے سلسلہ میں حیدرآباد کو دنیا کے شہروں میں تیسرا مقام عطا کیا۔ تو یہ کام ہیں جو حکومت کی جانب سے کئے گئے۔ آپ کی تمام کارکردگی، آپ کے اخلاص اور آپ نے اپنے انتخابی منشور میں جو بھی وعدے کئے تھے ان کو آپ نے جس انداز سے پورا کیا ہے، اس انداز کو دیکھتے ہوئے عوام نے آپ کو پورے اعتماد کے ساتھ دوبارہ اتنی بھاری اکثریت سے کامیاب کیا ہے۔ ہم آنے والے دنوں میں دیکھیں گے کہ موجودہ اپوزیشن لیڈر بھی اس ہاؤز میں رہتے ہیں یا نہیں۔ کسی پارٹی میں کوئی ٹھہران پائیں گے یا نہیں، ہم وہ بھی نہیں کہہ سکتے۔ تو بہر حال میں آپ سے یہی کہوں گا کہ انتخابات سے پہلے یہاں پر بڑے بڑے لوگوں نے آگر گندی گندی باتیں کیں، لیکن کسی پارٹی کے صرف دو امیدوار منتخب ہو سکے اور کسی پارٹی کا صرف ایک امیدوار منتخب ہو سکا اور کوئی پارٹی ختم ہونے کے قریب ہے۔ آنے والے دنوں میں پارلیمانی انتخابات میں ٹی آر ایس اور ایم آئی ایم کے علاوہ کسی اور پارٹی کو ایک سیٹ بھی جیتنے کی تو قع نہیں کرنا چاہئے۔

گورنر صاحب نے جو خطبہ دیا، میں میری پارٹی کی جانب سے اس کا خیر مقدم کرتا ہوں اور اس کی پوری تائید کرتا ہوں، اور ان شاء اللہ امید کرتا ہوں کہ حکومت نے جس انداز سے اپنے وعدے پورے کئے، آنے والے دنوں میں بھی بہترین انداز میں ریاست کی ترقی کے لئے اور خاص طور پر شہر حیدرآباد کی ترقی کے لئے اور پرانے شہر کی ترقی کے لئے حکومت اور آگے بڑھ کر کام کرے گی۔ میں شکریہ ادا کرتا ہوں۔ خدا حافظ۔

శ్రీ టి.రాజాసింగ్ (గోషామహల్):- అధ్యక్షా, నేను తెలుగులో మాట్లాడాలని అనుకుంటున్నాను. నేను మాట్లాడుతున్నపుడు కొద్దిగా అటు ఇటు పొరపాట్లు జరిగితే క్షమించాలని కోరుతున్నాను. నాకు కొన్ని సందేహాలున్నాయి. గవర్నర్ ప్రసంగం ఏవిధంగా జరిగింది, దానిపై ఏవైనా డౌట్స్ ఉంటే మాట్లాడాలి కానీ పొలిటికల్ అంశాలు ఎందుకు మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ముందు నుంచి హిస్టరీ చూస్తే, కొన్ని పార్టీల శాసనసభ్యులు ఏ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి ఉంటే వారి కాళ్లు పట్టుకొని తిరిగారు. చంద్రబాబునాయుడు గారు, వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు, కిరణ్‌కుమార్ రెడ్డి గారి చుట్టూ తిరిగారు. చివరికి కిరణ్‌కుమార్ రెడ్డి గారు వాళ్లకి మంచి గిఫ్ట్ ఇచ్చారు. ఈరోజు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది. ఇప్పుడు వాళ్ల కాళ్లు పట్టుకొని తిరుగుతున్నారు. కానీ కాళ్లు గుంజేవారు కూడా ఉన్నారు, జాగ్రత్తగా ఉండాలి, చాలా ప్రమాదకరంగా ఉన్నారు.

(అంతరాయం)

వాళ్లు మాట్లాడితే తప్పు లేదు కానీ మరి నేను మాట్లాడితే ఎందుకు తప్పవుతుందని అడుగుతున్నాను. కెసిఆర్ కిట్ మంచి స్కీము, చాలా మంది పేద మహిళలకు దీని వల్ల మంచి లాభం జరుగుతోంది. దీనికి సంబంధించి స్టేటు గవర్నమెంటు ఫండింగ్ ఎంత, సెంట్రల్ గవర్నమెంటు ఎంత ఫండింగ్ ఇస్తోందో వివరిస్తే బాగుంటుందని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌ను ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు సందర్శించారు. అదొక హెరిటేజ్ బిల్డింగ్ అని ఆ సందర్భంగా ముఖ్యమంత్రిగారు కూడా అన్నారు. ఈ బిల్డింగును తొలగించి ఒక మంచి బిల్డింగును కడతామన్నారు. అయితే హెరిటేజ్ సమస్య అడ్డు వచ్చిందన్నారు. హెరిటేజ్ అంశం మన స్టేటు గవర్నమెంటు పరిధిలో ఉంది కదా, మనం ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదు? ఉస్మానియా ఆసుపత్రిలో పని చేసే డాక్టర్లు హెల్మెట్లు పెట్టుకొని పేషంట్లకు ట్రీట్‌మెంటు చేస్తున్నారు. ఆ బిల్డింగు కూలి ఎప్పుడు మీద పడుతుందోనని డౌటు ఒక డాక్టరుకే ఉంటే, అక్కడ ట్రీటుమెంటు తీసుకునే రోగుల పరిస్థితి ఏవిధంగా ఉంటుందో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. ప్రభుత్వం మరొకసారి ఈ అంశంపై దృష్టిసారించాలి. హెరిటేజ్ బిల్డింగును తొలగించి ఒక కొత్త బిల్డింగును కట్టాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

12.50 మ. అదే విధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన "కంటివెలుగు" పథకం వలన పేద ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. అన్ని నియోజకవర్గాలలో "కంటివెలుగు" క్యాంపులు పెట్టి ఎంతోమంది పురుషులకు, మహిళలకు కంటి పరీక్షలు నిర్వహించినప్పటికీ ఎంత మందికి సర్జరీలు అవసరం, ఎంతమందికి కంటి అద్దాలు అవసరమనేది ఐడెంటిఫై చేశారనేది గవర్నర్ గారి ప్రసంగంలో లేదు. చాలా మంది పేద ప్రజలు "కంటివెలుగు" క్యాంపులో చెకప్ చేయించుకున్నాం కానీ ఇప్పటివరకు కూడా వారికి అద్దాలు ఇవ్వలేదని వారి చుట్టూ తిరుగుతున్నారంటే దాని అర్థం ఈ పథకం కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టారా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

"కేజి టు పీజి" ఉచిత నిర్బంధ విద్యను అందించడానికి ఇప్పటివరకు ఎన్ని నియోజకవర్గాలలో ఎన్ని పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది? నా నియోజకవర్గానికి సంబంధించి కేజి టు పీజి ఉచిత నిర్బంధ విద్యను అందించడానికి ఒక పాఠశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టినప్పటికీ ఇప్పటికి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. అదే విధంగా ఈ ప్రభుత్వం యూనివర్సిటీల గురించి శ్రద్ధ చూపించడం లేదు. ఉపాధ్యాయుల నియామకాలకు సంబంధించిన డిఎస్‌సి ఎందుకు నిర్వహించడం లేదని అడుగుతున్నాను. ఏ ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి చూసిన అక్కడ సరైన మౌలిక సదుపాయాలు ఉండవు. కాబట్టి ప్రభుత్వ పాఠశాలలపైన ప్రత్యేక దృష్టి సారించి ఆ పాఠశాలల్లో మంచి నాణ్యమైన విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

"ఆసరా" పెన్షన్‌లకు సంబంధించి గత ప్రభుత్వాలు రూ. 200 చెల్లిస్తే ఈ ప్రభుత్వం రూ.1000 చెల్లిస్తున్నది. వీటిని ఇంకా పెంచుతామనే హామీ కూడా ఇచ్చారు, చాలా సంతోషం. కానీ అర్హత కలిగిన ఇంకా ఎంతోమంది పేదల ధరఖాస్తులు ప్రస్తుతం స్వీకంచడం లేదు. గత మూడు, నాలుగు మాసాల నుంచి ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు డబ్బులు బ్యాంకు

ఖాతాలలో జమ చేయనందున వారు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ విషయంలో ఎక్కడ పొరపాటు జరుగుతోందనేది సమీక్షించాలని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

"కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్" పథకాలు పేద ప్రజలకు చాలా ఉపయోగ పడుతుంది. కానీ ఈ పథకాలకి సంబంధించి కూడా జాప్యం జరుగుతున్నది. ఇప్పుడు కూడా నా ఆఫీసులో 2016-17 సంవత్సరం దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. ఒకప్పుడు ఇదే శాసనసభలో శాసనసభ్యులు కళ్యాణలక్ష్మి పథకానికి సంబంధించి మాట్లాడుతూ వివాహం జరిగే రోజే వారికి చెక్కు అందిస్తే బాగుంటుందని సభ్యులు అభిప్రాయపడినప్పటికీ ఆ విధంగా అమలు జరగడం లేదు. అసలు ఎక్కడ జాప్యం జరుగుతున్నది, ఎందుకు జాప్యం జరుగుతుందనేది సమీక్షిస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా రాష్ట్రంలో "లా అండ్ ఆర్డర్" కంట్రోల్‌లో ఉన్నదని చెప్పారు. దాదాపుగా కంట్రోల్‌లోనే ఉందని చెప్పడానికి ఎలాంటి సందేహం లేదు. కానీ కొంత కాలం క్రితం న్యూ సిటీలో డ్రగ్స్ గురించి చాలా పెద్ద షో పుటప్ జరిగింది. డ్రగ్స్ వివాదంలో సెలబ్రిటీల పేర్లు కూడా వచ్చాయి, వారిని పిలిపించి విచారణ చేశారు కానీ ఆ కేసును పక్కకు పెట్టారు. ఇప్పుడు కూడా న్యూసిటీలో గానీ ఇతర ప్రాంతాలలో గానీ డ్రగ్స్ అమ్ముతున్నట్లుగా వస్తున్న వార్తలను మనం పత్రికలలో చూస్తున్నాం, కొన్ని చోట్ల అరెస్టులు కూడా చేస్తున్నారు. అంతే కాకుండా నగరంలో క్రికెట్ బెట్టింగులకు పాల్పడే వారు ఎక్కువ శాతం ఉన్నారు. క్రికెట్ మ్యాచ్‌లు ఆడుతున్న సందర్భంలో ఎంతో మంది ఇక్కడి వారు గోవా, మహారాష్ట్ర ప్రాంతాలకు వెళ్లి అక్కడి నుంచి ఫోన్‌లో వారు ఆపరేట్ చేస్తారు. ఇక్కడ కోట్ల రూపాయల క్రికెట్ బెట్టింగ్‌లు నడుస్తున్నాయి. ఇలాంటి వారి గురించి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందని నేను అడుగుతున్నాను.

అదే విధంగా ధూల్‌పేటలో గుడుంబా తయారు చేసి జీవనం కొనసాగించే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేందుకు ముఖ్యమంత్రి గారే స్వయంగా ధూల్‌పేటకు వస్తానని ఇదే శాసనసభ సాక్షిగా చెప్పినప్పటికీ నేటివరకు మా నియోజకవర్గానికి రానందున ముఖ్యమంత్రిగారు ఎప్పుడు వచ్చి వారిని ఆదుకుంటారని అక్కడి ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రత్యామ్నాయ జీవనం గడిపేందుకు ఒక్కొక్కరికి రూ. 2 వేలు ఇస్తే సరిపోతుందా? గుడుంబా తయారీ బంద్ చేసుకున్న తరువాత ప్రభుత్వం వారికి సరైన ఉపాధి కల్పించలేదు. నేను ఎన్నోసార్లు ఎక్సైజ్ శాఖ మంత్రి గారిని కలిసి ముఖ్యమంత్రి గారితో ములాఖత్ చేయించ మని అడిగితే ముఖ్యమంత్రి గారు మాకే టైం ఇవ్వడం లేదు మీకెప్పుడు టైం ఇస్తారని చెప్పారు.

(శ్రీ టి. పద్మారావు నుంచి అంతరాయం)

నా నియోజకవర్గంలోని ధూల్‌పేట నివాసుల బాధలను చూస్తున్నాను. వారి పిల్లలను పాఠశాలలకు పంపించాలంటే కూడా వారి దగ్గర డబ్బులు లేని పరిస్థితి ఉన్నది. ఇలాంటి వారిని ముఖ్యమంత్రి గారు ఆదుకోవాల్సిన బాధ్యత లేదా అని అడుగుతున్నాను.

హైదరాబాదు నగరంలో ఈ మధ్య కాలంలో నడిరోడ్లమీద మర్డర్లు జరుగుతున్నాయి. పోలీసు వ్యాన్ల ముందు కూడా మర్డర్లు చేస్తున్నారు. కాబట్టి ఇలాంటి సంఘటనల గురించి ముఖ్యమంత్రి గారు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుతున్నాను. అదే విధంగా డబుల్ బెడ్‌రూం ఇండ్లకు సంబంధించి సుమారు 2,72,763 ఇండ్ల నిర్మాణాలు చేపట్టడానికి పర్మిషన్ ఉండగా సుమారు 10 వేల డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు మాత్రమే రాష్ట్రంలో చేపట్టినట్లుగా ఉన్నది. అంటే ఇంకా నిర్మాణాలు చేయాల్సిన టార్గెట్ 2 లక్షలా 70 వేలు. రాష్ట్రంలో లక్షలాది మంది పేద ప్రజలు డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం వేచి చూస్తున్నారు. కాబట్టి మిగిలిన టార్గెట్ ఇండ్లు ఎప్పటిలోగా పూర్తి చేస్తారనేది ముఖ్యమంత్రిగారు చెప్పాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER:- Discussion on Motion of thanks on Governor's address is over. Now, reply by the Hon'ble Chief Minister.

శ్రీ కె. చంద్రశేఖర రావు :- అధ్యక్షా, గౌరవనీయులైన గవర్నర్ గారు శాసనసభను ఉద్దేశించి ప్రసంగించిన సందర్భంలో ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద మిత్రులు

కొప్పుల ఈశ్వర్ గారు తీర్మానాన్ని ప్రతిపాదించగా, మిత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి గారు దానిని బలపరిచారు. కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు మిత్రులు గండ్ర వెంకట రమణారెడ్డి గారు, మజ్లిస్ శాసనసభ్యులు అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల గారు, భారతీయ జనతా పార్టీ సభ్యులు రాజాసింగ్ గారు చర్చలో పాల్గొన్నందుకు వీరందరికీ నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

1.00 మ. అధ్యక్షా, నాలుగున్నర సంవత్సరాలుగా టి.ఆర్.ఎస్. ప్రభుత్వం ఆచరించిన, అనుసరించిన, అవలంభించిన అన్ని విధానాలను పరిశీలించిన తరువాత తిరిగి ప్రజలు అఖండమైన మెజారిటీ ఇచ్చి ఈ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించారు. ఇంతటి విశ్వాసం మామీద ఉంచినందుకు రాష్ట్ర ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తూ తమద్వారా, సభ ద్వారా వారికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే సమయంలో ఏది ఏమైనా సరే మేము ఇచ్చిన వాగ్దానాలు వందకు వందశాతం గతంలో నెరవేర్చినట్లుగానే ఇప్పుడు కూడా నెరవేరుస్తామని వారికి హామీ ఇస్తున్నాను.

మేము ఇచ్చిన హామీలేవైతే ఉన్నాయో వాటిని, గత ప్రభుత్వాలు అవలంభించిన పద్ధతుల్లో చీకట్లోకి బాణాలు వేసినట్లుగా మేము చేయలేదు. గవర్నర్ గారి ప్రసంగంలో పేర్కొన్నట్లుగానే అదే మాటను పునరుద్ఘాటిస్తున్నాము. గవర్నర్ గారి ప్రసంగాన్ని పబ్లిక్ మీటింగ్‌లో కెసిఆర్ గారి ప్రసంగంలా ఉన్నదని కొంతమంది అన్నారు. వారి ప్రజాస్వామిక రాజకీయ పరిజ్ఞానానికి నేను జాలి పడడం తప్ప, చేయగలిగింది ఏమిలేదు. ఖచ్చితంగా ఏ కెసిఆర్ ప్రసంగాన్ని ప్రజలు ఆమోదించి, ఏ పార్టీ ప్రభుత్వాన్ని గెలిపించారో, ఆ పార్టీ మ్యానిఫెస్టోను గెలిపించారో అదే పాలసీ ఉంటుంది. గవర్నర్ అంటే Government నుంచి above గానీ, Government నుంచి separate కాదండీ. It is a minimum thing which we should all understand it. కాబట్టి, ప్రభుత్వం చెప్పిందే గవర్నర్ గారు చదువుతారు తప్ప, గవర్నర్ గారి స్వంత కవిత్వం ఉండదండి. ఉండడానికి ఆస్కారం కూడా లేదు, ఉంటే అది అప్రజాస్వామికం. Governor is part of the Government and he is also the Head of the Government. Whatever the Cabinet decides, he reads out on behalf of the Government of the Day. Hence, it is quite undemocratic on the part of the Opposition Party to make such a comment on the Governor's Address. కచ్చితంగా క్యాబినెట్ చెప్పదలచుకున్నదే చదువుతారు, క్యాబినెట్ చెప్పిందే చదివారు. గతంలో ఈ విషయాన్ని నేను చాలా స్పష్టంగా క్లారిఫై చేశాను.

అధ్యక్షా, మన దేశంలో కొన్ని wrong anomalies తెచ్చారు. అవి చాలా పెద్ద, పెద్ద పార్టీలు. వాటి ప్రస్తావన మనకు ఇక్కడ అవసరం లేదు. డెమోక్రసీలో డెమోక్రసీని నవ్వే వాళ్లకు చాలా బలోపేతంగా ఉండవలసిన ఇన్‌స్టిట్యూషన్-పార్టీ వ్యవస్థ. కాంగ్రెస్ పార్టీ వారు ఉన్నారు, మొన్న రాజస్థాన్‌లో, ఛత్తీస్‌ఘడ్‌లో అలాగే మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఏ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిందని అడిగితే, ఏమి చెబుతారు? కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిందనే చెబుతారు, వేరే చెప్పరు. అట్లాగే తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిందనే చెబుతారు. అందులో వండర్ ఏముంది, నాకర్థం కాదు. ఖచ్చితంగా టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నమాట రియాల్టీ కాదా? ఆ రియాల్టీ ఉండంగా కూడా దానిమీద కామెంట్స్, ఆత్మవంచన చేసుకొని, ఇంకేదో చెప్పి ఎందుకండీ ఈ ముసుకులో గుద్దులాటలు?

కాబట్టి, స్పష్టంగా ఉన్నదున్నట్లు ప్రజలకు చెప్పడం మంచిది. ప్రజాస్వామ్యంలో ఉన్నదున్నట్లు మాట్లాడుకోవడం మంచిది. గవర్నర్ ప్రసంగం కూడా ఖచ్చితంగా టిఆర్ఎస్ మ్యానిఫెస్టోనే ప్రతిబింబిస్తుంది. టిఆర్ఎస్ క్యాబినెట్ యొక్క మైండ్‌నే ప్రతిబింబిస్తుంది తప్ప వేరే చేయదండి. అట్లాంటి wrong propaganda కూడా మంచిది కాదు. కాబట్టి, గవర్నర్ గారి ప్రసంగం right line, right perspective లో ఉంది. అందులో ఎవరికీ కూడా ఏమీ ఇబ్బంది లేదు.

అధ్యక్షా, ఇందాక నేను మనవి చేసినట్లుగా చీకట్లోకి బాణం వేసిన పద్ధతిలో మేము వ్యవహారం చేయదలచుకోలేదు. దీనిని నేను స్పష్టంగా కుండబద్దలు కొట్టినట్లుగా చెప్పాను. ఉదాహరణకు ఇందాక మిత్రులు శ్రీ గండ్ర వెంకటరమణ రెడ్డి గారు మాట్లాడుతూ, నాలుగైదు విషయాలు ఫలానిది ఎప్పుడు చేస్తారు, ఫలానిది ఎప్పుడు చేస్తారని అడిగారు.

నిరుద్యోగ భృతి ఎప్పుడిస్తారు. అదెప్పుడిస్తారు, ఇదెప్పుడిస్తారని అడిగారు. వెంకటరమణ రెడ్డిగారు మీకేమి రంధీ అక్కర లేదు. మేము చెప్పిన మాటలు సుభిక్షంగా తప్పకుండా అన్నీ నెరవేరుస్తావు, వంద శాతం నెరవేరుస్తాము. అందులో మీకేమీ సందేహం, మీరేమీ బాధపడాల్సిన అక్కరలేదు. గత మ్యానిఫెస్టోలో మేము చెప్పిన దానికంటే, చెప్పనటువంటి 76 వాగ్దానాలు అమలు చేశాం. "బీడీ కార్మికులకు పింఛన్, కె.సి.ఆర్. కిట్, రైతుబంధు, రైతు బీమా" ఇవన్నీ కూడా ముందు మా మ్యానిఫెస్టోలో లేవు కానీ, మేము అమలు చేశాం. దాదాపు 76 పథకాలు ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రజలకు మేము వాగ్దానం చేయకపోయినా రాష్ట్రం పురోగమిస్తున్న క్రమంలో అనుభవాలు ఎదురవుతున్నా కొద్ది, ప్రజలనుండి డిమాండ్స్ వస్తున్నా కొద్ది చేసుకుంటూ పోయాం. ఇప్పుడు కూడా చాలా పరిమితమైన మ్యానిఫెస్టోనే మేము చెప్పాం. మా మ్యానిఫెస్టో అంతా కూడా మూడు, నాలుగు పేజీలు లేదు. కేవలం 20 నుండి 24 పాయింట్స్ ఉన్నాయి.

ఆ మ్యానిఫెస్టో అమలు చేయడానికి మాకు ఐదు సంవత్సరాల సమయం ఉంటుంది. రేపే చేయండి, ఎల్లుండే చేయండని ఆతృత ఎందుకండీ? గతంలో కూడా వాళ్లు రెండు విషయాలల్లో ఫెయిల్ అయ్యారు. మళ్లీ అవే మాటలు మాట్లాడుతున్నారు. మాట మారుస్తారేమోనని నేను అనుకున్నాను, కానీ మార్చలేదు. మారుస్తారని నేను ఆశపడ్డాను కానీ వారు నా ఆశ నెరవేర్చేటట్టు లేరు. అదే పంథాలో ఉన్నారు, అది వారి విజ్ఞతకే వదిలివేస్తున్నాను.

అధ్యక్షా, ఋణ మాఫీ చేయాలి, మేము చేశాం. ఇప్పుడు కూడా ఏఐసిసి అధ్యక్షుల వారితో సహా, అక్కడ పోటీ చేసి అక్కడ ముఖ్యమంత్రులైన వారు కూడా ఏకమొత్తంలో ఋణమాఫీ చేస్తామని పంజాబ్‌లో చెప్పారు, చేయలేదు ఆ స్కీమ్ అడ్డం పడిపోయింది. ఈరోజుకి కూడా ఇంకా ఏమీ కాలేదు. పంజాబ్ గవర్నమెంట్ వచ్చి ఎన్ని రోజులైంది, ఈరోజుకి కూడా కాలేదు. మన ఫైనాన్స్ సెక్రటరీ గారు పంజాబ్ గవర్నమెంట్‌తో మాట్లాడినాకే ఆ విషయాన్ని చెబుతున్నాను, వట్టిగా చెప్పడంలేదు. మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఆవేశానికి సంతకాలు పెట్టారు. కానీ ఈరోజు వరకు ఒక్క రూపాయినోటు కూడా ఇవ్వలేదు. డిసెంబర్ 12న ప్రభుత్వం ఏర్పాటు చేశారు, నెల రోజులు పూర్తయ్యాయి. సంతకం పెట్టారు, ఫైలు అక్కడ పడేశారు. కమిటీలు వేశారు, లెక్కలు తీస్తున్నారు. మనలాగా అక్కడ Gold Loan waiver లేదు, small and marginal farmers లేరు. మనమేమో లక్ష రూపాయల వరకు రైతులందరికీ మాఫీ చేస్తామని చెప్పాం. వందశాతం చేస్తాం. మాకు తారతమ్యం లేదు, చిన్నా-పెద్దా తేడా లేదు. ఎందుకంటే, సమైక్య పాలనలో చాలా నలిగిపోయి బాగా బాధపడ్డది మన రైతాంగం. గతంలో కూడా చిన్నా-పెద్దా తారతమ్యం లేకుండా అందరికీ చేశాం, ఈసారి కూడా ఖచ్చితంగా మొత్తం రైతంగానికి ఈ లక్ష రూపాయల ఋణమాఫీని వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తాం, ఫికర్ పడాల్సిన అవసరం లేదు. మేము ఒక్కసారే చేస్తామని బోర్లుపడదలచుకోలేదు. మేము చెప్పలేదు, మా వాగ్దానంలో కూడా లేదు. వారు చెప్పారు గానీ, మేము చెప్పలేదు. మేము లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామన్నాం, వారేమో ఒక్కసారే రెండు లక్షలు మాఫీ చేస్తామన్నారు. ఒక్కసారి చేస్తామన్నా, రెండు లక్షలు చేస్తామన్నా ప్రజలు వారిని నమ్మలేదు. మేము లక్షనే చేస్తామని చెప్పాం, గతంలో చేసిన పద్ధతిలోనే చేస్తామని చెప్పాం. గతంలో బ్యాంకుల ద్వారా చిన్న, చిన్న ఇంబందులేమైనా వచ్చి ఉంటే, ఈసారి అవి రాకుండా జాగ్రత్తలు తీసుకొని చేస్తామని చెప్పాం. గతంలో చేసింది రూ.17,000 కోట్లు, ఈసారి రూ.24,000 కోట్ల పైచిలుకు రుణమాఫీ చేయవల్సి ఉంది. Definitely, with all consciousness we will implement. 24వేల కోట్లకు, 24వేల కోట్లు ఖచ్చితంగా మాఫీ చేసి తీరుతాం. దాంట్లో ఎవరికీ సందేహం అవసరం లేదు. దానికి సంబంధించి విధివిధానాలు రూపకల్పన జరుగుతున్నాయి. ఆర్థిక కార్యదర్శి గారు బ్యాంకర్స్‌తో, ఇతరులతో మాట్లాడుతున్నారు.

అదేవిధంగా శ్రీ గండ్ర వెంకటరమణ రెడ్డి గారు గిట్టుబాటు ధర గురించి మాట్లాడారు. గిట్టుబాటు ధర గురించి తమరికి తెలియంది కాదు. అది కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉంటుంది. మనకు మనం ఇక్కడ ఏర్పాటు చేయలేదు. మనకు, మనం ఇక్కడ ఎక్కువిస్తే ప్రక్క రాష్ట్రంలో

ఇంకో రకంగా జరిగిపోతుంది. దేశం మొత్తానికి ఒక నియంత్రణ ఉండాలి కాబట్టి, కేంద్రం గిట్టుబాటు ధర నిర్ణయాధికారాన్ని తన దగ్గర పెట్టుకున్నది. బిజెపి ప్రభుత్వం గిట్టుబాటు ధర స్వల్పంగా పెంచింది. మక్కలకు, వడ్లకు రెండు వందలు పెంచారు. కానీ, తృప్తికరంగా లేదనే మాట దేశవ్యాప్తంగా ఉంది. ప్రధానమంత్రి గారిని కలిసినప్పుడు గిట్టుబాటు ధర పెంచాలని నేను కూడా చెప్పాను.

అధ్యక్షా, తెలంగాణ రైతాంగానికి నేను హామీ ఇస్తున్నాను. కేంద్రానికి గిట్టుబాటు ధర నిర్ణయించే అధికారం ఉండడం వలన మనకు మనమే గిట్టుబాటు ధరను నిర్ణయించుకునే పరిస్థితులు లేవు. మన దగ్గర, ఆంధ్రప్రదేశ్‌లో, కర్ణాటకలో మాత్రమే మక్కలు, వడ్లు పండుతాయి. మనం ఎక్కువ ధర ఇచ్చినా కూడా కొంత ఇబ్బంది వస్తుంది, నేషనల్ మార్కెట్‌లో సమస్య వస్తుంది. కాబట్టి, ఆ విషయాలు ఎలా ఉన్నప్పటికీ నేను ప్రజలకు ఎన్నికల్లో హామీ ఇచ్చాను. ఐకెపి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం ద్వారా మన రాష్ట్రంలో పని చేస్తున్న 45వేలకు పైచిలుకు ఉన్నటువంటి మహిళా సంఘాలను పాత్రదారులను చేసి ప్రతి నియోజకవర్గంలో, వీలైతే మండల స్థాయిల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్‌ను రూపకల్పన చేసి చాలా గొప్పగా, పటిష్టంగా తీర్చిదిద్దాలని అనుకుంటున్నాము. అలాగే ఎక్కడి అగ్రికల్చర్ ప్రాడ్యూస్ అక్కడే అమ్మాలి. దానికి వ్యాల్యూ అడిషన్ చేస్తే ఖచ్చితంగా మంచి విలువ పలుకుతుంది.

అదేవిధంగా ఈరోజుల్లో ఏది కొనబోయినా కల్తీ – కారం పొడి కొనాలన్నా, పసుపు కొనాలన్నా, నూనె కల్తీ, కొందరు దుర్మార్గులైతే చిన్నపిల్లలు త్రాగే పాలను కూడా కల్తీ చేస్తున్నారు. ఈ కల్తీ విధానం పోవాలంటే విజయ పాల బ్రాండ్ ఇమేజ్ లాగా మంచి బ్రాండ్‌తో, లిజ్జత్ పాపడ్ అనే సంస్థ ఏవిధంగానైతే పెరిగిందో ఆ ప్రాసీజర్‌లో చేస్తామని చెప్పాం. అందుకని, ఆదరా బాదరా పడిపోయి బొక్కబోర్ల పడిపోయే పరిస్థితి ఉండకూడదు. అధ్యక్షా, దీని గురించి తమరికి కూడా తెలుసు. తమరి ఆధ్వర్యంలో ఉద్యానవన శాఖ డైరెక్టర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి కలిసి పంట కాలనీల మీద, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్‌పై స్టడీ చేస్తున్నారు. The best experiences ఎక్కడెక్కడైతే ఉన్నాయో వాటిని వంద శాతం తెచ్చి ఎక్కడి అగ్రికల్చర్ ప్రాడ్యూస్ అక్కడనే అమ్మే విధంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ విరివిగా వచ్చే విధంగా చేస్తాం.

1.10 మ. శ్రీ వెంకటరమణారెడ్డిగారు మాట్లాడుతూ, కంటి వెలుగు పథకం క్రింద ఆపరేషన్లు చేస్తే కళ్లు పోయాయని చెప్పారు. ఇది పచ్చి అబద్ధం. సత్య దూరమైన విషయం. అసలు కంటి వెలుగు క్రింద ప్రభుత్వం ఇప్పటికి ఎలాంటి ఆపరేషన్లు చేయించలేదు. We did not start, we are yet to start. ముందు పరీక్షలు జరిపి, కళ్లద్దాలు ఇస్తున్నారు. కొంతమందికి ప్రత్యేకమైన సిలిండ్రికల్ గ్లాసెస్ అవసరం పడతాయి. వాటి కొరకు ఆర్డర్స్ ఇచ్చాము. ఆపరేషన్లు అనేవి అసలు మొదలే కాలేదు. సభ్యులు చెప్పినట్లు కళ్లు పోవడం అనేది వాస్తవం కాదు. ఆ విధంగా చెప్పడం మంచిది కాదు. అసలు జరిగింది ఏమిటంటే Government of India వారు Blindness Eradication అనే ఒక కార్యక్రమం చేపట్టారు. ఆ ప్రోగ్రాంతో రాష్ట్ర ప్రభుత్వానికి ఏ విధమైన సంబంధం లేదు. వారి జిల్లాలో ఉన్న స్వచ్ఛంద సంస్థ ఆపరేషన్లు చేపట్టింది. ఆ విషయం మాకు కూడా తెలియదు. వారు నిర్వహించిన ఆపరేషన్‌లో ఎవరికో ఇబ్బంది వచ్చినట్లు తెలిసింది. మనకు ఎక్కువగా ప్రచారం చేసే గొప్ప మీడియా కూడా ఉంది. ఎన్నికలలో కూడా ఏదో జరుగుతుందని పెద్దపెద్ద ఫొటోలు వేశారు. ఈ ఆపరేషన్ల గురించి నేను ఆరోగ్య శాఖ కార్యదర్శితో మాట్లాడాను. వారు దినపత్రికల్లో ఒక వివరణ కూడా ఇచ్చారు. ఇటువంటి సత్య దూరమైన విషయాలు మాట్లాడితే లాభం జరగదు వెంకటరమణా రెడ్డి గారు! అది మంచి పద్ధతి కూడా కాదు. ప్రభుత్వపరంగా కంటివెలుగు క్రింద ఆపరేషన్లు మొదలు పెట్టలేదు. ఇక కళ్లు యాడికెళ్లి పోయినాయండి? నాకు అర్థం కాదు. ఎట్లా పోతాయి? ఇటువంటి అసంబద్ధమైన మాట ఎందుకు చెప్పాలి? కొంత సహనం కావాలి, ఓపిక కావాలి. మాకు అధికారం వట్టిగానే వచ్చిందాండి? ప్రజలు గెలిపిస్తే వచ్చాము. కాబట్టి ఇంత అసహనం మంచిది కాదు. ఉన్నవి, లేనివి ఇప్పటినుంచి మొదలుపెడదామంటే అది కుదరదు. అది మీ గౌరవానికే మంచిది కాదు.

రాష్ట్రంలో గతంలో పరిపాలన చేసిన ఏ ప్రభుత్వాలు కూడా లెక్కలు సరిగ్గా నిర్వహించలేదు. రైతులు బాధపడుతున్నారు, భూ రికార్డులు సరిగా లేవని, రెవెన్యూ వాళ్లు లంచాలు తీసుకుంటున్నారని వారే మాట్లాడారు. నిజాం

సర్కార్ ఏర్పాటు చేసిన విధానం తప్పితే, తదనంతరం భూ రికార్డుల నిర్వహణ నిర్లక్ష్యం చేశారు. ప్రజలను, రైతులను వారి ఖర్మానికివదిలేసినవాళ్లు ఎవరు? ఏ పార్టీవాళ్లు ఎవరండి? భూ రికార్డులను ఎప్పుడన్నా మీ ప్రభుత్వ హయాంలో సరిచేశారా? జరిగిందా? నిజామాబాద్ జిల్లా ఇందూర్‌లో భూ భారతి అనే పేరు మీద మొదలుపెట్టి, ఒక్కగుంట, ఒక ఎకరం కూడా మీరు పూర్తి చేయలేదు. ఆ జిల్లా కూడా పూర్తి చేయలేదు. Successive Governments, which have ruled the State whether it is Congress Party or Telugu Desam Party, have miserably failed and successive Governments which ruled India also have miserably failed. పట్టించుకోలేదు. వాళ్లఖర్మానికి వాళ్లను వదిలేసారు.

అధ్యక్షా! ఈ భూ రికార్డుల ప్రక్షాళన నేను మొదలుపెట్టిన రోజుఈ అంశం కేంద్రంలో Rural Development వాళ్లు చూస్తున్నారు. ఆ శాఖ జాయింట్ సెక్రటరీగారిని పిలిచి నేను సమావేశం పెట్టాను. అప్పుడు వారు మాతో అన్నారు– ఇప్పటికి మూడు రాష్ట్రాలలో ఇటువంటి ప్రయత్నం జరిగింది, కాని విఫలం చెందాము. మీరు కూడా దుస్సాహసం చేస్తున్నారు అని చెప్పారు. అయినా మేము ఆగలేదు. చేశాము. Yes. గవర్నర్‌గారి ప్రసంగంలో ఏదైతే చెప్పామో, అది వందశాతం కరెక్టు. మా కిప్పుడు ఒక లెక్క, దరి దొరికింది. మిగిలిన వివాదాలు, ఉదాహరణకు కోర్టు కేసులుగాని, అటవీ భూముల పంచాయతీలు గాని, ప్రభుత్వ భూముల పంచాయితీలు గాని, వీటన్నిటిని Part-Bలో అధికారులు పెట్టినారు. అటువంటి ఒక ఐదారు శాతం ఉన్నాయి. ఈ 94 శాతంలో కూడా అక్కడక్కడా దుర్మార్గాలు జరుగుతున్నాయి. నేను ఒక విషయం చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాను. ఎవరికి ఇష్టం ఉన్నా, లేకపోయినా, ఎవరికి అవగాహన ఉన్నా, లేకపోయినా, మాకు సంబంధం లేదు. వందకు వంద శాతం రైతు ప్రభుత్వంగా భారతదేశంలోనే మాకు పేరు, ప్రసిద్ధి వచ్చింది. ఈ టిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పటికి వందకు వంద శాతం రైతు ప్రభుత్వంగానే ఉంటూ, పని చేస్తుంది. అందులో ఎవరికి, ఎటువంటి అనుమానం అవసరం లేదు.

ఈ సభ ద్వారా నేను మొత్తం తెలంగాణ రైతాంగానికి హామీ ఇస్తున్నాను. వంద శాతం భూ రికార్డుల ప్రక్షాళన చేస్తాము. అంతేకాదు. దానితోపాటుగా ధరణి అనే వెబ్‌సైట్‌ను కూడా తీసుకువస్తున్నాము. ఇది చాలా విప్లవాత్మకమైన వెబ్‌సైట్ కాబోతున్నది. ఈ రాష్ట్రంలో ఉన్న ఇంచ్ భూమి గురించి కూడా పూర్తి వివరాలు, సమగ్రంగా ధరణి వెబ్‌సైట్‌లో నమోదై ఉంటాయి. రిజిస్ట్రేషన్ విషయంలో కూడా లంచాలను జీరో స్థాయికి తెచ్చి, పూర్తిగా లంచాలు లేకుండా చేస్తాము. భూముల రికార్డుల మార్పిడిలో కూడా ఒక్కరూపాయిగాని, ఒక్క పావలాగాని ఎక్కడా చేతులు మారకుండా, అవినీతి లేకుండా చేస్తామని ఈ సభ ద్వారా నేను రైతులకు హామీ ఇస్తున్నాను. దాని కొరకు ఎంత కఠినంగా వ్యవహరించవలసి వచ్చినా, వెరవకుండా, తప్పకుండా వందకు వంద శాతం భూ రికార్డుల ప్రక్షాళన చేస్తాము. ధరణి వెబ్‌సైట్ కూడా తెస్తాము, గ్యారంటీగా అందులో విజయం సాధిస్తాము. నాకు సంపూర్ణ విశ్వాసం ఉంది. ఇప్పటికే 54 లక్షల మంది రైతులకు పాస్‌బుక్స్ అందించాము. ఇంతకుముందు వారి దగ్గర ఏ రికార్డు ఉండేది కాదు. ఇప్పటి వరకు ఈ రికార్డుల గురించి ఎవ్వరూ పట్టించుకోలేదు. 58 సంవత్సరాల సమైక్య రాష్ట్రంలో ఏ ప్రభుత్వం కూడా రైతుల భూ రికార్డుల గురించి మాట్లాడలేదు.

ఈ మధ్యనే నేను చీఫ్ సెక్రటరీగారితో కూడా మాట్లాడాను. రాష్ట్రం పుట్టిన దగ్గర నుండి నేటి వరకు ఐఎఎస్ అధికారులే కలెక్టర్లుగా ఉన్నారు. ప్రతి సంవత్సరం ROR అంటారు, అలాగే ప్రతి సంవత్సరం జమాబంది అంటారు. మరి ఎందుకు అప్‌డేట్ కాలేదు? ఒక గ్రామానికి వెళ్లినప్పుడు నాతో ఒక జాయింట్ కలెక్టర్ చెప్పాడు– 478 dead records ఉన్నాయి సార్ అని. మనిషిచనిపోయినప్పటికీ, భూ రికార్డుల్లో అతని పేరు అలాగే ఉండిపోయింది. మార్పు జరగలేదు. ఎందుకు మార్చరో మనకు తెలుసు, ఏ ప్రభుత్వాలు వైఫల్యం చెందాయో మనకు తెలుసు. దాన్ని సవరించడానికి చాలా సాహసోపేతమైన చర్య తీసుకుని, మేము నడుం కట్టాము. ప్రక్షాళన చాలవరకు జరిగింది. ఇంకా కొంత కావలసి ఉంది. ఈ లోపు శాసనసభ రద్దు కావడం, ఎన్నికల మూలంగా ఆ కార్యక్రమం వెనుకకు పోయింది. ఆ వెబ్‌సైట్ కూడా సిద్ధంగానే ఉంది. ఈ రోజున రిజిస్ట్రేషన్ కొరకు స్లాట్ అలాట్ చేస్తారు. తహశీల్దార్‌లు, ఎమ్మార్వోలందరికి రిజిస్ట్రేషన్ చేసే అధికారం కల్పిస్తున్నాము. ఏ మండలానికి ఆ మండలంలోనే రిజిస్ట్రేషన్

చేసుకోవచ్చు. ఆ రిజిస్ట్రేషన్ జరిగిన తరువాత, అదే రోజు, గంటల వ్యవధిలో మ్యుటేషన్ కూడా పూర్తి చేసి, వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. ఈ రాష్ట్రంలో ఇక పహాణీలు, నకళ్లు ఉండవు.

నేను బ్యాంకర్లతో కూడా స్వయంగా మాట్లాడాను. వారు కూడా ఒప్పుకున్నారు. వెబ్‌సైట్‌లో అన్ని వివరాలు ఉంటాయి. ఎన్‌కంబరెన్సు కూడా ఉంటుంది. కాబట్టి చీటికి మాటికి పహాణి నకలు తెచ్చే అవసరం లేదు. బ్యాంకులు కూడా క్రాప్ లోన్స్ వెబ్‌సైట్ చూసి ఇవ్వాలి తప్ప, ఈ నకలు తీసుకురా, ఆ నకలు తీసుకు రా, నీ పాస్‌బుక్ కుదువ పెట్టు ఇలాంటివన్ని ఉండవు. గత ప్రభుత్వాల హయాంలో, నిన్న, మొన్నటి వరకు టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా బ్యాంకర్స్ క్రాప్‌లోన్స్ ఇవ్వడానికి చాలా ఇబ్బందులు పెట్టారు. పాస్‌బుక్ మార్టిగేజ్ చేసుకోవడం కూడా ఇల్లీగలే. కాని రైతుల పాస్‌బుక్కులు బ్యాంకర్స్ దగ్గర పెట్టుకుని, ఒక రకమైన పెత్తనం చెలాయిస్తున్నారు. ఇప్పుడు ఆ పాస్‌బుక్కులన్నీ కూడా రైతులకు ఇప్పించేసినాం. ఒకసారి ఆ ధరణి వెబ్‌సైట్ అందుబాటులోకి వస్తే, ఆ సైట్‌లో చూసే బ్యాంకులు లోన్ ఇవ్వాలే తప్ప, రైతు ఎక్కడికి పోవలసిన అవసరం ఉండదు. ఒక్క అప్లికేషన్ మాత్రం ఇస్తే సరిపోతుంది. మొత్తం పారదర్శకంగా చేస్తున్నాము. రైతు ఎక్కడా ఒక్క రూపాయి కూడా లంచం ఇచ్చే అవసరం లేకుండా, డైనమిక్‌గా ఉండే వెబ్‌సైట్‌ను త్వరలోనే తీసుకొని రాబోతున్నాము. దాన్ని 100 శాతం తెస్తాం, దాని వలన పెద్ద రిలీఫ్ వస్తుంది. రైతుబంధుతో ఏ విధంగా నైతే దేశానికి మార్గదర్శకంగా నిలిచామో, అదే విధంగా ఈ భూ రికార్డుల అప్‌డేట్‌తో కూడా definitely, Telangana will become torch bearer for the whole country అని చెప్పి నేను మనవి చేస్తున్నాను.

ఈ మధ్యనే మా చేవెళ్ల శాసన సభ్యులు శ్రీ కాలె యాదయ్యగారు చిన్న విషయం మీదనా దగ్గరకు కొంతమంది రైతులను తీసుకుని వచ్చారు. అనంతరెడ్డిగారని ఒకాయన బుల్కాపూర్ అనే గ్రామానికి 20 సంవత్సరాలు సర్పంచ్‌గా, 10 సంవత్సరాలు సింగిల్ విండో చైర్మన్‌గా పనిచేశారు. వారు స్వయంగా నాతో చెప్పారు – నిజంగా ఒక రైతు ముఖ్యమంత్రిగా ఉంటే రైతు రాజు ఎట్లా అయితాడో నాకు ఇప్పుడు అర్థమవుతున్నది, చాలా సంతోషంగా ఉన్నాము అని మాట్లాడినారు.

వెంకటరమణా రెడ్డిగారు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెబుతూ ఒక అర్థం లేని విమర్శ చేశారు. అది ఆత్మహత్య అయినా, సహజ మరణమైనా, ఏ విధంగా రైతు మరణించినా, ఆ కుటుంబం ఏ ఆఫీసుకి వెళ్లే అవసరం లేకుండా, ఎక్కడా దరఖాస్తు పెట్టే అవసరం లేకుండా ఈ రోజున లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ద్వారా, పది రోజుల లోపే వారికి డబ్బు అందే విధంగా రైతు బీమా ఏర్పాటు చేశాము. నేటి వరకు ఈ రాష్ట్రంలో 6062 మంది రైతులకు రైతు బీమా పథకం అమలు చేయడం జరిగింది. నిన్న, మొన్నటి వరకు తమరు, వ్యవసాయ శాఖ కార్యదర్శిగారు ప్రతి రోజూ దీనిని మానిటర్ చేసి, రైతు బీమా పథకాన్ని బ్రహ్మాండంగా అమలు జరిపించారు.

1.20 ము. రైతు బీమా పథకం చేపట్టడం వలన రైతుల కళ్లలోని ఆనందం వచ్చింది. పది రోజుల్లో 6,062 మంది రైతులు ఏ కార్యాలయానికి పోకుండా, ఎక్కడా దరఖాస్తు చేయకుండానే వారి ఖాతాల్లో మొత్తం 303 కోట్ల రూపాయలు జమ అయ్యాయి. ఈ విధంగా మన రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేదు. ఇది పచ్చి నిజం. నేను చెప్పేది కథ కాదు. ఎక్కడో జరిగిన విషయాలు కాదు. మన రాష్ట్రంలో అనునిత్యం జరుగుతున్నటువంటి సత్యం. భారత జీవిత బీమా సంస్థ వారి వద్ద ఇన్సూరెన్స్ చేయించాలంటే చాలా కాస్ట్లీ. అయినా సరే మన రైతులకు లాభం జరగాలని ప్రభుత్వం తరపున బీమా చేశాము. వెంకట రమణా రెడ్డిగారు, రైతుల ఆత్మహత్యలు, పెండింగు రుణమాఫీలు వంటివి రాష్ట్రంలో లేవు. మీ రికార్డులు సరి చేసుకోవాలని చెప్తున్నాను. నా నియోజకవర్గంలోని ఎర్రవెల్లి గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా చేద్దామని పనులు మొదలు పెట్టాము. అక్కడి ప్రజలకు విశ్వాసం కల్పించడానికి ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశాము. చిన్న గ్రామంలో 227మందికి ఇతరత్రా కంటికి సంబంధించిన సమస్యలు ఆ శిబిరంలో బయట పడ్డాయి. అందులో చాలా మంది కలిగిన కుటుంబాలు కూడా ఉన్నాయి.

వెంకట్‌రెడ్డి అనే రైతు ఇంట్లో చిన్న పిల్లకు కంటి సమస్య ఉంది. వెంకట్‌రెడ్డిగారూ, మీకు ఇంత మంచి ఆస్తులు ఉన్నాయి కదా, మీరు ఎందుకు డాక్టరుకు చూపించలేదని అడిగితే, ఏమో సార్ నిర్లక్ష్యం చేశామని అన్నారు. నేను హెల్త్ డిపార్ట్‌మెంట్ వారిని పిలిచి ఆప్తమాలజీలో కంటికి సంబంధించిన వైద్యంలో ఏమైనా రిపోర్ట్ ఉందా అంటే లేదన్నారు. గత ప్రభుత్వాలు పని చేసిన తీరిది. ఏదో ఒక దవాఖానా భగవంతుని దయవల్ల నడుస్తోంది. ఈ విధంగా చేయమని నన్ను ప్రజలెవ్వరూ డిమాండ్ చేయలేదు. ఎవరూ మెమొరాండమ్ కూడా ఇవ్వలేదు. ఒక గ్రామంలోనే ఇంత సమస్య ఉంటే రాష్ట్రంలో ఏ విధంగా ఉంటుంది, అని రెండున్నర మాసాలు అనేకమైన రివ్యూలు ఏర్పాటు చేసుకుని, ఒక పటిష్టమైన పద్ధతితో కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. ప్రజలకు సంబంధించిన అనేక సమస్యలను మా ప్రభుత్వం పట్టించుకుంది. అందుకే ప్రజలు మరలా మమ్మల్ని గెలిపించారు. దానిని కూడా అపహాస్యం చేసే పద్ధతిలో, కంటి వెలుగు కార్యక్రమం మంచిది కాదని వారు చెప్పే ప్రయత్నం చేశారు. అది వారికే మంచిది కాదు. వారు మాట్లాడిన మాటలు ప్రజలు విన్నారు. నేను మాట్లాడిన మాటలు కూడా ప్రజలు వింటున్నారు. జాగ్రత్త వెంకట రమణారెడ్డి గారూ! ప్రజలు తగిన శిక్ష విధిస్తారు. ఆ విధంగా ఉన్నవి లేనివి మాట్లాడకూడదు. ఇప్పటికే ఒక కోటి ముప్పై రెండు లక్షల మందికి కంటి పరీక్షలు జరిగాయి. అందులో దాదాపు ఎనిమిది లక్షల మందికి .....

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర):- అధ్యక్షా, గౌరవ గవర్నరు గారికి ధన్యవాదాలు చెప్పే విషయమై చర్చ జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా, మా సభ్యులు కొన్ని అంశాలు సభ దృష్టికి తీసుకువచ్చారు. గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో చాలా సీనియర్ సభ్యులు. గౌరవ సభ్యులు వెలువెత్తిన అంశాలపై వివరణ ఇచ్చే విధంగా, రాష్ట్రానికి ఈ సభ ద్వారా విషయాలను తెలియజేసే విధంగా మాట్లాడవచ్చు. కానీ, పదే పదే గౌరవ శాసన సభ్యుల్ని, మీరు ఈ రకంగా మాట్లాడకూడదు, ఆ రకంగా మాట్లాడకూడదు, మీరు ఇలా మాట్లాడకుండా ఉంటే బాగుండేదని ఎత్తిపొడిచినట్లుగా మాట్లాడినటువంటి విధానం సభా నాయకుడిగా వారి హుందాకు తగినది కాదని నేను భావిస్తున్నాను.

రైతు సదస్సులు, రెవెన్యూ రికార్డుల అప్‌డేట్స్ గురించి వారు మాట్లాడారు. నేను కూడా ఒక్కవిషయం వారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. భూ రికార్డుల ప్రక్షాళన ఈ రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎవరూ చేయలేదు, మేమే చేశామని అనడం కరెక్ట్ కాదని నేను భావిస్తున్నాను. గత ప్రభుత్వాల సమయంలో కూడా ప్రతి సంవత్సరం రెవెన్యూ సదస్సులు జరుగుతూనే ఉండేవి. భూ సర్వేలు ఈ మధ్య కాలంలో చేశారా అంటే మీరు కూడా ఇప్పటి వరకు చేయలేదు కదా. ప్రతి సంవత్సరం చేయాల్సిన రెవెన్యూ రికార్డుల అప్‌డేట్స్‌ను బంద్ చేసి నాలుగు సంవత్సరాలకి సంబంధించి చివరి సంవత్సరం చేశారు. మంచి కార్యక్రమమే చేస్తున్నారు. కానీ, సభ్యులు చెప్పిన దానికి మీరు అంతకు ముందు ఎప్పుడూ చేయలేదని అంటే అది కరెక్ట్ కాదు. కంటి వెలుగు కార్యక్రమం గురించి వార్తా పత్రికల్లో వ్రాసారని మీరే చెప్పారు. ఆ విషయమై మా ప్రమేయం లేనప్పటికీ, సెక్రటరీ గారు కూడా వివరణ ఇచ్చారు. పత్రికల్లో వచ్చిన అంశాలను ప్రజలు చర్చిస్తారు. ఆ అంశాలను సభ్యులు సభ దృష్టికి తీసుకు వచ్చారు. ఆ విధంగా కాదని చెప్పొచ్చు. కానీ, ఆ అంశాన్ని ఎత్తి పొడిచే విధంగా మాట్లాడడం కరెక్ట్ కాదని నేను భావిస్తున్నాను.

కె. చంద్రశేఖర రావు:- అధ్యక్షా, సభ్యులు చెప్పిన దానికే నేను వివరణ ఇచ్చాను. కానీ, నేను వేరే విధంగా చెప్పలేదు. ఉన్నది ఉన్నట్లు చెబితే వారికి డైజెస్ట్ కాకపోతే నేను ఏమీ చేయలేను. మీరంతా శుభపరచి రెవెన్యూ అంతా సరి చేస్తే జరిగిందేమిటి? రెవెన్యూ వారు లంచాలు తీసుకుంటున్నారు. దాని వలన రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని వారి సభ్యులే స్వయంగా అన్నారు. మీరు అన్ని పనులు సరిగ్గా చేస్తే ఆ పరిస్థితి ఎందుకు ఉంది? ఆ విధంగా జరగలేదు. మీరేమీ చేయలేకపోయారు. మీరు ప్రయత్నం చేశారు. కానీ, మీవల్ల కాలేదు. దానిని మీరు అంగీకరించలేమంటే మేము చేయగలిగిందేమీ లేదు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- రెవెన్యూ రికార్డుల సమస్యలను సంపూర్ణంగా పూర్తి చేసినప్పుడు ఏ రకమైన సమస్య లేకుండా ఉండాలి కదా. ఇంకా ఆ కార్యక్రమం పూర్తి కాలేదు. పెండింగ్‌లో ఉంది.

శ్రీ కె. చంద్రశేఖర రావు:- విక్రమార్క గారూ, మీరు వినాలి. ఇంతకు ముందు నేను చాలా స్పష్టంగా చెప్పాను. It was totally neglected. ప్రజలను, రైతులను వారి ఖర్మానికి వారిని వదిలేశారు. వారు అనుభవించిన బాధలు వర్ణనాతీతం. వారు సర్వేల గురించి మాట్లాడారు. ఇంతకు ముందు సర్వేయర్లు ఉన్నారండి? మీ పరిపాలనలో అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు ఉన్నారండి? వ్యవసాయాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారు. రైతులకు సంబంధించి చాలా నిర్లక్ష్యం జరిగింది. ఇది వాస్తవం. తమరు వ్యవసాయ శాఖ మంత్రిగా పదిహేను నుండి పదహారు వందల మంది ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లను రిక్రూట్ చేసి అపాయింట్ చేశారు. ప్రమోటీలతో కలిపి మొత్తం 2,800మంది ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లను నియమించాము. మొన్నీమధ్య కూడా సర్వేయర్లకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చాము. విక్రమార్క గారూ, Government is a continuous process. ఆ కంటిన్యూస్ ప్రాసెస్‌లో జరిగినటువంటి నిర్లక్ష్య వైఖరిని నేను చెప్తున్నాను. తప్పేంటండి? రోగం తెలిస్తే కదా మందు వేసుకునేది. హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో కళ్లకు సంబంధించి ఒక్క రికార్డు కూడా లేదు. అందుకే మేము కంటి వెలుగు కార్యక్రమం తీసుకురావాల్సి వచ్చింది. అదే విధంగా ఇ.ఎన్.టి. హాస్పిటల్ పేరుకు మాత్రమే ఉంది. కానీ, పటిష్టంగా లేదు. ఇప్పుడు ఇ.ఎన్.టి. అండ్ డెంటల్ డాక్టర్స్ టీమ్ కూడా తయారవుతోంది. ఒక బ్రహ్మాండమైన పాతలాజికల్ టీమ్ ద్వారా ప్రతి వ్యక్తి యొక్క రక్త నమూనాను రికార్డ్ చేసి, కంప్యూటరైజ్డ్ చేసి ప్రతి ఒక్కరి యొక్క హెల్త్ ప్రొఫైల్, ప్రతి తాలూక, ప్రతి మండలం, ప్రతి జిల్లాలో నివసించే ప్రజల హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలనే దిశగా ప్రభుత్వ ప్రయత్నాలు జరుగుతున్నాయి. గతంలో ఇటువంటి ప్రయత్నం కాదు కదా, ఆలోచన కూడా లేదు. నేను జరిగిందే చెప్తున్నాను. కంటి వెలుగు కార్యక్రమం ఇంత బ్రహ్మాండంగా జరుగుతుంటే, మీ సభ్యుడే ఎత్తి పొడిచినట్టు మాట్లాడాడు. నిన్న కాకమొన్న సునేత్ర కార్యక్రమం ఒరిస్సా ప్రభుత్వం వారు ప్రారంభించారు. మన రాష్ట్రంలో చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఇతర రాష్ట్రాల వారు కూడా కాపీ కొడుతున్నారు.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి:- సార్, మీరే ఆపరేషన్లు జరగలేదని అంటున్నారు.

SRI K. CHANDRASEKHAR RAO:- Mr. Venkat Reddy, again I am trying to set you right. What you are saying is not right. ప్రభుత్వ పరంగా కంటి వెలుగుకు సంబంధించి ఆపరేషన్లు మొదలు పెట్టలేదు. I am monitoring. మీరు అపోహ పడితే మేము చేసేది ఏమీ లేదు. నిరుద్యోగ భృతి ఎప్పుడు ఇస్తారు, ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు ఎప్పుడు పెంచుతారు అని వేరే విషయాలు మాట్లాడారు. మీకంత తొందరపాటు ఎందుకండీ, తప్పకుండా మేము చేస్తాము. మేము చేయకపోతే ఎన్నికల సమయంలో వాగ్దానాలు ఎందుకు చేస్తాము? ఒకేసారి రుణ మాఫీ చేస్తామని మేము చెప్పామా? మీరు చెప్పారు. ప్రజలు మీ మాటలను పరిగణనలోకి తీసుకోలేదు. పోయినసారి చేసినట్లు ఇప్పుడు కూడా రుణ మాఫీ మేము చేస్తాము. రెండు విడతలు చేయాలా, మూడు విడతలు చేయాలా, ఒకేసారి చేయాలా అనేది ఆలోచించి రైతులకు ఇబ్బంది రాకుండా మేము చేస్తాము. రైతు రుణ మాఫీ చేశారు, కానీ, వారి వడ్డీలకే సరిపోలేదని గతంలో ఇదే పార్టీ వారు చాలా ఉపన్యాసాలు ఇచ్చారు. మేము రుణ మాఫీ చేయకపోతే మాకు ఎలా మ్యాన్‌డేట్ వచ్చింది? ఆ విధంగా చేసి ఉంటే, ఈ ప్రభుత్వం గతంలోనే ఏమీ చేయలేదు, ఇప్పుడు ఏమి చేస్తారని రైతులు మమ్మల్ని తిప్పి కొట్టేవారు. పోయినసారి మేము 63 సీట్లతో గెలిస్తే, ఈ సారి మరో 25 సీట్లు జోడించి 88 సీట్లతో గెలిచాము.

1.30 ము. What you have propagated and what you have tried to propagate and mislead the people proved to be incorrect. కాబట్టి, ఇప్పుడు కూడా మీరు పంథా మార్చుకోవాలని సలహా ఇస్తున్నాను. మేము మార్చుకోము అంటే నేను చేయగల్గిందేమీ లేదు. అది మీ ఇష్టం. ఇంత తొందరపాటు ఉంటుందా? మా ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన తర్వాత లెక్క, ఆచారం, మంచి, చెడ్డా,

మేము చేసిన వాగ్దానాలకు ఖర్చు ఎంత అవుతుంది అవన్నీ లెక్క చూసుకొని అమలు చేస్తాము కదా. మేం చెప్పిన వాగ్దానాలను ఎప్పుడు అమలు చేస్తారని అడిగితే ఎలా? రేపు పొద్దుగాల వరకు చేస్తామని మేము చెప్పామా? మా పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి అంశాన్ని వందకు వంద శాతం తు.చ. తప్పకుండా అమలు చేస్తాము. నిన్న గవర్నర్‌గారి ప్రసంగంలో కూడా పటిష్టంగా చెప్పాము. మా దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను మేనిఫెస్టోలో చెప్పలేదని ఊరుకోకుండా వాటిని కూడా నెరవేరుస్తామని చెప్పాము. దశాబ్దాల తరబడి అభివృద్ధి పథకాలను గత ప్రభుత్వాలు పెండింగ్ పెట్టి వాళ్ల ఖర్మకు వాళ్లను వదిలేసి నిర్లక్ష్యం చేశాయి. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధికి సంబంధించి ప్రజలకు కొంతవరకు నమ్మకం వచ్చింది.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను కూడా అవసరమైన చోట అంటే నియోజవర్గానికి రెండు మూడు యూనిట్లు వస్తాయి. మండలాలవారీగా చిన్న, పెద్ద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పరిస్థితిని బట్టి ఏర్పాటు చేస్తాము. మేము ఏది పడితే అది చెప్పలేదు. గత పాలకులు వారి హయాంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరిపితే అందులో భయంకరమైన కుంభకోణాలు జరిగాయని ఇదే శాసనసభలో నేను చెప్పాను. అందుకే హౌసింగ్ కార్పోరేషన్‌ను మా ప్రభుత్వం రద్దుచేసి మా ఆలోచన ప్రకారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మిస్తున్నాము. ఎన్నికల సభల్లో కూడా నేను కుండ బద్దలు కొట్టినట్లు ప్రజలకు చెప్పిందేమిటంటే గత పాలకులు అంటే కాంగ్రెస్ కానీ, టిడిపి కానీ ఇండ్లు కట్టినప్పుడు ప్రజలకు ఫ్రీగా ఇండ్లను ఇవ్వలేదు. అందులో కొంత లోన్ కాంపోనెంట్ విధానాన్ని పెట్టారు. గతంలో శాసనసభ్యులుగా తమరు, నేను పని చేశాం కాబట్టి ఆ విషయం తమరికి కూడా తెలుసు. లోన్ రీ-పేమెంట్ చెయ్యని లబ్ధిదారుల ఇండ్లకు మండలాధికారులు వచ్చి దర్వాజాలు తీసివేయడం, వారు పారిపోవడం, మనం వాళ్లను అడ్డుకోవడం వంటివన్నీ జరిగాయి. పేదల ఇండ్ల రుణాలకు సంబంధించి గత పాలకుల హయాంలో పెండింగులో ఉన్న నాలుగు వేల కోట్ల రూపాయల బకాయిలను మేం మాఫీ చేశాము. మేము కడుతున్న ఇండ్లకు వంద శాతం పూర్తి సబ్సిడి ఇవ్వడంతోబాటు పటిష్టమైన నిర్మాణాలను చేయిస్తున్నాము. డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు కొంచెం ఆలస్యం అవుతుందని ఎన్నికల ప్రచార సభల్లోనే నేను చెప్పాను. ఇండ్ల నిర్మాణాలు ఆలస్యమైనా మంచిగా కట్టుకుందామని చెప్పాను. గతంలో ఎట్లా జరిగిందంటే ఇకట్లోకి బాణం వేసినట్లు ఉండేది. ఈ రాష్ట్రంలో ఎన్ని ఇండ్లు కట్టాలనే లెక్క ఉన్నదా? కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ వాళ్లు ఇచ్చిన లెక్కల ప్రకారం వాళ్లు మేము కట్టినామని చేసుకున్న ప్రచారం ప్రకారం ఆ ప్రభుత్వాలు ఇండ్లు నిర్మాణం చేయించి ఉంటే ఇప్పుడు మేం ఇండ్లు కట్టే అవసరమే ఉండేది కాదు. ఆ ఇండ్లు ఎక్కడికి వెళ్లాయి, ఏమయ్యాయి? మంథని నియోజకవర్గంలో మేము విచారణ చేయిస్తే 140 ఇండ్లు నిర్మాణం అయ్యాయి. కానీ, అక్కడ కేవలం వంద కుటుంబాలు మాత్రమే ఉంటే, 140 ఇండ్లు కట్టారు. మళ్లీ ఇప్పుడు మనమందరం కలిసి మంథని నియోజకవర్గానికి వెళ్దామా? ఇప్పుడు కూడా అక్కడ కొంత మంది ఇండ్లు లేనివారున్నారు. What happened to those houses? మా ప్రభుత్వంలో ఆ విధంగా జరగడానికి వీలులేదు, కచ్చితంగా జరగనివ్వము.

ఈ మధ్య కాలం నుంచి భూ రికార్డుల ప్రక్షాళన గురించి మనం మాట్లాడుతున్నాము. ఎందుకు పాస్‌బుక్కులు పెండింగ్‌లో ఉంటున్నాయి, దీని మూలం ఎక్కడ ఉన్నది. Why it is not being updated? దీనికి కారణం ఎవరు. విఆర్వోకు చిత్తశుద్ధి ఉంటే రికార్డు తీసుకొని రమ్మంటే ఆయిదురోజుల్లో తీసుకొని రాడా అని అడుగుతున్నాను. నెగ్లిజెన్స్ అనేది గత పాలకుల హయాం నుంచి వచ్చింది.

కొత్తపంచాయతీరాజ్ చట్టాన్ని ఇదే సభలో పాస్ చేశాము. చాలా కఠినంగా ఆ చట్టాన్ని రూపొందించడం జరిగింది. గ్రామాలు చాలా ఘోరంగా చెత్త కుప్పల్లాగా మురికిగా ఉన్నాయి. సర్పంచ్‌లు పని చేయరు, వార్డు మెంబర్లు పనిచేయరు, పంచాయతీ సెక్రటరీలు పని చేయరు. ఎవరికి బాధ్యత లేదన్నట్లుగా వ్యవహరిస్తారు. ప్రభుత్వ పరంగా గ్రామంలో చాలా మంది ఉంటారు, వాళ్లు కూడా పని చేయరు. ఇన్ని దశాబ్దాల తర్వాత కూడా గ్రామాలు ఎందుకు మురికికూపాల్లాగా ఉన్నాయి. జిల్లేడు చెట్లు, సర్కార్ తుమ్మచెట్లు, పాడుబడ్డ ఇండ్లు, కూలిపోయిన ఇండ్లకు డెబ్రిస్

తీయరు. పాడుబడ్డ బావులను పూడ్చివేయరు, బోర్లల్లో పిల్లలు పడి చనిపోతుంటారు. ఇవన్నీ టీవీలలో, పత్రికలలో వస్తుంటాయి. వాటన్నింటిని నివారించాలని చాలా పటిష్టమైన పంచాయతీరాజ్ చట్టాన్ని తెచ్చాము. మేము రిక్రూట్ చేసినటువంటి తొమ్మిదిన్నర వేల పంచాయతీ కార్యదర్శులకు పోస్టింగ్ డైరెక్ట్‌గా ఇవ్వకుండా మూడు సంవత్సరాల పాటు ప్రొబేషన్ పీరియడ్‌ను పెట్టాము. వాళ్లు భయంతో, భక్తితో పని చేయాలి. లక్ష్యాలు నెరవేరుస్తేనే ప్రభుత్వం విధించిన కండీషన్ల ప్రకారం పని చేస్తేనే వారికి రెగ్యులర్ అవుతుందనే కండీషన్‌ను పెట్టాము. ప్రజలకు ధైర్యం కావాలి. చెత్తను రోడ్డు మీద వేస్తే రూ.500 జరిమానా వేస్తామని చట్టం తెచ్చాము. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల కంటే ముందు చట్టం పాస్ అయింది. దానికి సంబంధించిన చర్చలో స్వయంగా నేనే పాల్గొని వివరాలు చెప్పాను. మేము ఎన్నికలకు వెళుతున్నామని తెలిసి కూడా సాహసం చేసి ప్రజలకు కూడా రూ.500ల పన్ను విధించాము. వంద శాతం తమరికి హామీ ఇస్తున్నాను. మధ్యలో ఎన్నికల కోడ్ అడ్డం వస్తాయి. నాలుగు రోజులైతే రాష్ట్రంలో మళ్లీ ఎమ్మెల్సీ కోడ్ వస్తుంది. ఆ తరువాత లోక్‌సభ ఎన్నికల కోడ్ వస్తుంది. కొన్ని ఇంప్లిమెంట్ కావాలంటే ఆ కోడ్‌లన్నీ దాటిపోవాలి. మే నెలలో లోక్‌సభ ఎన్నికలు పూర్తి అయిపోతే కచ్చితంగా పంచాయతీరాజ్ చట్టాన్ని అమలుచేస్తే కొద్దిరోజులు ఆ శాఖను నా వద్ద పెట్టుకొని అయినా వందకు వంద శాతం చాలా కఠినంగా అమలు చేస్తాము. మే, జూన్, జులై, ఆగస్టు నెలల తర్వాత కండ్లు మూసుకొని ఈ రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లినా పరిశుభ్రంగా కనపడాలి. పిచ్చిమొక్కలు, శిథిలాలు ,డెబ్రీస్ కనపడకూడదు. దోమలు కుట్టకుండా ఉండే గ్రామంగా ఉంచేందుకు చర్యలు తీసుకొని అమలు చేయిస్తాము. ఈ విషయంలో గౌరవ శాసనసభ్యులందరూ సహకరించాలని కోరుతున్నాను. మనందరం కలిసి పని చేస్తేనే ఈ పనులు అమలవుతాయి తప్ప ప్రభుత్వంలో ఒక అధికారి, ముఖ్యమంత్రి చేస్తే కాదు. ఏ నియోజకవర్గ శాసనసభ్యులు ఆ నియోజకవర్గంలో దయచేసి ఎన్నికైన సర్పంచ్‌ను, వార్డు మెంబర్లను, ప్రజలను ఎడ్యుకేట్ చేసి ఇది మన కోసం జరిగే మంచి పని అని చెప్పి వాళ్లను కూడా అందులో భాగస్వాములను చేయాలని కోరుతున్నాను.

రెండు, మూడు విషయాలను స్పష్టంగా మేము చెప్పదలచుకున్నాము. పోడు భూముల విషయం గురించి చెప్పారు. వాటిని పెండింగ్ పెట్టింది కూడా గత పాలకులే. మళ్లీ నేను ఏమన్నా అంటే ఎత్తి పొడుస్తున్నానంటారు. ఎక్కడ నుంచి ఈ పెండెన్సీ వచ్చింది? మీరున్నప్పుడే క్లియర్ చేస్తే పోయేది కదా! నిజామాబాద్ జిల్లాలో ఫారెస్ట్ భూములు, అసైన్‌మెంట్ సర్టిఫికేట్లు వీరి హయాంలోనే ఇచ్చారనేవిషయం సభాపతి గారికి కూడా తెలుసు. దానికి పరిష్కారం రావాలి. ప్రభుత్వం అందరి రైతులకు ఇచ్చినట్లు రైతుబంధు పథకాన్ని మాకు ఇవ్వండి సార్ అని అడుగుతున్నారు. నిన్న గిరిజన శాసనసభ్యులు నా వద్దకు వచ్చారు. నేను ఎన్నికల మేనిఫెస్టోలో మరియు ఎన్నికల ప్రచార సభల్లో కూడా చెప్పిందేమంటే నేనే స్వయంగా చీఫ్ సెక్రటరీ టు విఆర్వో వరకు ఉండే విధంగా, రెవెన్యూ సెక్రటరీగారు, చీఫ్ సెక్రటరీ గారు, అటవీ పిసిసిఎఫ్ గారిని తీసుకొని వచ్చి ప్రజా దర్బారు మాదిరిగా పెట్టి పోడు భూములు, అటవీభూములకు సంబంధించి ఒకేసారి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని చెప్పాము.

మరొక విషయాన్ని నేను ప్రజలకు స్పష్టంగా మనవి చేస్తున్నాను. నిన్న శాసనసభ్యులు వచ్చినప్పుడు నేను అదే మాట చెప్పాను. అడవులను పరిరక్షించే బాధ్యత మన మీద ఉన్నది. అవి పోతే మనమేమి చేయలేము. మన వల్ల ఏమీ కాదు. హైదరాబాద్‌లో అక్కడక్కడ ఆక్సిజన్ క్లబ్‌లు వస్తున్నాయి. ఢిల్లీలో ఇది వరకే వచ్చాయి. డబ్బులు పెట్టి గదిలోకి వెళ్లి ఆక్సిజన్‌ను పీల్చుకొని రావాలి. ఆక్సిజన్‌ను కొనుక్కునే దుస్థితి మంచిది కాదు. మనం ఎంత వెల్త్ క్రియేట్ చేసినా, ఎన్ని వేల లక్షల కోట్ల రూపాయలు ఇచ్చినా బ్రతకగలిగే పరిస్థితి సమాజానికి లేకపోతే ఎవరికి కూడా శ్రేయస్కరం కాదు. మనం ఉండము కానీ, మన తరువాత తరం ప్రజలు ఉంటారు. కాబట్టి, ప్రజలు జీవించగలిగే పరిస్థితి ఉండాలి. అడవులు ధ్వంసమయ్యాయి. ఎవరి పీరియడ్‌లో అయ్యాయనే విషయం చెబితే మళ్లీ నేను ఎత్తిపొడిచానని అంటారు. ఏమేమి జరిగిందో చరిత్ర అందరికి తెలుసు. నేను ఇటీవల రెవ్యూ మీటింగ్‌లో చాలా సీరియస్‌గా చెప్పాను. కలప దొంగల భరతం పడుతున్నాము. Professional offenders ని పి.డి. యాక్ట్ ద్వారా అరెస్ట్ చేయమని ఉత్త

ర్వులు ఇచ్చాము. వంద శాతం దాన్ని చాలా stringentగా strictగా ఇంప్లిమెంట్ చేస్తాము. రాబోయే రోజుల్లో ఒక్క చెట్టును కూడా ఎవరూ కొట్టకుండా చేస్తాము. కలప స్మగ్లర్లు ఎక్కడెక్కడ ఉన్నారో గుర్తించాము. 459మంది ఉన్నారని లిస్టు కూడా వచ్చింది. Professional offenders ఎక్కడున్నారో ఆ ప్రాంతాల లిస్టులన్నీ వచ్చాయి. చాలా కఠినంగా ఆ విషయంలో వ్యవహరించబోతున్నాము. ఎట్టి పరిస్థితుల్లో ఉక్కుపాదంతో కలప స్మగ్లింగ్ చేసే వారిని అణచివేస్తాము. అడవుల పెంపకాన్ని ముందుకు తీసుకొని పోతాము.

పోడుభూముల వ్యవహారంలో దీన్ని ఎక్కడో ఒకచోట అరికట్టాలి. ప్రతిసంవత్సరం పక్క రాష్ట్రమైన చత్తీస్‌ఘడ్ నుంచి గుత్తికోయలు రావడం, మన కోయల హక్కులు హరించే విధంగా వాళ్లు గుడిసెలు వేయడం, అడవులను నరకడం ఇదే ఆనవాయితీగా మారిపోయింది. దీనికి ఎక్కడో ఒకచోట స్వస్తి పలకాలి, ముగింపు రావాలి. ఇక్కడ ఉన్న వాటిని రక్షిస్తూనే భవిష్యత్‌లో అడవుల నరికివేత అరికట్టాలి.

1.40 మ. గౌరవ గిరిజన శాసన సభ్యులకు నేను చెప్పడం జరిగింది. త్వరలోనే రాష్ట్రంలో ఉన్న గిరిజన ప్రజా ప్రతినిధులను - గిరిజన ఎంఎల్ఏలను, ఎంఎల్‌సిలను, ఎంపిలను సవమావేశానికి పిలిచి, నేనే స్వయంగా మాట్లాడుతాను. అందరం కలిసి భవిష్యత్తులో అడవులను నరకకుండా పరిష్కారం చేద్దామని చెప్పాను. ఈ సందర్భంలో ప్రజలకు ఒక అపోహ ఉంటుంది. దానిని దూరం చేయవలసిన బాధ్యత మనందరి మీద ఉంటుంది. అటవీ చట్టాలు మన పరిధిలో ఉండవు, అవి చాలా కఠినంగా ఉన్నాయి. అవి పార్లమెంటు చేసిన చట్టాలు. సుప్రీం కోర్టు ప్రాధికార సంస్థలు కూడా దానిని క్లోజ్‌గా మానిటరింగ్ చేస్తూ ఉంటాయి.

మన దేశంలో CAMPA క్రింద సుమారు రూ.50,000 కోట్ల నిధులు సుప్రీం కోర్టు డైరెక్షన్‌లో అక్కడ పడి ఉన్నాయి. అవి విడుదల చేయమని కోరితే, కేంద్ర ప్రభుత్వం మెల్ల మెల్లగా విడుదల చేస్తూ ఉన్నది. ఈ మధ్యనే చట్టం పాసైంది. ఇప్పుడు డబ్బులు వచ్చే ఆస్కారముంది. మన రాష్ట్రానికి సంబంధించి రెండున్నర వేల కోట్ల రూపాయలు CAMPA క్రింద కేంద్ర ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. అవన్నీ ఇప్పుడు రిలీజ్ అవుతాయి. అధ్యక్షా, నేను ఈ మాట ఎందుకు చెబుతున్నానంటే, అందులో RoFR (Recognition of Forest Rights) పట్టా ఇచ్చినా, అది పోడు వ్యవసాయమైనా, దానిని ప్రభుత్వం గుర్తించినా, వారికి ఏమైనా సహకారం ఇచ్చినా కూడా దానియొక్క ఓనర్‌షిప్ మాత్రం మారదు. అవి అటవీ భూములుగానే పరిగణించబడతాయి తప్ప, వాటికి పట్టాలు రావు. ఎవరూ కూడా ఇప్పించలేరు. అది కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇవ్వలేదు, ఏ పార్టీ కూడా ఇవ్వలేదు. వారి చేతికి ఒక కాగితం ఇచ్చారు తప్ప ఏమీ ఇవ్వలేదు.

RoFR గాని, ఇంకొకటి గాని ఇస్తే forest like crops వేసుకొని వారు బ్రతుకొచ్చు. ఏ పండ్ల తోటలో పెట్టుకొని వారు జీవనం సాగించవచ్చు అనేదే చట్టం చెబుతుంది తప్ప, అంతకన్నా చెప్పదు. కాబట్టి ఆ అటవీ భూముల యొక్క ఓనర్‌షిప్ ఎట్టి పరిస్థితుల్లో మారదు. కాని అందులో జీవిస్తున్న పేదవారు ఎవరైతే ఉన్నారో, వాళ్లకు కచ్చితంగా ఒక రక్షణ ఇవ్వాల్సిన బాధ్యత మన మీద ఉంది. ఇప్పుడు ఎంతవరకు అయితే వారు ఆక్రమించి ఉన్నారో, దున్నుకుంటూ ఉన్నారో వారిని కాపాడే ప్రయత్నం చేద్దాం. అలాగే భవిష్యత్తులో ఆక్రమణలు జరగకుండా, అడవులు నాశనం కాకుండా చూడవలసిన బాధ్యత మన మీద ఉంటుంది. దానికోసం త్వరలో కార్యాచరణ ప్రణాళిక ప్రకటించి, ఈ టర్మ్‌లో వంద శాతం వరకు ముగింపు తీసుకొస్తాం. వీలైతే ఒక సంవత్సరంలోపే దానిని జీరో కూడా చేస్తామని నేను ఆ పేద గిరిజన రైతులకు హామీ ఇస్తున్నాను.

అధ్యక్షా, సభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి గారు గవర్నర్ ప్రసంగంలో కొన్ని వివరాలు లేవని అన్నారు. ఉండవండీ. ఉండటానికి ఆస్కారమే లేదు. అది బడ్జెట్ డాక్యుమెంట్ కాదు కదా సార్. గవర్నర్ ప్రసంగంలో గాని, రాష్ట్రపతి ప్రసంగంలో గాని వివరాలుండవు. నేను ఎనిమిది సార్లు ఎంఎల్ఏ అయినా, ఐదుసార్లు ఎంపి అయినా, కేంద్రంలోను మంత్రిగా ఉన్నాను. ఆరోజు నాకు రాష్ట్రపతి ప్రసంగం వినే భాగ్యం కలిగింది. Broad perspective of the Government చెబుతారు, minute details చెప్పరు.

It is not a budget document. లెక్కలు, ఆచారాలు, పత్రాలు, ఫిగర్స్ అవన్నీ ఉండవు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం ఏమి చేస్తుందనే స్థూలమైన విషయాల గురించి చెబుతుంది తప్ప, గవర్నర్ ప్రసంగంలో అన్నీ చెప్పరు. అసలు ఉండాలని ఆశించడం మంచిది కాదు. మన గవర్నర్ గారి ప్రసంగం చాలా గొప్పగా ఉన్నది. ఏమి ఉండాలో అదే ఉన్నది, ఏది ఉండకూడదో అది లేదు. కాబట్టి ఎటువంటి అనుమానాలు, అపోహలు అవసరం లేదు.

నేను ఒక చిన్న మాట చెబుతాను, ఏమి అనుకోవద్దు. కొన్ని విషయాలు మనదేశంలో రొటీన్ అయిపోయాయి. ఒక ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతుంది. మీడియా పాయింట్ దగ్గరికి వెళితే, ఆహా బడ్జెట్, ఓహో బడ్జెట్, ఇటువంటి బడ్జెట్ చరిత్రలో రాలేదని అధికార పార్టీ శాసన సభ్యులందరూ అంటారు. ప్రతిపక్ష శాసన సభ్యులు మాత్రం బడ్జెట్ సప్పగా ఉన్నది, ఇది విద్యార్థుల వ్యతిరేక బడ్జెట్ అని, మరొకటని అంటారు. Sir, from 1947 to now, it has become a regular feature. Is it good for the democracy? ఇది మంచిదా? ఒక బడ్జెట్‌లో ఒక్క మంచి పని కూడా ఉండదా? దానిని అప్రిషియేట్ చేయరు. డెమోక్రసీ యొక్క మెచ్యూరిటీ లెవెల్స్ పెరగాలి. నేను కూడా ఒక రాజకీయ కార్యకర్తగా, ఇన్ని సంవత్సరాలు సుదీర్ఘంగా పనిచేసిన వ్యక్తిగా మనవి చేస్తున్నాను. ఈ భేషజాలు పనికిరావండీ. ఈ స్టీరియో ఫోనిక్ విమర్శలు, పాగడ్తలు పనిచేస్తున్నాయా అంటే, పనిచేయడం లేదు. కాని మనం దాని నుంచి బయటకు వస్తలేము. బయటకు రావలసిన అక్కెర ఉన్నది. కొత్త తరం నాయకులైనా దీనిమీద కసీసం డైనమిక్‌గా ఆలోచించి రావాలి. We should come up above all these things. అది నేను ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాను, ఆశ కూడా ఉంది. రొటీన్ విమర్శలు కాకుండా ప్రాక్టికల్‌గా మాట్లాడటం మంచిది.

ఇంతకు ముందు సభ్యులు బలాలా గారు ఐటి పార్క్ మలక్‌పేట ఓల్డ్ సిటీలో పెట్టాలని, అలాగే పియాలు, సున్నీల గురించి, ఇతర సమస్యల గురించి మాట్లాడారు. సభ్యులు రాజాసింగ్ గారు డ్రగ్స్ విషయం గురించి చెప్పారు. కేసీఆర్ కిట్ పథకానికికేంద్రప్రభుత్వం ఎంత వరకు నిధులు మంజూరు చేస్తుందని అడిగారు. ఎందుకంటే ఇచ్చిందేమో చెప్పుకుందామని ప్రయత్నం చేస్తున్నారు. కేసీఆర్ కిట్‌లో కేంద్రప్రభుత్వం వాటా ఉందనే భ్రమలో ఆయన చెప్పారు. ఐదు నయా పైసలు కూడా లేవు. అచ్చంగా మన సొమ్మే, మన రాష్ట్ర బడ్జెట్టే. కేంద్రంతో సంబంధమే లేదు.

సమస్య వచ్చేది ఎక్కడంటే, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ గారికి, నాకు రెండుసార్లు వాదన జరిగింది అధ్యక్షా. నేను పోయినప్పుడల్లా ఆయన కాగితం ఇస్తూ ఉంటారు. ఆ కాగితంలో ఫస్ట్ సెంటెన్సే 'Telangana State did not join the Ayushmaan Bharat Scheme' అని ఉంటుంది. ఆయుష్మాన్ భారత్ అని కేంద్రప్రభుత్వం కొత్తగా పథకం ప్రవేశపెట్టింది. అన్ని రాష్ట్రాలను అందులో చేరాలని కోరింది. కానీ మనం చేరలేదు. ఎందుకంటే అందులో డిస్‌అడ్వాంటేజ్ ఉంది. ప్రజలకు లాభం కన్నా కీడే ఎక్కువగా జరుగుతుంది. అధ్యక్షా, ఎవరూ ఏ పథకం తీసుకొచ్చినా చరిత్రలో వాళ్ల పేరు నిలిచిపోతుంది, దానిని ఎవరూ కాదనలేరు. తుడిచేయలేరు.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ పథకం తీసుకొచ్చారు. It is a very good scheme; definitely it is a very good scheme. మాకు భేషజాలు లేవు. మంచిని మంచి అని ఒప్పుకోవాలి. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆలోచన వచ్చింది, ఎవరో అధికారులు ఆయనకు చెప్పారు. మంచి ఆలోచన చేశాడు. ఇప్పుడు కేంద్రం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం కంటే, ఇది ఎన్నో రెట్లు మెరుగైన పథకం. మేము గత నాలుగున్నర ఏళ్లు అదే పథకాన్ని యథాతథంగా కొనసాగించాము. దానిని ముందుకు తీసుకొని పోతున్నాం. ఇప్పుడు కూడా ముందుకు తీసుకొని పోతాం. నేను మోదీ గారికి అదే చెప్పాను, అయ్యా! ఈ పథకాన్ని మేము ప్రవేశపెట్టలేదు, వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు సిఎంగా ఉన్నప్పుడు తీసుకొచ్చారు. అది చాలా చక్కగా ఉంది. దానిని ఇంకొంచెం బెటర్‌గా చేసుకుంటున్నాం. దానికి అడిషన్ చేస్తూ ఉన్నాం. ఆయన '108' సర్వీసు పెట్టారు, దానికి మేము 'అమ్మ ఒడి' అని పేరు పెట్టి, దాంట్లో కొన్ని యాడ్ చేసి బలోపేతం చేసుకునే ప్రయత్నం చేశాం. కాబట్టి మీది inferior scheme, మేము అందులో చేరబోమని కుండలు బద్దలు కొట్టినట్లు చెప్పాం.

ఇక్కడ బిజెపి పార్టీ వాళ్లు కూడా కొన్ని తమాషాలు మాట్లాడుతారు అధ్యక్షా. మేము ఇన్ని డబ్బులు, అన్ని డబ్బులు ఇచ్చామని అంటారు. మీరు ఇచ్చింది ఏందో నాకు అర్థం కాదు. మా హక్కు అది. Central devolution is a right of all the 29 States in the Country. కేంద్ర పన్నులలో వాటా, అది రాజ్యాంగబద్ధమైన హక్కు, కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా తప్పనిసరిగా ఇవ్వవలసిందే. కాబట్టి ఆ భ్రమలో నుంచి బిజెపి వారు బయటికి రావాలని కోరుతున్నాను. కెసిఆర్ కిట్‌లో కేంద్ర ప్రభుత్వం వాటా రూపాయి నోటు కూడా లేదు. అచ్చంగా మనదే.

అదేవిధంగా డ్రగ్స్ మన దగ్గర తక్కువ మోతాదులో ఉన్నాయి. రాజాసింగ్ గారూ, అసలు మన స్టేట్‌లో డ్రగ్స్ లెక్కల విషయంలో ఫికర్ చేయకండి. ఆ ఒక్క విషయం మీరు జ్ఞాపకం చేశారు. I am thankful to you. ధూల్‌పేట రిహాబిలిటేషన్ విషయం గురించి వారు చెప్పారు. లాస్ట్ టర్మ్‌లో నేను ధూల్‌పేటకు వస్తానని చెప్పాను కాని రాలేదు. ఫెయిలయ్యాను. I have to accept it. ఈ టర్మ్‌లో తప్పకుండా ధూల్‌పేట ప్రజల దగ్గరకు వచ్చి, మాట్లాడి, వారికి ఏమి చేయాలో ఆలోచించి, వారి సలహా కూడా తీసుకొని, అక్కడ ఉన్న ప్రజలకు రిహాబిలిటేషన్ కల్పిస్తామని నేను మనవి చేస్తున్నాను.

అదేవిధంగా ఇల్లీగల్ బెట్టింగ్స్ కొన్ని జరుగుతున్నాయని సభ్యులు చెప్పారు. తప్పకుండా వాటి మీద కూడా చర్యలు తీసుకుంటాం. గతంలో బస్తీకి ఒక పేకాట క్లబ్, పూటకో క్లబ్ అని ఉండేవి. ఇప్పుడు ఆ క్లబ్‌లన్నీ పోయినవి. గుడుంబా పోయింది. చాలా దరిద్రాలు పోయినవి. ఇల్లీగల్ బెట్టింగ్స్ మీద కూడా తప్పకుండా ఉక్కుపాదం మోపుతాం. దానిమీద ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల విషయంలో ఒకటే మాట మనవి చేస్తున్నాను. 2,70,000 పైచిలుకు ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. సభ్యులు శ్రీనివాస్ గౌడ్ గారి మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోనే 3000 ఇండ్లు నిర్మాణం చేయడం జరిగింది. శాసన సభ్యులు చొరవ తీసుకున్న కొన్నిచోట్ల ఇళ్లు పూర్తయినవి. కొత్త టైప్‌లో వచ్చిన కొత్త పథకం కాబట్టి మేము రెండు మార్పులు చేశాం. ఎందుకంటే, ఇది విచ్చలవిడిగా, తామరతంపగ పోతూ ఉంది. ఇది కరెక్ట్ కాదు. అవినీతి విపరీతంగా ఉందని, దానిని తీసేయాలనుకున్నాం. గౌరవ శాసన సభ్యులకు నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కొందరు సభ్యులు ఓడిపోయారు, కొందరు గెలిచారు. మేము ఒక పాలసీ తీసుకొచ్చాం. గ్రామం అయితే మీరు సెలక్ట్ చేయండి, పట్టణం అయితే ఏరియా సెలెక్ట్ చేయండి, నియోజకవర్గంలో శాసనసభ్యులకే అధికారం ఉంటుంది కానీ, లబ్ధిదారులను మాత్రం మనం ఎంపిక చేయొద్దని, దానికో నిబంధన పెట్టుకున్నాం. అంతకుముందు కచ్చితంగా ఎంఎల్ఏలు లిస్ట్‌లు ఇచ్చేవారు. ఎంఎల్ఏగా ఉన్నంత కాలం నేను కూడా ఇచ్చాను. కానీ దానిలో అవినీతి చోటు చేసుకున్నది. కొన్ని బలహీనతలు ఉంటాయి.

1.50 ప.మ. పరంపర అగదు. అధికారులనైతే మనం కఠినంగా శిక్షించవచ్చు, వారిని జవాబు అడగవచ్చు. లబ్ధిదారులను మనం సెలెక్ట్ చేస్తే ఇబ్బంది వస్తుంది, ఆ చెడ్డపేరు మనకెందుకని గౌరవ శాసన సభ్యులకు కోరాను. లాటరీ పద్ధతి ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నాము. చివరికి ముఖ్యమంత్రి మరియు మంత్రుల నియోజకవర్గాలకి కూడా ఎలాంటి మినహాయింపు లేకుండా, నిర్మించిన గృహాలను లాటరీ పద్ధతి ద్వారా ఇస్తున్నాము. ఇండ్లు కట్టేది పేదవారికైనప్పుడు ఏ పేదవారికైతే మనకు నష్టమేమిటి? ఆ నిర్ణయాధికారాన్ని జిల్లా కలెక్టర్ గారికే ఇచ్చాము. ఏ మాత్రం పొరపాటు జరిగినా కఠినమైన చర్యలు తీసుకుంటామని చెప్పిన విధంగానే చేస్తున్నాము.

హైదరాబాదు శివారు ప్రాంతమైన కొల్లూరులో దాదాపు 15,600 ఇండ్ల నిర్మాణాలు చివరి దశలో ఉన్నాయి. హైదరాబాద్ నగరంలోని అన్నీ కాలనీల్లో 30 వేల ఇండ్ల నిర్మాణం జరుగుతోంది. జిలాల్లో కూడా ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. లక్ష్యం కోసం ప్రణాళికలు జరుతున్నాయి. కాబట్టి, బాధ్యతగల ప్రభుత్వంగా మేము ఒక సాహసం చేయబోతున్నాం. మన రాష్ట్రంలో అసలు నిర్మించవలసిన ఇండ్లు ఎన్ని ఉన్నాయో గ్రామపంచాయితీ కార్యదర్శులను మరియు గ్రామ సర్పంచులను బాధ్యులను చేస్తూ, మే నెల తరువాత రూరల్ ఏరియా నుంచి వంద శాతం రిపోర్టు తెప్పిస్తాం. అవినీతి పోవాలన్నా, స్పష్టత రావాలన్నా తెలంగాణ

రాష్ట్రంలో నిర్మాణం చేపట్టవలసిన ఇండ్లవివరాలు తెలియాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో సర్వే చేస్తే ఎనిమిది లక్షల ఇండ్లు నిర్మిస్తే సరిపోతుందని తేలింది. ఇంకొందరు ఇంకో విధంగా చెబుతున్నారు. గతంలో టిడిపి, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 60, 70 లక్షల ఇండ్లు నిర్మించినట్లు రికార్డులున్నాయి. అన్ని ఇండ్లు నిర్మించిన తరువాత ఇంకా కట్టాల్సిన అవసరం ఏముంటుంది? అందులో ఏదో తమాషా ఉంది.

తెలంగాణ రాష్ట్రంలో పేదల కోసం నిర్మించవలసిన ఇండ్ల నిర్మాణాల సంఖ్యను ఖచ్చితంగా తేలుస్తాం. పార్లమెంటు ఎన్నికలు జరిగిన తరువాత నిర్ణీతమైన గడువుతో అధికారులను బాధ్యులను చేస్తూ, ఖచ్చితంగా గ్రామపంచాయతీలు స్టాటిస్టిక్స్‌ను ఇవ్వాలి. అది గ్రామపంచాయతీల బాధ్యత. ప్రభుత్వం నిర్మించే కాలనీలే కాకుండా, స్వంత స్థలాలు కలిగి ఉన్నవారికి కూడా అయిదు లేదా ఆరు లక్షల రూపాయాలు ఇస్తామని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీకి కట్టుబడి ఉంటాము. ఎంత మందికి ఇస్తామనేది బడ్జెట్ సందర్భంగా మనవి చేస్తాము. ఇప్పుడు సంధి పీరియడ్‌లో ఉన్నాము. గౌరవ సభ్యులందరి యొక్క అవగాహన కోసం చెబుతాను. మన దేశంలో అవలంభించే విధానంలో ఫైనాన్స్ కమీషన్ కీలకమైన పాత్ర పోషిస్తోంది. ఈ ఫైనాన్స్ కమీషన్ ఆఫ్ ఇండియా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి నియమింపబడుతుంది. నియమింపబడిన తర్వాత అన్నీ రాష్ట్రాలతో చర్చలు జరిపి రాష్ట్రాలు ఇచ్చే మెమోరాండంను, వారి ఫీలింగ్స్‌ను, విషయాలను పరిగణలోకి తీసుకుంటారు. దాని ప్రకారంగా ఏ రాష్ట్రానికి ఎంత డెవల్యూషన్ ఉండాలో వారే నిర్ణయిస్తారు. ఫైనాన్స్ కమీషన్ ఆఫ్ ఇండియా వారు ఇచ్చే రిపోర్టును కొత్తగా ఏర్పడబోయే కేంద్ర ప్రభుత్వం దానిని ఆమోదిస్తుందా? మార్పులు చేస్తుందా? అనే అంశం కూడా తేలాలి. మే నెల తరువాత ఏ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుంది? ఆ ప్రభుత్వం యొక్క విధానం ఏవిధంగా ఉంటుందో తెలియాల్సి ఉంది. అందువల్ల మనకు అవకాశం ఉన్నప్పటికీ, ఆ విషయాలు తెలియకుండా మనం సమగ్రంగా ముందుకు పోలేము. బలమైన అడుగులు వేయలేము కాబట్టి, మనం కూడా ప్రభుత్వ ఖర్చుల నిమిత్తం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌కే పోతున్నాము. కేంద్ర ప్రభుత్వం కూడా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెడుతుంది. రెండు మూడు నెలల్లో పెద్దగా మునిగిపోయేది ఏమి లేదు. కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టిన అనంతరం బ్రాడ్ పాలసీ ఒకటి వస్తుంది. ఫైనాన్స్ కమీషన్ ఆఫ్ ఇండియ ఫిబ్రవరి వరకు మన రాష్ట్రానికినమయం ఇచ్చారు. వారు వచ్చినప్పుడు నేను కూడా హాజరు కావాల్సి ఉంటుంది. ఐదు సంవత్సరాల టర్మ్ అయిపోయింది కాబట్టి ఇవన్నీ జరుగుతాయి. వీటన్నిటి బేస్‌గానే మనం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌కు ప్రణాళిక తయారు చేసుకుంటున్నాము. చీకట్లోకి బాణం వేసినట్లుగా మేము పోదల్చుకోలేదని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇందులో మూడు, నాలుగు విషయాల గురించి వివరిస్తాను.

రాబోయే ఐదు సంవత్సరాలలో తెలంగాణ ఆర్థిక ప్రగతి ఎంతో గొప్పగా ఉంటుంది. ప్రస్తుతం భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో నెంబర్ వన్‌గా ఉంది. నిన్న గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పారు. నాలుగు సంవత్సరాలు నిలకడగా 17.01 శాతం గ్రోత్ కొనసాగుతోంది. ప్రస్తుత ఐదవ సంవత్సరంలో 29.93శాతం గ్రోత్ ఉన్నది. ఇది చాలా మంచి గ్రోత్. జీఎస్టీ వసూళ్లలో కూడా భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉంది. అందుకే ఎన్నికల ఫలితాల్లో ఘన విజయం సాధించాము. దీనికి చిన్న ఉదాహరణ - చాలా విషయాల్లో మనం అవినీతి రహితంగా ఉన్నాము. దుశ్చర్యలు జరగనివ్వలేదు. కడుపు, నోరు కట్టుకొని పనిచేశామనే విషయాన్ని అథారిటిగా నేను చెబుతున్నాను. కుంభకోణాలు, లంబకోణాలు జరగనివ్వలేదు. కఠినంగా వ్యవహరించాము. మా ప్రభుత్వం కన్నా ముందు పది సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. Subject to audit. ఆ పదిసంవత్సరాల కాలంలో ఇసుక మైనింగ్ మీద రాష్ట్రానికి వచ్చిన ఆదాయం తొమ్మిది కోట్ల యాభై ఆరు లక్షల రూపాయాలు. ఈరోజు ఉదయమే మైనింగ్ కార్పోరేషన్ యం.డి.తో మాట్లాడి తీసుకున్న లెక్క ప్రకారం గత నాలుగు సంవత్సరాల పదినెలల కాలంలో ఇసుక మైనింగ్ మీద రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుకున్న ఆదాయం రెండువేల రెండువందల ఎనిమిది కోట్ల రూపాయలు. ఐదు

సంవత్సరాలు పూర్తికాలేదు ఇంకో రెండువందల కోట్ల రూపాయాలు వస్తాయి. మొత్తం ఆదాయం రెండువేల నాలుగువందల ఎనిమిది కోట్ల రూపాయలు. ఎవరి కాలంలో పనులు ఏవిధంగా జరిగాయో దీని ద్వారా అర్థమౌతుంది. ఆదాయం పెరిగిందంటే ఊరికే గాల్లో పెరగదు. చాలా కొనసుగా వ్యవహరిస్తేగానీ ఆదాయం పెరగదు. అందువల్లనే ప్రగతి సాధ్యమౌతుంది. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత రైతులు నష్ట పోయారు, ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతులకు నీళ్లు ఇవ్వలేదని మంత్రులు మరియు నేను సుమారుగా ఐదువందల విజ్ఞప్తులను కేంద్ర ప్రభుత్వానికి దండం పెట్టి ఇచ్చాము. రాజ్యాంగబద్ధంగా కేంద్ర పన్నుల వాటాలో తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన డెవల్యూషన్స్ తప్ప అదనంగా ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదు. ఫైనాన్స్ కమీషన్, నీతి ఆయోగ్ వారు ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలు బాగున్నాయి, ఆ పథకాలకు ఇరవైనాలుగు వేల కోట్ల రూపాయలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి రికమండ్ చేశాయి. ఇరవైనాలుగు రూపాయలు కూడా ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్రానికి ఒక జాతీయ ప్రాజెక్టు ప్రకటించమని అడిగినా ప్రకటించలేదు. ఏ రంగంలో కూడా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. అంటే మనకు గత నాలుగు సంవత్సరాలు కేంద్రంలో అనుకూలమైన ప్రభుత్వం ఉంది తప్పా, అనుకూలమైన ప్రభుత్వం లేదు. అయినప్పటికీ మనం ఈ గ్రోత్ సాధించుకున్నాము. ఇప్పుడున్న ఈ పెరుగుదల ఉజ్జాయింపు లెక్క తీసినప్పుడు తెలంగాణ రాష్ట్రం వచ్చే ఐదు సంవత్సరాలలో సమకూర్చుకునే, ఖర్చు చేయబోయే డబ్బు సుమారుగా పది లక్షల కోట్ల రూపాయలు ఉంటుంది.

2.00 మ. రేపటికి కూడా ఇప్పుడున్న పెరుగుదలకు సంబంధించి ఉజ్జాయింపుగా లెక్కలు తీసుకున్నపుడు, తెలంగాణ రాష్ట్రం వచ్చే ఐదేళ్లలో సమకూర్చుకునే డబ్బు, ఖర్చు పెట్టే డబ్బు సుమారుగా రూ. 10 లక్షల కోట్లు ఉంటుంది. ఈ రూ. 10 లక్షల కోట్లు మనం సంపాదిస్తాం, ఖర్చు కూడా చేస్తాం. దీన్ని ఎలా ఖర్చు చేయాలో లెక్క ఉంటుంది. మనకు అనుకూలమైన కేంద్ర ప్రభుత్వం ఉంటేనేమో రూ. 1.5 లక్షల కోట్ల నుంచి రూ. 2 లక్షల కోట్ల వరకు అదనంగా వచ్చే ఆస్కారం ఉంటుంది. లేకపోతే ఏ సహాయం దొరకక పోయినా మనకు మనమే అనుకుంటే ఈ రూ.10 లక్షల కోట్లు వస్తుంది.

అప్పుల విషయం కూడా చెప్పాలి, అది నా బాధ్యత, కాబట్టి చెప్పాలి. పాత అప్పులు కావచ్చు, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత తీసుకున్న అప్పులు కావచ్చు, మనం తిరిగి రీ-పేమెంటు చేయవలసిన మొత్తం ఉంటుంది. దాన్ని ఛార్జ్ మనీ అంటారు. మన దగ్గర ఉండదు, ఆటోమేటిక్‌గా వెళ్లిపోతుంది. మనం రీపేమెంటు చేయకపోయినా రిజర్వ్ బ్యాంకు వాళ్లు కట్ చేస్తారు. అది ఛార్జ్ అకౌంటులోకి పోతుంది. చార్జ్ అకౌంటులో డెట్ సర్వీసెస్ క్రింద ఐదేళ్లలో మనం చెల్లించవలసిన అప్పులు రూ. 2.40 లక్షల కోట్లు ఉంటాయి. ఇవి చెల్లిస్తే మనకు మళ్లీ రూ. 1.30 లక్షల కోట్లకు అర్హత వస్తుంది. అంటే రూ. 1.30 లక్షల కోట్లకు రీఎలిజిబిలిటీ వస్తుంది. రూ. 1.10 లక్షల కోట్లు మాత్రమే మనకు కాకుండా పోతాయి. అప్పుడు రూ. 8.90 లక్షల కోట్ల నెట్ మనది మనకుంటుంది. ఐదు సంవత్సరాల లెక్క చూసుకుంటే, అంటే శాలరీస్, పెన్షన్స్, మంచీ, చెడూ పోయిన తర్వాత ఇంచుమించుగా రూ.4 లక్షల కోట్ల నుంచి రూ.5 లక్షల కోట్లు అభివృద్ధి కార్యక్రమాలకు ఉంటాయి. మరి దీన్ని ఏవిధంగా వాడుకోవాలి? నిన్న మొన్న ఆర్ అండ్ బి అధికారులను పిలిపించి మాట్లాడాను. మిత్రులు పేపర్లలో కూడా చూసి ఉంటారు. దాని పాలసీ విషయంలో ఏమి చేయాలో మేము ఆలోచన చేశాం. First priority goes to irrigation projects. దీంట్లో భేషజాలు అవసరం లేదు. ఎట్టిపరిస్థితుల్లో ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా ఆకుపచ్చ తెలంగాణ కావాలి. ఒక కోటి ఎకరాలు అనుకున్నాం కానీ, నిన్న రెవ్యూ చేసి పూర్తి లెక్కలు తీసుకున్న తర్వాత నేను గర్వంగా ప్రకటిస్తున్నాను. రాబోయే మూడేళ్లలో ఈ రాష్ట్రంలో 1.25 కోట్ల ఎకరాలకు నీళ్లు రాబోతున్నాయి. కోటి ఎకరాలని అనుకున్నాం కానీ దానికి మించి 1.25 కోట్ల ఎకరాలకు రాబోయే మూడు సంవత్సరాలలో సాగునీరు ఇవ్వబోతున్నాము. I am placing it on record. ఈరోజు నుంచి మూడు సంవత్సరాలు పూర్తి అయ్యే వరకు అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసుకొని, నూటికి నూరు శాతం 1.25 కోట్ల ఎకరాలకు నీళ్లు వస్తాయని మనవి

చేస్తున్నాను. ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద ఇప్పటి వరకు దాదాపు దాదాపు రూ.99 వేల కోట్ల పైచిలుకు గవర్నమెంటు ఖర్చు పెట్టింది. By the end of March, ఇంకొక ఏడెనిమిది వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నాం. అంటే ఈ ఆర్థిక సంవత్సరాంతానికి సుమారుగా రూ.1.07 లక్షల కోట్లు ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద ఖర్చు అవుతుంది. రాబోయే బడ్జెటు సమావేశాలలో గౌరవ సభ్యులకు చాలా వివరంగా లెక్కలు చెబుతాం, కాగ్ రిపోర్టు కూడా ఉంటుంది. దాన్ని బట్టి మనం చర్చ చేయవచ్చు. Ongoing projects, అంటే ఇప్పటికే తలపెట్టిన ప్రాజెక్టులు పూర్తి చేసి, కాళేశ్వరం ప్రాజెక్టు కావచ్చు, పాలమూరు ఎత్తిపోతల పథకం కావచ్చు, డిండి ప్రాజెక్టు కావచ్చు, సీతారామ ప్రాజెక్టు కావచ్చు, దేవాదుల ప్రాజెక్టు కావచ్చు, వీటన్నింటినీ పూర్తి చేసి, రైతాంగానికి పూర్తి స్థాయిలో సాగునీరు ఇవ్వడానికి ఉజ్జాయింపుగా వచ్చే ఐదేళ్లలో జరగబోయే ఖర్చు రూ.1.17 లక్షల కోట్లు. పెట్టిన పెట్టుబడి, పెట్టబోయే పెట్టుబడి మొత్తం కలిపి రూ.2.25 లక్షల కోట్లతో 1.25 కోట్ల ఎకరాలకు ఈ రాష్ట్రంలో రైతాంగానికి పుష్కలమైన సాగునీరు లభించబోతోంది.

ఇదే సందర్భంలో గౌరవ సభ్యులకు స్పష్టంగా మనవి చేస్తున్నాను. సమైక్య పాలనలోనే తెలంగాణాకి గోదావరి, కృష్ణా నదుల్లో ఇవ్వబడ్డ ఉత్తర్వులు, జీఓల ఆధారంగా 1330 టిఎంసిల నీటిని కేటాయించారు. ఆ నీటిలో ప్రతి బొట్టునూ సంపూర్ణంగా సద్వినియోగం చేసుకుంటాం, ఆ నీటిని వాడుకుంటూ ముందుకు పోతామని మనవి చేస్తున్నాను.

గౌరవసభ్యులు నాతో అంగీకరిస్తారని నేను భావిస్తున్నాను. రోడ్లు వేసుకుంటూ పోతున్నాం. అప్పుడు ఎప్పుడో డా. మర్రి చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చెప్పారు.. Roads indicate the culture of the country, roads indicate the culture of the state also అని చెప్పారు. కాబట్టి మన రాష్ట్రంలో రోడ్లు ఎలా ఉన్నాయన్నది ప్రధానం. ఇరిగేషన్ ప్రాజెక్టుల తర్వాత సంక్షేమం టాప్ ప్రయారిటీలో ఉంది. ప్రాజెక్టులు, సంక్షేమం, వ్యవసాయం, ఇరిగేషన్ తర్వాత ప్రయారిటీ రోడ్లకు ఇస్తుంది. కేంద్ర ప్రభుత్వం మనకు చేసిన ఒకే ఒక మంచి పని ఏమంటే – రాష్ట్రంలో నేషనల్ హైవేస్‌ను గుర్తించడం. మనకు అంతకు ముందు అంటే 58 ఏళ్లలో కేవలం రెండున్నర వేల కిలోమీటర్ల నేషనల్ హైవేస్ మాత్రమే ఉండేవి. కేంద్ర ప్రభుత్వంతో చెప్పాం, ఈ విషయంలో మేము నేషనల్ యావరేజ్ కంటె తక్కువగా ఉన్నాం, చాలా రాష్ట్రాల కంటె తక్కువగా ఉన్నామని చెబితే, ఒక మూడు వేల కిలోమీటర్ల నేషనల్ హైవేస్‌ను గుర్తించి మంజూరు చేశారు. ఆ ఒక్క విషయంలో కేంద్రం మనకు సహకరించింది. తప్పకుండా మంచిని మంచి అని, చెడుని చెడు అని చెబుతాం. మన రాష్ట్రంలో ఇప్పుడు 5500 పైచిలుకు కిలోమీటర్ల నేషనల్ హైవేస్ ఉన్నాయి. ప్రాంతీయ వలయ రూదారి (రీజినల్ రింగ్‌రోడ్డు) తెస్తున్నాం, ఈ మధ్యనే దానికి పార్షియల్‌గా మంజూరు చేశారు. అది కూడా రాబోతోంది. దీనివల్ల నేషనల్ యావరేజ్ పేరామీటర్‌ని మనం దాటిపోయాం. ఇప్పుడు ఆర్ అండ్ బిలో మనకి మొత్తం 27వేల కిలోమీటర్ల పైచిలుకు రోడ్లున్నాయి. ఈ రోడ్ల గురించి ప్రతిసారీ పేపర్లలో రావడం, పాట్‌హోల్స్ ఉండడం, యాక్సిడెంట్లు కావడం, యాక్సిడెంట్స్ ప్రోన్ ఏరియాస్‌కి ట్రీట్‌మెంటు చేయకపోవడం, పూర్తిగా వంపులున్న రోడ్లలో యాక్సిడెంట్లు కావడం మొదలైనవి జరుగుతున్నాయి. వీటన్నింటినీ పక్కన పెట్టి పోలోమని మనం కొత్త రోడ్లు వేస్తూ పోతున్నాం. రోడ్లకి సంబంధించి ప్రభుత్వం తీసుకోబోయే పాలసీని గౌరవ సభ్యులు హర్షిస్తారని అనుకుంటున్నాను. ఒక విషయాన్ని మాత్రం అబ్జర్వ్ చేద్దాం. చాలా ఎస్టీ తండాలు నూతంగా పంచాయతీలు అయ్యాయి. ఆదివాసి గూడేలు కూడా పంచాయితీలు అయ్యాయి. గ్రామ పంచాయతీగా ఉన్నపుడు వాళ్లకు కనీసం బిటి రోడ్డు ఉండాలని కోరుకుంటారు. పాతవి కొత్తవి కలిపి ఏవైతే 12751 గ్రామ పంచాయతీలు ఉన్నాయో వాటన్నింటికీ కూడా బిటి రోడ్లు తప్పకుండా నిర్మించుకుందాం. కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు ప్రయారిటీ బేసిస్‌లో బిటి కనెక్షన్స్ ఇచ్చుకుందాం. పంచాయతీరాజ్ రోడ్లయితే పంచాయతీ రాజ్ డిపార్టుమెంటు క్రింద, ఆర్ అండ్ బి రోడ్లయితే ఆర్ అండ్ బి డిపార్టుమెంటు క్రింద వాటిని టేకప్ చేద్దాం. అక్కడికి అపేసి, పాత రోడ్లను పూర్తి స్థాయిలో ఎ-1 స్టాండర్డ్స్‌కి, టాప్ మోస్ట్ స్టాండర్డ్స్‌కి తెచ్చుకుందాం. ఒకటిన్నర సంవత్సరం వరకు కొత్త రోడ్లు మంజూరు చేయకుండా, నూతన గ్రామ పంచాయతీలకు

మాత్రమే మంజూరు చేసి, అత్యవసరం ఉంటే తప్ప కొత్త రోడ్లు శాంక్షన్ చేయకుండా, పాత రోడ్లన్నింటినీ అద్దంలా, బ్రహ్మాండంగా తయారు చేసుకుంటే రాష్ట్రానికి గౌరవం, ప్రజలకు మంచిది. అన్ని రకాలుగా బాగుంటుంది కాబట్టి ఆ మార్గం పడదామని అనుకుంటున్నాం. ఈ పాలసీ గురించి బడ్జెటు సమావేశాలలో ఎక్స్‌ప్లెయిన్ చేస్తాం. ఆవిధంగా రోడ్డు పాలసీలో ప్రయారిటీ ఇచ్చి ముందుకు పోతున్నామని మనవి చేస్తున్నాను.

సంక్షేమం గురించి గౌరవ సభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి గారు ప్రస్తావించారు. పెన్షన్ల క్రింద రూ. 2016 ఎప్పుడు ఇస్తారని అడిగారు. మేము ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పాం, ఎన్నికల సభల్లో చెప్పాం. మేము ప్రకటించిన నిరుద్యోగ భృతి కావచ్చు, వృద్ధాప్య పింఛన్లు, ఒంటరి మహిళల పెన్షన్లు, బీడీ కార్మికుల భృతి పెంచడం కావచ్చు, వికలాంగుల పెన్షన్స్... అన్నీ కూడా తప్పకుండా వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పెంచి ఇస్తామని చెప్పాం. ఎన్నికల సమయంలో చెప్పాం, ఇప్పుడు కూడా చెబుతున్నాను. పెంచే పెన్షన్లు, పెంచే నిరుద్యోగ భృతి మొదలైనవన్నీ కూడా వచ్చే బడ్జెట్ తర్వాత, వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఇస్తాం. నిరుద్యోగ భృతి ఇవ్వడానికి కనీసం ఐదారు మాసాలు పడుతుంది. ఎందుకంటే లెక్కలు రావాలి. నిరుద్యోగి అంటే ఎవరో ముందు నిర్వచించ వలసిన అవసరం ఉంది. అన్ని పార్టీల గౌరవ సభ్యులను పిలిచి మాట్లాడి, ఒక కాన్‌సెన్సెస్ డెవలప్ చేసి, ఎవరు నిరుద్యోగి, ఎలా గుర్తించాలి, క్రైటేరియా ఏమిటి, ఎన్ని రాష్ట్రాలలో నిరుద్యోగ భృతి అమలులో ఉందనే విషయాలను మనం స్టడీ చేయాలి. ఒకసారి చేశామంటే ఇంప్లిమెంటు కావాలి, చేసే ముందు మళ్లీ కన్‌ఫ్యూజన్ లేకుండా అన్ని పార్టీల సభ్యులను పిలిచి నేను మాట్లాడే ముందు వివరాలు తెప్పిస్తాం. క్రైటేరియా ఏమి కావాలో నిర్ణయించి ఆ ప్రకారం ముందుకెళదాం. దీనికొక్కదానికి మాత్రం ఐదారు నెలల సమయం పడుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

పంచాయతీరాజ్ చట్టం గురించి మళ్లీ ఒకసారి గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఎవరో వచ్చి మనకి సహాయం చేయరు, మనకి మనమే సహాయం చేసుకోవాలి. ఒక క్లీన్ స్టేట్, గ్రీన్ స్టేట్ కావాలంటే ఎవరూ సహాయం చేయరు కాబట్టి ప్రభుత్వం కొంచెం కఠినంగా వ్యవహారం చేసైనా ఈ చట్టాన్ని చాలా పటిష్టంగా అమలు చేస్తాం. కొత్త విలేజ్ సెక్రటరీలకైతే ప్రొబేషన్ పీరియడ్ పెట్టాం. వాళ్లు ప్రభుత్వం పెట్టిన టార్గెట్ పూర్తి చేస్తేనే ఆ ఉద్యోగం రెగ్యులరైజ్ అవుతుందే తప్ప లేకపోతే కాదు. కాబట్టి ఆ చట్టాన్ని గట్టిగా అమలు చేయడంలో గౌరవ శాసనసభ్యులు తమ వంతు పాత్ర నిర్వహించాలని కోరుతున్నాను.

రైతులకు సంబంధించి చెప్పాను. వందకి వంద శాతం భూ రికార్డుల ప్రక్షాళన చేసి, ధరణి వెబ్‌సైట్‌ని ఫోర్స్‌లోకి తీసుకొచ్చి, వచ్చే ఆర్థిక సంవత్సరంలో తప్పకుండా దాన్ని అమలు చేస్తాం. రైతులకు ఎటువంటి బాధ లేకుండా, నిఆర్వో చుట్టూ, ఆర్ఐ చుట్టూ తిరిగే అవసరం లేకుండా చేస్తాం, అది తప్పకుండా సాధిస్తాం. రైతుబంధు క్రింద ఇచ్చే మొత్తాన్ని వచ్చే ఆర్థికసంవత్సరం నుంచి పెంచుతామని హామి ఇచ్చాము. ఒక ఎకరానికి ఒక క్రాప్‌కి రూ.4 వేలుంటే దాన్ని రూ.5 వేలు చేస్తున్నాం. అది కూడా ఇంప్లిమెంటు చేస్తామని మనవి చేస్తున్నాను.

మిషన్ భగీరథ .. దేశంలో ఎక్కడా లేనటువంటి ఒక అపురూపమైన పథకం. చాలా సంతృప్తి ఇస్తున్న పథకం. ప్రజలు కూడా దీన్ని బాగా అప్రిషియేట్ చేశారు. మొత్తం ఆవాస ప్రాంతాలకు, అంటే చిన్న చిన్న తండాలు, గూడేలకు కూడా ఈ పథకం ద్వారా నీళ్లు తీసుకెళ్లాలని చెప్పాం. మన రాష్ట్రంలో మొత్తం ఆవాస ప్రాంతాలు 23968 ఉన్నాయి.

2.10 మ. పాత, కొత్త మునిసిపాలిటీలు మొత్తం 142 ఉంటే వీటన్నింటికి త్రాగునీరు ఇవ్వాలని సంకల్పించాము. దీనికి సంబంధించి ఫ్యూచర్ పాపులేషన్ గ్రోత్‌ను కూడా పరిగణనలోనికి తీసుకున్నాము. ఇందులోనే పారిశ్రామిక అవసరాల కోసం 10 శాతం నీటిని కేటాయించాము. ఈ పథకం అమలు చేయడానికి పూర్తి స్థాయిలో పనులు జరుగుతున్నాయి. ఇప్పటివరకు ఉన్న వివరాల ప్రకారం మొత్తం 23,968 గ్రామాలకు బల్క్ వాటర్ సరఫరా చేసినప్పటికీ అన్ని గ్రామాల ప్రజలు ఆ నీటిని తాగకపోవడానికి కారణమేమిటంటే గ్రామాలలో వాటర్‌ను ట్యాంకులకు ఎక్కించే క్రమంలో వర్టికల్ స్ప్లిట్ చేయడం వంటి పనులు జరుగుతున్నాయి. కొన్ని గ్రామాల ప్రజలు ఇప్పటికే ఆ నీటిని

ఉపయోగించుకుంటున్నారు. ఇప్పటివరకు 18,612 గ్రామాలలో నల్లాలు బిగించి మంచినీటి సరఫరా చేస్తున్నారు. మిగిలిన గ్రామాలలో బల్క్ సరఫరా తీసుకుంటున్నారు. మొన్ననే నేను ఈ సబ్జెక్టు రెవ్యూ చేయడం జరిగింది. మిషన్ భగీరథ పథకాన్ని రాబోయే మార్చి, 31 వరకు వంద శాతం పనులు పూర్తి చేసుకొని దేశానికే ఆదర్శంగా నిలుస్తాము. ఈ పథకాన్ని చాలా రాష్ట్రాలు కాపీ చేసుకొని వెళ్లడం మన రాష్ట్రానికి గర్వకారణమని మనవి చేస్తున్నాను.

సంక్షేమ పథకాలకు సంబంధించి చెప్పాలంటే "కళ్యాణలక్ష్మి" పథకం ద్వారా పేదలకు మేలు జరగడమే కాకుండా ఒక సాంఘిక దురాచారం కూడా అరికట్టబడుతున్నది. బాల్య వివాహాలు చాలా వరకు నిరోధించగలిగాము. విద్య, వైద్య రంగాలలో కొన్ని మంచి పద్ధతులను అవలంబిస్తూ విజయవంతంగా ముందుకు సాగుతున్నాయి. రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు చేయడం కొన్ని ఉపాధ్యాయ సంఘాలకు ఇష్టం లేకపోయినప్పటికీ రాష్ట్రంలో రెసిడెన్షియల్ పాఠశాలల సంఖ్యను ఇంకా పెంచుతాం. ఉన్నత విద్యకు సంబంధించి ప్రైవేట్ విద్యాలయాల భాగస్వామ్యం చేయాలనే పిలుపు వస్తున్నది. ప్రైవేట్ విద్యా సంస్థలను ఏ స్థాయి వరకు ఇన్‌వాల్వ్ చేయొచ్చు అనేది ఆలోచించి నిర్ణయం తీసుకుంటాము. పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు ఇస్తున్నందున వాళ్లు కూడా పటిష్టంగా పనిచేసినట్లైతే బాగుంటుంది. రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ విద్యా సంస్థలను కూడా మనం నిర్లక్ష్యం చేసే పరిస్థితి లేదు. ప్రభుత్వానికి సమాంతరంగా వాళ్లు కూడా పాఠశాలలు, కళాశాలలు నడిపిస్తుంటే వాటిల్లో లక్షలాది మంది నిరుద్యోగులు ఉపాధి పొందుతున్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో కూడా క్వాలిఫైడ్ టీచర్లనే నియమిస్తున్నందున వీటి భాగస్వామ్యం కూడా ఏ విధంగా చేయొచ్చు అనే అంశానికి సంబంధించి ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలను పిలిచి నేనే స్వయంగా సమీక్ష చేస్తాను.

మన రాష్ట్రానికి ఇప్పటివరకు సుమారు 36, 37 అవార్డులు వచ్చాయి. ఈ మధ్యనే నీతి ఆయోగ్ ప్రకటించిన దాని ప్రకారం వైద్య రంగంలో కేరళ రాష్ట్రానికి మొదటి స్థానం, తమిళనాడు రాష్ట్రానికి రెండవ స్థానం, మన తెలంగాణ రాష్ట్రానికి మూడవ స్థానం లభించింది. పర్యావరణ పరిరక్షణ అంశం చాలా ప్రాధాన్యత కలిగిన అంశం అయినప్పటికీ చాలామంది నిర్లక్ష్యం చేస్తున్నారు. అడవుల నరికివేతను ఆపడంతోబాటు సోషల్ ఫారెస్టును కూడా చాలా పెద్దఎత్తున పెంచడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. సంవత్సరానికి కోటి మొక్కల చొప్పున సోషల్ ఫారెస్టులో నాటాలని నిర్ణయం తీసుకున్నాం.

ఇందాక సభ్యులు బలాల గారు మాట్లాడుతూ ఇన్సిడెంట్ ఫ్రీ ఎలక్షన్స్ జరిగాయని చెప్పారు. Definitely, credit goes to the TRS Government. గత టర్మ్‌లో ఒక్కసారి కూడా రాష్ట్రంలో మతకల్లోలాలు జరగలేదు. శాంతిభద్రతలు పటిష్టంగా అమలు చేయబడుతున్నాయి. ఈ పద్ధతులను ఇంకా బ్రహ్మాండంగా కొనసాగిస్తాము. రాబోయే కొద్ది కాలంలోనే దేశమే గర్వపడే అంతర్జాతీయ ప్రమాణాలతో పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ బిల్డింగ్ మన హైదరాబాదు నగర నడిబొడ్డున నిర్మాణం జరుగుతున్నది. రాబోయే నాలుగైదు మాసాలో ఇనాగ్యురేషన్ కూడా జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఇది 'ఫ్యూజన్ ఎనఫ్ టెక్నాలజీ'. ఇది ఒక్క పోలీసు శాఖకు మాత్రమే ఉపయోగపడేది కాదు. రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా, పండుగల సందర్భంగా మానిటర్ చేయాలన్నా, శాంతి భద్రతల సమస్య తలెత్తినా, కరవు, కాటకాలను పర్యవేక్షించాలన్నా అన్ని రకాల విభాగాలకు రూములను ఏర్పాటు చేస్తారు. ఈ కమాండ్ అండ్ కంట్రోల్ బిల్డింగ్‌లో ముఖ్యమంత్రి ఛాంబర్‌తోబాటు సి.ఎస్‌కు కూడా ఛాంబర్‌ను నిర్మిస్తున్నారు. కాబట్టి అందరూ అక్కడ కూర్చొని మానిటర్ చేసే విధంగా క్లోస్ మేనేజ్‌మెంట్‌కు గానీ ఫ్లడ్స్ వచ్చే సందర్భంలో గానీ చాలా చక్కగా ఉపయోగపడుతుంది. ఇది మనందరికీ గర్వకారణమని తెలియజేస్తున్నాను. శాంతి భద్రతల విషయంలో మాత్రం చాలా కఠినంగా వ్యవహరిస్తాం. ఎట్టి పరిస్థితులలో రాజీపడమని మనవి చేస్తున్నాను.

గౌరవనీయులు మల్లు భట్టి విక్రమార్క గారిని ప్రతిపక్ష నాయకుడిగా ఈరోజు సభలో ఆమోదిస్తున్నట్లుగా ప్రకటించారు, ఈ సందర్భంగా వారికి నా హృదయ పూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాను. వారు

చాలా విజయవంతంగా పనిచేయాలని కోరుతున్నాను. I want to place it on record, sir. వారు సిఎల్‌పి లీడర్‌గా ఎన్నికైన సందర్భంలో వారికి నా అభినందనలు. నిన్న గవర్నర్ గారి ప్రసంగం సందర్భంలో చాలా హుందాగా, చాలా ఔన్నత్యంగా సభ జరిగింది. ఈ విధంగా గవర్నర్ గారి ప్రసంగం ఉండాలని నేను గతంలో కూడా ప్రతిపక్ష సభ్యులను కోరాను, గత సభాపతి గారు కూడా కోరారు. పార్లమెంటు సభలో ఎన్ని విభేదాలున్నా, ఎన్ని చర్చోప చర్చలు జరిగినా రాష్ట్రపతి గారి ప్రసంగం మాత్రం అదొక సెరిమోనియల్ అకేషన్‌గా భావిస్తారు. చాలా గౌరవంగా వారిని మాట్లాడించి పంపిస్తారు. ఈ శాసనసభలో గవర్నర్ గారి సమక్షంలోనే కాగితాలు చింపేయడం, అరుపులు, పెడబొబ్బలు పెట్టడం వంటి పద్ధతులను అవలంభించడం ప్రజాస్వామ్య సాంప్రదాయానికి మంచిది కాదు. కాబట్టి మంచి సాంప్రదాయాన్ని కొనసాగించాలని ప్రతిపక్షనాయకులను మరీ ముఖ్యంగా మల్లు భట్టి విక్రమార్కగారికి మనవిచేస్తున్నాను. పార్లమెంటులో అవలంభించిన మంచి సాంప్రదాయాన్ని మన రాష్ట్ర శాసనసభలో కూడా కొనసాగిద్దాం. ప్రతిపక్షాలకు ఈ ప్రభుత్వం ఇస్తున్న హామీ ఏమిటంటే ప్రతిపక్షాలు శాసనసభను ఎన్ని రోజులు నడిపించమంటే అన్ని రోజులు నడిపించడానికి మేం సిద్ధం, ఏ సమస్యను అజెండాలో పెట్టి చర్చించాలన్నా మేం చర్చించడానికి సిద్ధం. గతంలో కూడా ఇదే పద్ధతిని అనుసరించాం. ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు పోదామని నేను మనవి చేస్తున్నాను.

రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలోనైనా ఏ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఉన్నారనే పక్షపాతం లేకుండా చూడాలని నిన్న, మొన్న అధికారులతో జరిపిన సమీక్షలలో చెప్పాను. నేను ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడుతుంటే కాంగ్రెస్ పార్టీకి చెందిన మిత్రులు కూడా ఉన్నారు. రోడ్లమరమ్మత్తులకు సంబంధించి ఏ నియోజకవర్గంలో ఏ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఉన్నారనేది పట్టించుకోకుండా ప్రతి మూలలో, ప్రతి ఇంచులో క్వాలిటీగా పని చేయాలని ఆదేశించాను. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథకు సంబంధించి కూడా అలాగే చూడటం జరిగింది. 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా అన్ని నియోజకవర్గాలకు అందుతున్నది. రాష్ట్రంలో ఏ ఇంచైనా మనదే కాబట్టి ఎలాంటి వివక్ష లేకుండా మేం ముందుకు సాగుతాం. ప్రతిపక్షాలు కూడా నిర్మాణాత్మక సలహాలు, సూచనలు, సంప్రదింపులు ఇవ్వాలి.

సభ్యులు భట్టి విక్రమార్క గారు గతంలో కూడా కౌలు రైతులకు రైతుబంధు అమలు చేయాలని కోరగా మేం దానికి ఒప్పుకోలేదు. కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టో ప్రకారం వారి పార్టీ అధికారంలోకి వస్తే కౌలు రైతులకు కూడా రైతుబంధు అమలుచేస్తామని చెప్పారు. మేం మాత్రం ఇవ్వమని చెప్పాము, ఇప్పుడు కూడా దానికే కట్టుబడి ఉన్నాము. రైతును రక్షించడమే మా కర్తవ్యంగా మేం పెట్టుకుని రైతు పక్షపాతిగా మేం ఉండదల్చుకున్నాము. కాబట్టి రైతుబంధు పెట్టుబడి సహాయానికి సంబంధించి రైతులు, కౌలు రైతులు ఎవరు తీసుకోవాలనేది వారే తేల్చుకోవాలి. ఇదే సందర్భంలో నేను రైతులకు చేస్తున్న విజ్ఞప్తి ఏమిటంటే రైతులకు కౌలు రైతుల క్షేమాన్ని చూసే బాధ్యత కూడా ఉంటుంది. ప్రభుత్వ ప్రమేయం లేకుండా రైతులు కౌలు రైతులతో సుహృద్భావ వాతావరణం పెట్టుకొని వాళ్లను కూడా కాపాడే విధంగా, వాళ్ల కడుపు కూడా నింపే విధంగా రైతులు పెద్దమనసుతో వ్యవహరించాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మేం తప్పనిసరిగా రైతు పక్షపాతిగా వ్యవహరిస్తాము. రైతు బీమా పథకాన్ని కొనసాగిస్తాము.

2.20 ము. అధ్యక్షా, విద్యుత్ అంతరాయం రెప్పపాటు కూడా లేకుండా రైతులకు 24గంటల ఉచిత కరెంట్ అందజేస్తాం. దానికి ఎన్ని వేల కోట్లు అయినా సరే భరిస్తాం. కచ్చితంగా ఈ రాష్ట్రాన్ని విద్యుత్ రంగంలో మిగులు విద్యుత్ రాష్ట్రంగా ముందుకు తీసుకుపోతాం. మేము లక్ష్యంగా పెట్టుకున్నటువంటి 28,000మెగావాట్ల installed capacityకి తీసుకుపోతాం. ఇప్పుడు మన installed capacity 17,000మెగావాట్లు ఉంది. కొద్ది రోజులలో యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్స్ పూర్తి కాబోతున్నాయి. మనకోసమే నిర్మించబడుతున్న ఎన్‌టిపిసి 1600మెగావాట్స్ కూడా వచ్చే సంవత్సరం రాబోతుంది. అవన్నీ వస్తే మనం చాలా పటిష్టంగా తయారవుతాం. వేయి, రెండువేల మెగావాట్ల విద్యుత్ ఏమైనా కొనవలసి వస్తే కూడా వెనక్కిపోము. లిఫ్టు ఇరిగేషన్స్ ప్రారంభమయ్యే నాటికి కూడా మనమే self-

sufficientగా ఉండేవిధంగా ఆలోచిస్తున్నాము. వేయి, రెండువేల విద్యుత్తు అవసరమైతే టెండర్స్ పిలిచి కొంటాం తప్ప, పారిశ్రామిక వేత్తలకు గానీ, రైతులకు గానీ, ప్రజలకు గానీ విద్యుత్ రంగంలో ఎటువంటి సమస్యలు కూడా రానివ్వమని నేను హామీ ఇస్తున్నాను.

రైతులకు మద్దతు ధర చెల్లించేందుకు మేము అవలంభించాలనుకున్న వ్యూహం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్. దానిని కూడా వీలైనంత త్వరలో తెరమీదకు తెచ్చి ఇంప్లిమెంట్ చేసే ప్రయత్నం చేస్తాం, ఆ సందర్భంలో అందరితో చర్చిస్తాం. గౌరవనీయులైన గవర్నర్ గారు మంచి ప్రసంగం చేశారు. మనందరి తరపున వారికి ధన్యవాదాలు తెలపడం మన సంప్రదాయం. గవర్నర్ గారికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం విషయంలో మంచి సంప్రదాయం నెలకొల్పుతూ ఏకగ్రీవంగా ఆమోదించాలని సభ్యులకు మనవి చేస్తూ విరమిస్తున్నాను.

MR. SPEAKER:- Participation of one member from one party.

శ్రీ తూర్పు జయప్రకాశ్ రెడ్డి (సంగారెడ్డి):- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారి ప్రసంగంలో మెడికల్ అంశాన్ని ప్రస్తావించడం జరిగింది. కెసిఆర్ గారు సంగారెడ్డికి వచ్చినప్పుడు ఎన్నికల ప్రసంగంలో సంగారెడ్డిలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. జిల్లా హెడ్‌క్వార్టర్ అయినటువంటి సంగారెడ్డికి చుట్టుప్రక్కల ఉన్నటువంటి పది నియోజకవర్గ ప్రజలు అక్కడికి వస్తారు. కాబట్టి, సంగారెడ్డికి మెడికల్ కళాశాల మంజూరు చేస్తే వారికి ఘనంగా స్వాగతం పలికి వారితో మెడికల్ కళాశాల శంఖుస్థాపన చేసుకుంటామని తమరి ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ టి.రాజాసింగ్:- అధ్యక్షా, పిల్లలకు పెళ్లిళ్లు అయిన తరువాత సంవత్సరానికి గానీ, కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ చెక్‌లు అందడం లేదు. కాబట్టి, పెళ్లిల్లోనే వారికి చెక్‌లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావు:- అధ్యక్షా, సంగారెడ్డి శాసనసభ్యులు శ్రీ తూర్పు జయప్రకాశ్ రెడ్డి గారు మాట్లాడుతూ సంగారెడ్డికి మెడికల్ కళాశాల మంజూరు గురించి ప్రస్తావించారు. సంగారెడ్డి ఒక్క ప్రాంతంలోనే కాకుండా ఎన్నికల సమయంలో ఐదారు చోట్ల మెడికల్ కళాశాలలు మంజూరు చేస్తామని చెప్పడం జరిగింది. దానికి మేము కట్టుబడి ఉన్నాం. ఎందుకంటే, తెలంగాణలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసుకున్నాం. మొన్ననే ములుగు, నారాయణపేట జిల్లాలను ప్రకటించుకున్నాం, వాటిని కూడా ఏర్పాటు చేయబోతున్నాం. ఇంచుమించుగా ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కళాశాల రావాలని కోరుకుంటున్నాము. గత టర్మ్‌లో సూర్యాపేట, నల్లగొండ, మహబూబ్‌నగర్ మరియు సిద్ధిపేట నాలుగు చోట్ల తెచ్చుకున్నాం. సిద్ధిపేట, మహబూబ్ నగర్‌లో తరగతులు ప్రారంభమయ్యాయి. అదృష్టం కొద్ది యాదాద్రి భువనగిరి జిల్లాకు ఎయిమ్స్ కలసి వచ్చింది. కాబట్టి, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఎన్ని ఉన్నాయి, ప్రైవేట్ మెడికల్ కళాశాలలు ఎన్ని ఉన్నాయనేది పరిగణనలోకి తీసుకొని ఎక్కడెక్కడ తీసుకురావాలనేది ఆలోచించి నిర్ణయం తీసుకుంటాము.

హైదరాబాద్‌లోనే మొత్తం సింక్రనైజ్ చేసి, ఇక్కడ congest చేసికొని ఇబ్బంది పడడం అనేది కరెక్ట్ కాదు. వరంగల్ పట్టణాన్ని second largest cityగా గుర్తించి అక్కడ కూడా అనేక విద్యాసంస్థలు తీసుకువస్తున్నాము. గౌరవ సభ్యులు శ్రీ తూర్పు జయప్రకాశ్ రెడ్డి గారు కోరినట్లు సంగారెడ్డిలో తప్పకుండా మెడికల్ కళాశాల ఏర్పాటు చేసుకుందాం. మెడికల్ కళాశాలల మంజూరీలో సంగారెడ్డి మెడికల్ కళాశాలను ముందు వరసలోనే పెడుతామని మీ ద్వారా వారికి హామీ ఇస్తున్నాను. దాని గురించి వారికి సమాచారం కూడా ఇస్తామని తెలియజేస్తున్నాను. అదేవిధంగా మిత్రులు టి.రాజాసింగ్ గారు కళ్యాణలక్ష్మి చెక్కుల విషయం ప్రస్తావించారు. వారు చెప్పే అనుభవం మాత్రం రాష్ట్రంలో ఎక్కడా లేదు. పెళ్లి అయిన సంవత్సరం తరువాత చెక్కులు ఇచ్చే పద్ధతి ఎక్కడా లేదు. నేను ఈ విషయాన్ని మొదటిసారి వింటున్నాను. కళ్యాణలక్ష్మి ఫైల్‌మీద సంతకం పెట్టే హక్కు, దానిని అందజేసే హక్కు కూడా శాసనసభ్యులకే ఉంది. వాటిలో ఎలాంటి అవినీతి జరగకూడదనే ఉద్దేశంతోనే చెక్

పవర్ శాసనసభ్యులకే ఇవ్వడం జరిగింది. వారి నియోజకవర్గంలో అలాంటి సమస్యలేమైనా ఉంటే నా దృష్టికి తీసుకువస్తే వెంటనే దాని మీద చర్యలు తీసుకుంటానని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

MR .SPEAKER:- The question is:

"That The Members of the Telangana Legislative Assembly assembled in this first session are deeply grateful to the Governor for the Address which has been placed to deliver to the members of the 2nd Telangana Legislative Assembly on 19-01-2019."

(Pause)

The motion was carried and Address was presented to Hon'ble Governor.

MR .SPEAKER:- Now, Statistics for the first Session held from 17-01-2019 to 20-01-2019.

1. Number of days the Assembly sat = 4days
2. Number of hours for which the Assembly worked = 9 hours 28 minutes
3. Number of speeches made by the Members = 5

MR. SPEAKER:- Now, with the consent of the House, I adjourn the House *sine die.*

(Then the House adjourned *sine die* at 2.27 pm).

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad."